ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
16
ఆదివారం 7 జనవరి 2018




చలి చంపేస్తోంది

తిరుమల క్షేత్రంలో ఉష్ణోగ్రతలు రికార్డుస్థాయిలో తగ్గిపోవడంతో భక్తులు చలికి వణికిపోతున్నారు. బయటకు రావడానికే భయపడుతున్నారు. పుష్కరిణిలో స్నానమాచరించే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. వెచ్చదనం పెంచే దుస్తులకు డిమాండు పెరిగింది.

వివరాలు 2లో..





ముత్యాల ముగ్గుల

పోటీలు నేడు

తిరుపతి, చిత్తూరు, మదనపల్లెల్లో ఏర్పాట్లు

ప్రతి చోటా విజేతలకు బహుమతుల పంట

తిరుపతి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): తెలుగు సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఏటా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు ఈసారి ఆదివారం తిరుపతి, చిత్తూరు, మదనపల్లె పట్టణాల్లో జరగనున్నాయి. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు సౌజన్యంతో ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. తిరుపతి నగరంలోని తుడా మైదానంలో, చిత్తూరులోని సంతపేట రోడ్డులో వున్న బృందావన్ స్కూల్ ఆవరణలో , మదనపల్లెలోని జడ్పీ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఈ పోటీలు ఆదివారం ఉదయం 10 నుంచి 12గంటల వరకు జరుగుతాయి.పాల్గొనదలచిన మహిళలు ఉదయం 9 గంటలకే ఆయా మైదానాల వద్దకు చేరుకొని తమ పేర్లు నమోదు చేసుకోవాలి. పోటీలు జరిగే ప్రతి కేంద్రంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయి. ఈ మూడు కేంద్రాల్లో ప్రథమ బహుమతి పొందిన ముగ్గురిలో ఒకరిని జిల్లా విజేతగా ఎంపిక చేస్తారు. జిల్లా విజేతగా ఎంపికైన మహిళకు 10వ తేదిన విజయవాడలో జరిగే ఫైనల్ పోటీలో పాల్గొనే అవకాశముంటుంది. తిరుపతిలో జరిగే పోటీలకు చేజర్ల ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకుమార్ రాజు, చిత్తూరులో జరిగే పోటీలకు బృందావన్ స్కూల్ యాజమాన్యం, మదనపల్లెలో జరిగే పోటీలకు శివ హోంనీడ్స్ యాజమాన్యం లోకల్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నారు.

నిబంధనలు

- మహిళలు మాత్రమే పాల్గొనాలి
- ముగ్గుపిండి, రంగులు, పువ్వులు వగైరా సామగ్రి తెచ్చుకోవాలి
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి
- ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి
- ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు

నేరాలు, ప్రమాదాల నివారణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు వినూత్న విధానాలు అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆ శాఖకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన చిత్తూరు పోలీసులు మరో అడుగు ముందుకేశారు.సామాజిక బాధ్యతతో మహిళల ఆత్మగౌరవ నినాదాన్ని తలకెత్తుకుని వ్యక్తిగత మరుగుదొడ్ల పథకం విజయవంతానికి రంగంలోకి దిగారు. ఆ సదుపాయం లేని ప్రతి ఇంటి తలుపూ తట్టి వాటి ఆవశ్యకతను వివరించారు. స్వయంగా పలుగూ పారా చేతబట్టి లెట్రిన్ల నిర్మాణంలో పాలు పంచుకున్నారు. ఫలితంగా చిత్తూరు పోలీసు జిల్లా పరిధిలోని 65పంచాయతీల్లో 18 వేల మరుగుదొడ్లు నిర్మాణమవడంతో పోలీసు యంత్రాంగానికి సర్వత్రా ప్రశంసలు, అభినందనలూ వెల్లువెత్తుతున్నాయి.

స్వచ్ఛ సేవకులు

- కథనం మెయిన్‌లో -



రామకుప్పం మండలం గోవిందపల్లెలో పోలీసుల చొరవతో నిర్మితమైన మరుగుదొడ్డి

- సామాజిక సేవలో చిత్తూరు పోలీసులు
- ఎస్పీ చొరవతో 18 వేల మరుగుదొడ్ల నిర్మాణం
- సంపూర్ణ స్వచ్ఛ గ్రామాలుగా మారుతున్న పల్లెలు

బలవంతంగా కట్టించినా ఇప్పుడు సౌకర్యంగా వుంది



లెట్రిను కట్టుకునే దాకా పొయ్యేది లేదని రెండ్రోజులు పోలీసోళ్ళు ఇంటి ముందరనుంచీ కదిలితే ఒట్టు. నిజం చెప్పాలంటే వాళ్ళ బలవంతాన అయిష్టంగానే లెట్రిను కట్టుకున్నాం. కానీ కట్టేసుకున్నాక మాత్రం చానా సౌకర్యంగా వుంది. పోలీసోళ్ళు ఇంటి కాడికి రాకుండా వుంటే కట్టుకునేవాళ్ళమే కాదు.

- ముదుగూరు కృష్ణమ్మ, బిల్లేరు, చౌడేపల్లె మండలం

ప్రజల్లో మార్పొచ్చినందుకు గర్విస్తున్నాం



ఎస్పీ ఇచ్చిన ఆదేశాలకు తోడు సోషల్ రెస్పాన్సిబిలిటీ కూడా ఫీలయ్యాం. దానివల్లే పర్సనల్ ఇంట్రెస్టు తీసుకుని పనిచేశాం. కింది స్థాయి అధికారులు, సిబ్బంది కూడా పల్లెల్లోనే మకాం వేశారు. మరుగుదొడ్లు లేని ఇళ్ళకు వెళ్ళి గ్రామస్తులందరినీ పిలిపించి వారిద్వారా కూడా ఒత్తిడి పెంచేలా చూశాం. చివరికి మా పరిధిలోని ప్రజల్లో మార్పు తీసుకురాగలిగినందుకు గర్వంగా ఫీలవుతున్నాం.

- చౌడేశ్వరి, డీఎస్పీ, పలమనేరు



ననియాలలో ఏనుగులకు పునరావాసం

ననియాలకు మహర్దశ

వివరాలు 7లో..

రూ.2 కోట్లతో ఎకో టూరిజం ప్రాంతంగా అభివృద్ధి

9న లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

చిత్తూరు, మదనపల్లెల్లో టమోటా ప్రాసెసింగ్ యూనిట్లు

- ముందుకొచ్చిన జపాన్ కంపెనీ కగోమి
- దిగుబడుల కొనుగోలుకు ఉద్యానశాఖతో ఒప్పందం

వివరాలు 6లో..

తిరుమల 'హిమ' గిరులు







చంటి పిల్లలకు చలి నుంచి ఉన్నిదుస్తుల రక్షణ

తిరుమల, జనవరి 6: తిరుమల క్షేత్రంలో ఉష్ణోగ్రతలు రికార్డుస్థాయిలో తగ్గాయి. అతి తక్కువగా 12.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావటంతో భక్తులు చలికి వణికిపోతున్నారు. గతేడాది నవంబరులో 17 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఈ ఏడాదికి సంబంధించి శుక్ర, శనివారాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఎన్నడూ లేనివిధంగా 12.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు అధికారులు తెలిపారు. శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవటానికి తిరుమల వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చంటిబిడ్డలు, వృద్ధులకు అవస్థలు తప్పడంలేదు. చలి తీవ్రం కావడంతో కొందరు భక్తులు బయటకు రావడానికి భయపడు తున్నారు. ఘాట్‌రోడ్లలో ద్విచక్రవాహనాల్లో ప్రయాణించే భక్తులు వణికిపోతున్నారు. శ్రీవారి పుష్కరిణిలో స్నానమాచరించే వారి సంఖ్య తగ్గింది. వేడినీళ్ల రాని గదుల్లో స్నానాలు చేసేందుకు భక్తులు అవస్థ పడుతున్నారు. మరోవైపు వెచ్చదనం పెంచే దుస్తులకు డిమాండు పెరిగింది. తిరుమలలో స్థానికులుండే బాలాజీ నగర్‌లో 80 శాతం పైకప్పు రేకులు కావడంతో చలి తీవ్రత అధికంగా ఉంటోంది.

సంక్షిప్తం...

జన్మభూమిలో అలరించిన కరగాటం



బయటకొడియంబేడు జన్మభూమిలో కరగాటం నృత్యం చేస్తున్న నాగరాజు

పిచ్చాటూరు, జనవరి 6: నాగలాపురం మండలంలోని బయటకొడియంబేడు, వెల్లూరు గ్రామాల్లో శనివారం జన్మభూమి గ్రామసభ జరిగింది. బయటకొడియంబేడు జన్మభూమిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజు ప్రదర్శించిన కరగాటం నృత్యం చూపరులను అలరించింది. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుజాత, టీడీపీ పార్టీ అధ్యక్షు డు బాలాజీరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు చిత్తూరులో 5కే రన్

చిత్తూరు(క్రీడలు), జనవరి 6: జన్మభూమి -మా ఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లావ్యాప్తంగా 5కే రన్ నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో సుదర్శన్ నాయుడు తెలిపారు. చిత్తూరు డీఎస్‌ఏ స్టేడియం నుంచి ఉదయం 6.30 గంటలకు నిర్వహించే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రద్యుమ్న ప్రారంభించనున్నట్లు చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొని 5కే రన్‌ను విజయవంతం చేయాలని కోరారు.

నేడు యథావిధిగా పాఠశాలలు

చిత్తూరు(విద్య), జనవరి 6: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను ఆదివారం యథావిధిగా నిర్వహించాలని డీఈవో పాండురంగ స్వామి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహిస్తున్న 5కే రన్‌లో 8,9,10 తరగతు ల విద్యార్థులు పాల్గొనాలని సూచిం చారు.

కొత్త కార్డులకూ చంద్రన్న కానుక



చిత్తూరు కలెక్టరేట్, జనవరి 6: జిల్లావ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులకు పౌరసరఫరాల శాఖ చంద్రన్న కానుక పంపిణీ చేస్తోంది. క్రిస్మస్, సంక్రాంతి పండుగను పేదలు ఆనందంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏటా ఆరురకాల నిత్యావసరాలను ఉచితంగా అందజేస్తోంది. కాగా, ఈనెల 2వతేది నుంచి మొదలైన జన్మభూమి కార్యక్రమంలో 16,646 మందికి తెల్లరేషన్ కార్డులను మంజూరు చేశారు. వీరందరికీ చంద్రన్న కానుక పంపిణీ చేసేలా అధికారులు ఈ-పోస్‌లోనూ మార్పులు చేశారు. ఈ మేరకు జిల్లాలో 11,06,423 మంది కార్డుదారులకు గాను శనివారం నాటికి 6.34 లక్షల మందికి చంద్రన్న కానుక పంపిణీ జరిగింది. ఇక లక్షమంది క్రైస్తవులకు 30 వేల మంది మాత్రమే క్రిస్మస్ కానుక తీసుకున్నారు. మిగిలిన వారికి ఈనెల 15వతేది వరకు నిత్యావసరాలు పంపిణీ చేస్తామని డీఎస్వో చాముండేశ్వరి శనివారం వెల్లడించారు.

పరిశ్రమల స్థాపనతో 56వేల మందికి ఉపాధి: ప్రద్యుమ్న



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

తిరుపతి (జీవకోన), జనవరి 6: జిల్లాలో పరిశ్రమల స్థాపనతో మూడేళ్లలో 56వేల మందికి ఉపాధి కల్పించామని కలెక్టర్ ప్రద్యుమ్న తెలిపారు. శనివారం తిరుపతి సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో పరిశ్రమల స్థాపన, మౌలిక వసతులపై సమీక్షించారు. డిసెంబరులో నియోజకవర్గాల వారీగా నిర్వహించిన అవగాహన సదస్సుల్లో 150 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను గుర్తించినట్లు చెప్పారు. వారితో మరోసారి సమావేశాన్ని నిర్వహించి, ప్రణాళికలను సిద్ధం చేయాలని జీఎం అనిల్‌కుమార్‌రెడ్డిని ఆదేశించారు. పరిశ్రమలకు భూమి అప్పగింతలో ఆలస్యం చేయకూడదని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రామ్‌కు సూచించారు. కేవలం వారంపాటు అవగాహన సదస్సులు నిర్వహిస్తే.. 150 మంది ముందుకొచ్చారన్నారు. అదే స్ఫూర్తితో అధికారులు పనిచేయాలన్నారు. తాటిపర్తి వద్ద యాసినో కంపెనీ వారికి అప్పగించాల్సిన 60 ఎకరాల సమస్యను పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ నిషాంత్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ కీర్తిలకు సూచించారు. నిర్మాణ దశలో ఉన్న 33 పరిశ్రమలపై అనిల్‌కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరికిరణ్, డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి, తుడా కార్యదర్శి మాధవీలత, సభ్యులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయండి: కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న ప్రద్యుమ్న

రేణిగుంట, జనవరి 6: జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లను కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. తిరుపతి విమానాశ్రయ సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం హంద్రీ - నీవా, గాలేరు - నగరి ప్రాజెక్టులపై అధికారులతో సమక్షించారు. పనుల్లో సమస్యలెదురైతే నేరుగా కానీ, ఎస్ఎంఎస్ ద్వారాకానీ తనతో సంప్రదించవచ్చన్నారు. ఈనెల తొమ్మిదో తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటన చేయనున్నారన్నారు. పెండింగ్‌లోని పనుల వివరాలు ఎరుపు రంగులోను, పూర్తయిన పనులను నీలం రంగులో ఉండేలా మ్యాప్‌లను తయారు చేయాలన్నారు. చిప్పిలి, కొత్తపల్లె, వి.కోట, శాంతిపురం ప్రాంతాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. గాలేరు - నగరి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ బాలాజీ రిజర్వాయర్, వేణుగోపాల్ సాగర్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే అకాల వర్షాలు వచ్చినప్పుడు 5.5 టీఎంసీల నీరు నిల్వ చేయవచ్చన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గిరీశా, సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరికిరణ్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్‌సీ రాఘవరెడ్డి, వెంకటేశ్వరరావు, పలువురు ఇంజనీర్లు తెలిపారు.

విమానాశ్రయంలో సీఎంకు ఘనస్వాగతం



సీఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ

రేణిగుంట, జనవరి 6: నెల్లూరు జిల్లా లో జరిగిన 'జన్మభూమి- మాఊరు'లో పాల్గొనడానికి శనివారం రేణిగుంట విమానాశ్రయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఇక్కడ చిత్తూరు ఎంపీ శివప్రసాద్, ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు కలెక్టర్ ప్రద్యుమ్న, అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, జేసీ గిరీషా, తిరుపతి సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్, నగర కమిషనర్ హరికిరణ్, విమానాశ్రయం డైరెక్టర్ హెచ్.పుల్లా, తహసీల్దారు ఎం.నరసింహులునాయుడు స్వాగతం పలికారు. పది నిమిషాల అనంతరం ప్రత్యేక హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు నెల్లూరు జిల్లాకు వెళ్లారు.

మాలేనత్తం గ్రామసభలో గొడవ



మాలేనత్తంలో టీడీపీ నేత శ్రీరాములును నిలదీస్తున్న వైసీపీ కార్యకర్తలు

రామసముద్రం, జనవరి 6: రామసముద్రం మండలం మాలేనత్తంలో జన్మభూమి గ్రామసభ రసాభాసగా మారి ఉద్రిక్తత నెలకొంది.శనివారం మండలంలోని అరికెల, మాలేనత్తంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. మాలేనత్తం గ్రామసభలో మదనపల్లె టీడీపీ నాయకుడు బొమ్మనచెరువు శ్రీరాములు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రసంగంలో ప్రతిపక్షనేత అని మాట్లాడుతుండగా వైసీపీ నాయకుడు కొండూరు కృష్ణారెడ్డి అడ్డుతగిలారు. ఇది గ్రామ సభ.. ఇక్కడ రాజకీయాలొద్దు.. ఏమైనా ఉంటే మాట్లాడేసి వెళ్లండని సూచించారు. అంతలోనే శ్రీరాములు ముందు నువ్వు బయటకుపో అనడంతో సభ వేడెక్కింది. వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా గుమికూడి మా ఊరి గ్రామసభకు వచ్చి మమ్మల్నే బయటకు పొమ్మంటే అర్థం ఏమిటని నిలదీశారు. సింగంవారిపల్లెకు చెందిన ప్రవీణ్ వచ్చి టీడీపీ వాళ్లిచ్చిన బియ్యంకార్డుకు ఏమీ ఇవ్వరంటూ రేషన్‌కార్డు చించేశాడు. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపు చేశారు.

కాణిపాకపట్నం సభలో రసాభాస

తవణంపల్లె, జనవరి 6: తవణంపల్లె మండలంలోని కాణిపాకపట్నంలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభ రసాభాసగా మారింది.ఏఎస్ఐ నరసింహులు కథనం మేరకు.. కాణిపాకపట్నంలో శనివారం జరిగిన గ్రామ సభలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతుండగా సర్పంచ్ కళావతి భర్త దూర్వాసులురెడ్డి అడ్డుకొనే ప్రయత్నం చేశారు. ఇద్దరి నడుమ వాగ్వాదం జరిగి చివరకు పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. సభ పూర్తయిన తరువాత గ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డి, దూర్వాసులురెడ్డి, అమరేంద్రబాబు తనను తీవ్రపదజాలంతో దూషించినట్లు సప్తగిరి ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఓబులశెట్టివారిపల్లెలో వాగ్వాదం

పాకాల, జనవరి 6: పాకాల మండలంలోని ఓబులశెట్టివారిపల్లె గ్రామసభలో సర్పంచ్ లక్ష్మీసుధ, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు ఆనందనాయుడు మధ్య వాగ్వాదం చోటుచేసుకొంది. పంచాయతీలో మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలు జరుగుతున్నాయని, వీధి లైట్లు వేయలేదని ఆనందనాయుడు ఆరోపించారు. ఈ విషయంపై వివరణ ఇస్తుండగా సర్పంచ్‌ను ఆనందనాయుడు పరుష పదజాలంతో దూషించాడు.తనను అవమానకరంగా మాట్లాడడమే కాక, చంపేస్తానంటూ బెదిరించాడని సర్పంచ్ శనివారం సాయంత్రం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వరులు తెలిపారు.

పెళ్లికి ముందు టెన్షన్..టెన్షన్ !

» కల్యాణ మండపం సీజ్ » ఆందోళనకు గురైన వధూవరుల కుటుంబాలు
» మదనపల్లె టౌన్‌హాలు ముందు ఉద్రిక్తత » పరిష్కరించిన పట్టణ పెద్దలు

ఆ కల్యాణమండపంలో శనివారం ఉదయం నుంచే పెళ్లి పనులు ప్రారంభమయ్యాయి. అరగంటలో పెళ్లి, ఇతర వంట సామగ్రి అక్కడకి చేరుకోబోతోంది. అంతలోనే మున్సిపల్ అధికారులు, పోలీస్ బందోబస్తుతో సాయంత్రం 5.30 గంటలకు అక్కడికి చేరుకుని కల్యాణ మండపాన్ని సీజ్ చేశారు.మున్సిపల్ అధికారులు, మండపాన్ని లీజుకు తీసుకున్న వ్యక్తిల మధ్య వివాదమే కారణం. చివరికి పట్టణ పెద్దలు కలుగ జేసుకుని పెళ్ళిజరిగేలా మున్సిపల్ అధికారులను ఒప్పించారు. దీంతో పెళ్ళి నిర్వాహకులు గాలి పీల్చుకున్నారు.



సీజ్ చేసిన మున్సిపల్ టౌన్‌హాలు

మదనపల్లె, జనవరి 6: మదనపల్లె పట్టణం దేవళంవీధికి చెందిన ఓ వ్యక్తి నెలన్నరక్రితం స్థానిక టౌన్‌హాలును కుమార్తె పెళ్లి కోసం బుక్ చేశారు. శనివారం, ఆదివారం పెళ్లి జరగాల్సి వుండగా, శనివారం సాయంత్రం మున్సిపల్ అధికారులు మండపాన్ని సీజ్ చేయడం వివాదానికి కారణమైంది. మున్సిపల్ టౌన్‌హాలును వేలంపాట ద్వారా మూడేళ్లకు గాను పట్టణానికి చెందిన జాకీర్‌హుస్సేన్ అద్దెకు దక్కించుకున్నారు. గడువు ముగియడంతో మున్సిపల్ అధికారులు 33శాతం అద్దె పెంచడానికి సన్నద్ధమయ్యారు. అది చెల్లించకుంటే ఖాళీ చేయాలని, లేకుంటే తిరిగీ వేలంలో పాడుకోవచ్చని సూచించారు. దీనికి నిర్వాహ కుడు ఒప్పుకోలేదు. టౌన్‌హాలుకు అదనంగా రూ.20లక్షలు ఖర్చు పెట్టి వినియోగంలోకి తెచ్చానని, తద్వారా మున్సిపాలిటీకి అద్దెరూపంలో అదనపు ఆదాయం సమకూర్చి పెట్టానని వాదిస్తూ, అదనంగా 33శాతం పెంచిన అద్దెను చెల్లించలేనని, 10శాతం మాత్రమే చెల్లిస్తానని చెబుతున్నారు. ఈ విషయమై టౌన్‌హాలు నిర్వాహకుడు కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చారు. రెండురోజుల క్రితం గడువు ముగిసిపోవడంతో మున్సిపల్ అధికారులు వెళ్లి సీజ్ చేశారు. ఈ విషయం తెలియని దేవళంవీధికి చెందిన ఓ వ్యక్తి పెళ్లికి బుక్ చేసుకున్నారు. ఉన్నట్లుండి మున్సిపల్ అధికారులు సీజ్ చేయడంతో ఇద్దరి మధ్య జరుగుతున్న వివాదం తెరపైకి వచ్చింది.


మున్సిపల్ కార్యాలయంలో చర్చలు జరుపుతున్న ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్ తదితరులు

పట్టణ పెద్దల చొరవ

ఇది ఇలా ఉంటే పెళ్ళి ఆగకుండా చూసేందుకు మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్, మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, ఎస్.ఎ.మస్తాన్, ఇతరమైనార్టీపెద్దలు, మండపం నిర్వాహకులు జాకీర్ హుస్సేన్‌తో సమావేశమయ్యారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా సమస్యను తాత్కాలికంగా పరిష్కరించి, పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అటు అధికారులు, ఇటు పోలీసులు, ముఖ్యంగా పెళ్లి నిర్వాహకులు ఊపిరిపీల్చుకున్నారు. సీజ్‌తో వివాదం తెరకెక్కడంతో ఇరువర్గాలు పంచాయితీ పెట్టి, నిర్వాహకులు జాకీర్‌హుస్సేన్ పెట్టిన ఖర్చులో కొంత వెనక్కి ఇచ్చేసి, మున్సిపాలిటీ ద్వారా మరొకరు నిర్వహించేలా ఒప్పందం కుదుర్చుకోవడంతో వివాదానికి తెరపడింది.

కారులో ఎర్రచందనం లోడింగ్

» ఐదుగురు స్మగ్లర్ల అరెస్టు
» 13 దుంగల స్వాధీనం

తిరుపతి (ఆటోనగర్), జనవరి 6: ఒక వాహనంలో నుంచి మరో వాహనంలోకి ఎర్రచందనం దుంగలను మారుస్తుండగా రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీసులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. ఈ ఘటనలో ఐదుగురు స్మగ్లర్లను పట్టుకుని, 13 దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఈఎస్‌జే కెన్నెడీ తెలిపారు. 150 అడుగుల బైపాస్‌రోడ్డులో కారులో దుంగలను లోడ్ చేస్తుండగా తాము అక్కడికి చేరుకున్నామన్నారు. గుర్తించిన వెంటనే ఎర్రస్మగ్లర్లు దూరం నుంచి తమపై మారణాయుధాలు విసిరారన్నారు. సిబ్బంది చాకచక్యంగా తప్పించుకుని షేక్ నయములా అలియాస్ ఛోటు, డి.సతీష్, షేక్ మహమ్మద్అలీ, కేరళ చరణ్‌కుమార్ (చెందు), టి.చంద్రశేఖర్‌లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మరో ముగ్గురు మరో కారులో పరారయ్యారన్నారు. దొంగలు విసిరిన మారణాయుధాలతోపాటు 13 దుంగలు, కారును స్వాధీనం చేసుకున్నామని వివరించారు. వీరు శేషాచలం అడవుల్లో నుంచి రెండు లేదా మూడు వాహనాల్లో దుంగలను మారుస్తూ సరిహద్దు దాటిస్తున్నారని చెప్పారు.

జోరుగా నల్లమందు వ్యాపారం


పల్లమాల వద్ద నల్లమందు నిల్వ ఉంచిన గది, (ఇన్ సెట్‌లో) గదిలోని నల్లమందు

శ్రీకాళహస్తి, జనవరి 6:తూర్పు మండలాల్లో నల్ల మందు అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, కేవీబీపురం మండలాల్లో క్వారీలు ఎక్కువగా ఉన్న విషయం తెలిసిందే.ఈ క్వారీల్లో రాళ్లను పేల్చడానికి నల్లమందును వినియోగిస్తున్నారు.బెంగళూరుకు చెందిన వ్యాపారి ఒకరు ఈ నల్లమందును క్వారీల నిర్వాహకులకు పంపిణీ చేస్తున్నాడు. క్వారీలకు నల్లమందు సరఫరా చేయాలంటే అధికారుల అనుమతి తప్పనిసరి. అయితే సదరు వ్యాపారి ఎలాంటి అనుమతులు లేకుండానే జిలెటిన్ స్టిక్స్ విక్రయిస్తున్నాడు.బీఎన్ కండ్రిగ మండలంలోని పల్లమాల సమీపంలో ఓ గదిలో నల్లమందు నిల్వ ఉంచుతున్నాడు. తమిళనాడు ప్రాంతం నుంచి ఈ నల్లమందు తెస్తున్నట్లు సమాచారం. తూర్పు మండలాలతో పాటు అనంతపురం జిల్లాకు కూడా సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. పల్లమాలలో నల్లమందు అక్రమంగా నిల్వ ఉన్న విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి.

బిడ్డా ఎల్లిపోయావా!

శోకసంద్రమైన ఇరువారంపల్లె దళితవాడ



మృతదేహాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్ - టీడీపీ నాయకులు గిరిబాబు తదితరులు

ఐరాల, జనవరి 6: బిడ్డా ఎల్లిపోయావా... అంటూ ఆ తల్లుల రోదనతో ఇరువారంపల్లె దళితవాడ శోకసంద్రంలో మునిగింది. శుక్రవారం సాయంత్రం చంద్రగిరి మండలం ఐతేపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐరాల మండలం ఇరువారంపల్లె దళితవాడకు చెందిన ముగ్గురు యువకులు మృతిచెందిన విషయం విదితమే.వీరిలో గ్రామానికి చెందిన పరదేశి కుమారుడు ఎం.గిరి(30), నారాయణస్వామి కుమారుడు ఐ.వినోద్(30), దొరస్వామి కుమారుడు ఐ.రవి(32) ఉన్నారు. శనివారం మధ్యాహ్నం యువకుల మృతదేహాలు గ్రామానికి చేరాయి. దీంతో ఒక్కసారిగా మృతుల తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల ఆర్తనాదాలు గ్రామంలో మిన్నంటాయి.కశ్మీర్ నుంచి వచ్చిన రవి సహచరులు ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

కాగా, ఎమ్మెల్యే సునీల్‌కుమార్, ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ శాంతమ్మ, జడ్పీటీసీ లత, వైస్ ఎంపీపీ ధనంజయ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు, నాయకులు వీడీబీ హరిబాబు నాయుడు, రామచంద్ర నాయుడు తదితరులు మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు.

ముగ్గురు పాతనేరస్థుల అరెస్టు

తిరుమల, జనవరి 6: పుణ్యక్షేత్రాల్లో పదేళ్లుగా వివిధ నేరాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు పాతనేరస్తులను శనివారం తిరుమల క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వీరిని మీడియా ముందు ప్రవేశపెట్టి సీఐ తులసిరామ్ వివరాలు వెల్లడించారు. తిరుమలతో పాటు తిరుపతి, తిరుచానూరు, శ్రీకాళహస్తి వంటి పుణ్యక్షేత్రాల్లో బ్యాగులిఫ్టింగ్, చైన్‌స్నాచింగ్, జేబు దొంగతనాలు, డోర్ పుషింగ్ వంటి వివిధ నేరాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. గత నెల 27వ తేదీన అనంతపురం జిల్లా హిందూపురానికి చెందిన రాజా హర్షవర్ధన్ ను అరెస్టు చేశారు. ఇతడితో పాటు నేరాలకు పాల్పడేవారిపై నిఘా పెట్టిన నేపథ్యంలో కర్ణాటకలోని దారవడకు చెందిన రవి అలియాస్ ప్రకాశ్, మల్లికార్జున, కాజా అలియాస్ సతీష్‌లను శనివారం ఉదయం పీఏసీ-2 వద్ద పట్టుకున్నారు. ఈ ముగ్గురు నేరాలకు పాల్పడటమే కాకుండా పాతకేసులకు సంబంధించి కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. ఈ మేరకు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండుకు పంపారు. ఈ బృందానికి చెందిన నేరస్థులు చిన్నపిల్లలను తీసుకొచ్చి నేరాలు చేసేందుకు శిక్షణ ఇస్తున్నట్టు తమ విచారణలో వెల్లడైందని క్రైం సీఐ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నాగార్జునరెడ్డి, రామచంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.


నిందితులను చూపుతున్న సీఐ తులసిరామ్

సంక్షిప్తం

ఎస్వీ జూలో అడవిదున్న మృతి

తిరుపతి (అటవీశాఖ), జనవరి6 : శ్రీవేంకటేశ్వర జం తు ప్రదర్శనశాలలో ఏడాది వయసుగల అడవిదున్న పా ముకాటు వల్ల మృతిచెందినట్లు జూ క్యూరేటర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం కోసం ఎస్వీ వెటర్నరీ వర్సిటీకి దున్న కళేభరాన్ని పంపించడగా, పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో నివేదికలో పాముకాటుతో దున్న మృతిచెందినట్లు వైద్యులు గుర్తించారని ఆయన పేర్కొన్నారు.

నాటు బాంబు పేలి ఆవు మృతి

గుడుపల్లె, జనవరి 6: మండల పరిధిలోని చిన్నగొల్లపల్లె పంచాయతీ బూరుగూరుపల్లెలో అడవి జంతువుల బారి నుంచి పంటలు రక్షించుకునేందుకు పెట్టిన నాటుబాంబు పేలి ఆవు మృతి చెందింది. కోడిగానిపల్లె, బూరుగూరుపల్లె, సంగనపల్లె, చిన్నగొల్లపల్లె, పెద్దగొల్లపల్లె గ్రామాల్లో పంటపొలాలపై అడవి జంతువులు దాడి చేస్తుంటాయి. వాటి నుండి పంటలను రక్షించుకునేందుకు కొందరు రైతులు తమ పంట పొలాల్లో నాటుబాంబులను పెడుతుంటారు. శనివారం ఉదయం కోడిగానిపల్లెలో అటవీ సరిహద్దు ప్రాంతంలో ఓ రైతు తమ ఆవులను మేత కోసం తీసుకెళ్ళాడు. కొద్దిసేపటికి పెద్ద శబ్దం రావడంతో వెళ్లి చూడగా ముఖమంతా గాయాలతో ఆవు పడి ఉండడం చూసి, పరిశీలించగా పొరబాటున నాటుబాంబు తినడంతో అది పేలి ఆవు మృతి చెందినట్లు రైతు గుర్తించాడు.

విజిలెన్స్ అదుపులో హైటెక్ బెగ్గర్లు

తిరుమల, జనవరి 6: తిరుమల కాలిబాటల్లో హైటెక్ బెగ్గింగ్‌కు పాల్పడుతూ భక్తులను మోసగిస్తున్న ఓ కుటుంబాన్ని విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తమ బ్యాగులు, పర్సులు పోయాయంటూ కొంత నగదు సాయం చేయమని కాలిబాటలోని భక్తులను వీరు మోసగిస్తున్నారు. దీనిపై 'కాలినడక మార్గాలో హైటెక్ బెగ్గింగ్' అని ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ మేరకు విజిలెన్స్ అధికారులు నడకమార్గాల్లో హైటెక్ బెగ్గర్లపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో అనంతపురం జిల్లాకు చెందిన ఓ కుటుంబ అలిపిరి 750వ మెట్టు వద్ద భక్తులను మోసగిస్తూ నగదు తీసుకుంటున్న క్రమంలో ఏవీఎస్‌వో గంగరాజు, సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. మరోసారి భక్తులను ఇదే తరహాలో మోసం చేస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. హైటెక్ బెగ్గర్లను పట్టుకున్న సిబ్బంది శంకరయ్య, కిరణ్‌ను సీవీఎస్‌వో అభినందించారు.

చిత్తూరు



విరాళమిస్తున్న వేణుగోపాల్

పాకాల ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు రూ.లక్ష విరాళం

పాకాల, జనవరి 6: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు మధురైకి చెందిన పూర్వ విద్యార్థి వేణుగోపాల్ శనివారం రూ.లక్ష విరాళం అందజేశారు. ఆయన తన తండ్రి కోనంగి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మునస్వామి, కార్యదర్శి రాజేంద్ర నాయుడు, కోశాధికారి దరియాచంద్, సభ్యులు పరంధామ నాయుడు పాల్గొన్నారు.

తాజా సమాచారం

కంప్యూటర్ విజ్ఞానాన్ని పెంచుకోవాలి: ఎంపీపీ



ట్యాబ్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ

పూతలపట్టు, జనవరి 6: విద్యార్థులు కంప్యూటర్ విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఎంపీపీ వీణ, జడ్పీటీసీ వనజ అన్నారు. శనివారం పోలవరం ఎంపీపీ పాఠశాలలో 'ఆనందలహరి' కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ట్యాబ్‌ల ద్వారా విద్యనభ్యసించే కార్యక్రమాన్ని ఎం.బండపల్లె, పోలవరం పాఠశాలల్లో ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. దీంతో విద్యార్థులు 10వతరగతికి వచ్చే సమయానికి పూర్తిగా కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీల్లో యశస్వినికి గోల్డ్



యశస్వినిని అభినందిస్తున్న నాగేశ్వరరావు తదితరులు

గంగాధరనెల్లూరు, జనవరి 6: జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో తమ విద్యార్థి యశస్విని గోల్డ్‌మెడల్ సాధించినట్లు మండలంలోని ఎట్టేరి భానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో కోనసీమ చిత్ర కళాపరిషత్ ఆధ్వర్యంలో నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్ జరిగిందన్నారు. ఇందులో విద్యార్థిని ప్రతిభ చూపిందనీ, ఈనెల 21న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప చేతుల మీదుగా పతకం అందుకుంటుందన్నారు. శనివారం యశస్వినిని నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, టీచర్లు అభినందించారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	ఒక్కక్షణం
దేవి	ఇంట్రడ్యూసింగ్-4
గురునాథ	హలో
ఎంఎస్ఆర్	ఎంసీఏ
విజయలక్ష్మి	అడ్వెంచర్-2
చాణక్య	మాతంగి
వెంకటేశ్వర	కలవాడియ పొయుదుగల్(త)
ఆనంద్	వేలైకారన్(త)

అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధి





చిన్నగోర్పాడులో మాట్లాడుతున్న తుడా చైర్మన్ నరసింహా యాదవ్ - ఎర్రేపల్లెలో రుణ విమోచన పత్రాల పంపిణీ

తవణంపల్లె, జనవరి 6: అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధిని అందించడమే జన్మభూమి లక్ష్యమని ఎమ్మెల్సీ పోతుల సునీత పేర్కొన్నారు. శనివారం మండలంలోని తెల్లగుండ్లపల్లె, మైనగుండ్లపల్లె, కాణిపాకపట్నం, నల్లిశెట్టిపల్లె తదితర పంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాణిపాకపట్నం సభలో మాజీ ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ప్రతి పేదకూ ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద పక్కా ఇల్లు నిర్మిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సరళకుమారి, జడ్పీటీసీ వెంకటేష్ చౌదరి, వైస్ ఎంపీపీ భాస్కర్ నాయుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ సప్తగిరిప్రసాద్, అర్ధగిరి ఆలయ చైర్మన్X జెట్టిపల్లె శ్రీనివాసులు, సర్పంచులు అమరనాథ్ నాయుడు, కుమార్ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు, ఎంపీడీవో రవికుమార్, తహసీల్దార్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐరాల: ర్యాంకుల కోసం పిల్లలపై ఒత్తిడి పెంచరాదని టీడీపీ మండల అధ్యక్షుడు గిరిధర్‌బాబు అన్నారు. మండలంలోని కోళ్లపల్లె, ఎర్రేపల్లె, ఎగువచవటపల్లెలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభల్లో ఆయన పలువురు లబ్ధిదారులకు రుణ విమోచనపత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతమ్మ, జడ్పీటీసీ లత, వైస్ ఎంపీపీ ధనంజయ నాయుడు, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వీడీబీ హరిబాబు, సింగిల్‌విండో అధ్యక్షుడు శేషాద్రి నాయుడు, తహసీల్దార్ ప్రసాద్‌బాబు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో సతీష్‌బాబు, ఎంఈవో ముత్యాలు పాల్గొన్నారు.

పెనుమూరు: పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ హరిబాబు నాయుడు, జడ్పీటీసీ రుద్రయ్య నాయుడు అన్నారు. మండలంలోని కలవకుంట, గుత్తావాండ్లవూరు, సీఆర్‌కండిగ పంచాయతీలలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతమ్మ, ఏఎంసీ చైర్మన్ మోహన్ నాయుడు, సర్పంచ్‌లు అమీన్, మునిరత్నం నాయుడు, ప్రసాద్, ఎంపీటీసీలు తలారి రెడ్డెప్ప, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: అన్నివర్గాల అభివృద్ధే చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. మండలంలోని 14-కండిగ ముస్లింవాడ, 184-గొల్లపల్లె, 12 -కంపల్లె పంచాయతీల్లో జన్మభూమి సభలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ముస్లిం, మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధిని అందించడమే జన్మభూమి సభల లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రెడ్డెప్ప, ఎంపీడీవో పారిజాతం, డీఈ శ్రీనివాస్, సీఐ ఆదినారాయణ, నాయకులు అమరనాథ నాయుడు, ఎత్తిరాజులు, వినాయకం గౌండర్, రాజమాణ్యిం పాల్గొన్నారు.

పూతలపట్టు: ప్రతిపల్లె అన్నిరంగాల్లో అభివృద్ధి చెందడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. మండలంలోని పోలవరం, పంటపల్లె సభల్లో ఆమె మాట్లాడుతూ గ్రామాలకు పక్కా రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు సీఎం చొరవ చూపుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ వీణ, జడ్పీటీసీ వనజ, ఎంపీటీసీ కృష్ణవేణి, సర్పంచ్‌లు సురేఖ, నాగరోజు, ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దార్, కులశేఖర్, ఎంఈఓ కృష్ణారెడ్డి, నాయకులు మురళీమోహన్, గంగయ్య, ఏకాంబరం, పురుషోత్తం, బాబ్జీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గుడిపాల: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉన్నపుడే అర్హులు లబ్ధి పొందుతారనీ, ఇందుకు సరైన వేదిక జన్మభూమి అని ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ అన్నారు. మండలంలోని పానాటూరు, గొల్లమడుగు, మండికృష్ణాపురం పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి జిల్లాను ఓడీఎఫ్‌గా మార్చాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కోదండరామిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్, ఎంపీడీవో మల్లికార్జున్, తహసీల్దార్ బెన్నిరాజ్, ఏవో హిమబిందు, జడ్పీటీసీ సుమతి, నాయకులు కమలేష్‌బాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.



కడపగుంట సీసీరోడ్డును ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్



పోలవరం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సునీత

గంగాధరనెల్లూరు: ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న టీడీపీని ఆదరించాలని జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి కోరారు. మండలంలోని ఆత్మకూరు, ఎల్లాపల్లె, కడపగుంట, అంబోధరపల్లెలో జరిగిన గ్రామసభల్లో ఆమె మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అన్నింటా అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆనగంటి హరిక్రిష్ణ, టీడీపీ నాయకులు చంద్రప్రకాష్, దేవసుందరం, గోపాల్‌రెడ్డి, షణ్ముగం, చిదంబరం, స్వామిదాస్, నియాజ్‌అలీ, నీరజాక్షులురెడ్డి, జీవరత్నం, గుణాలన్, గణేష్, ఎంపీడీవో షైల, తహసీల్దార్ సుశీల, స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పాకాల: జన్మభూమి-మా ఊరు గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుడా చైర్మన్ నరసింహ యాదవ్ కోరారు. మండలంలోని చిన్నగోర్పాడు, ఓబులశెట్టివారిపల్లె, గానుగపెంట, మద్దినాయనిపల్లెలో జన్మభూమి సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చాముండేశ్వరి, జడ్పీటీసీ సురేష్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నాగరాజ నాయుడు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొంగర బాలాజీ, ఎంపీటీసీ నాని, సర్పంచ్‌లు రాయ సరస్వతి, లక్ష్మీసుధ, ధనమ్మ, రాధ, టీడీపీ నేత వెంకటేష్‌బాబు, ఎంపీడీవో కృష్ణకిషోర్, తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పాలసముద్రం: బడుగు, బలహీనవర్గాల పక్షపాతి సీఎం చంద్రబాబు అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి హరిక్రిష్ణ అన్నారు. వెంగళ్రాజుకుప్పంలో జరిగిన గ్రామసభలో జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఇందిరమ్మ, ఎంపీపీ మీన, చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీ వైస్ చైర్మన్ నాగేశ్వరరాజు, ఎంపీడీవో రుక్మిణమ్మ, తహసీల్దార్ మోహనవల్లి పాల్గొన్నారు.

విద్యార్థులకు బోధన సామగ్రి పంపిణీ



బోధన సామగ్రి పంపిణీలో డాక్టర్ చిట్టిబాబు

ఐరాల, జనవరి 6: మండలంలోని మోటకాంపల్లెలో శనివారం స్థానిక, పైపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బోధన సామగ్రి పంపిణీ జరిగింది. చిత్తూరు వెంకటసాయి ఆస్పత్రి అధినేత డాక్టర్ వి.చిట్టిబాబు తన తండ్రి బి.వెంకటరమణ ఆచారి ప్రథమ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు సాయం అందజేశారు. తొలుత ఆయన తన తండ్రి విగ్రహ ప్రతిష్ఠాపన చేసి, అభిషేకం నిర్వహించారు. అనంతరం విశ్వచేయూత బ్లైండ్ సొసైటీ నిర్వాహకులకు ఆర్థికసాయం చేసి, దుప్పట్లు వితరణగా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

శ్రీవెంకటసాయి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఐరాల మండలం మోటకాంపల్లెలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చిట్టిబాబు కోరారు.

త్వరలో ఎట్టేరి పశువైద్య కేంద్రం ప్రారంభం



ప్రారంభానికి సిద్ధంగా ఎట్టేరిలో నిర్మించిన పశువైద్య కేంద్ర భవనం

గంగాధరనెల్లూరు: మండలంలోని కోటాగరం పంచాయతీ ఎట్టేరిలో నిర్మించిన పశువైద్య కేంద్ర భవనం ప్రారంభానికి సిద్ధమైంది. దాదాపు 20 ఏళ్ల కిందట ఇక్కడ పశువైద్య ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వీటిని అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా మండలంలోని సిద్ధేశ్వర కొండ, తూగుండ్రం, ఎట్టేరిలోని ఉపకేంద్రాలు పశువైద్య కేంద్రాలుగా మారాయి. సిద్ధేశ్వరకొండ, తూగుండ్రంలోని భవనాలు ఇటీవలే నిర్మించారు. ఎట్టేరి భవనం శిథిలావస్థకు చేరడంతో కొత్త భవనం నిర్మాణానికి రూ.18 లక్షలు నిధులు మంజూరయ్యాయి. త్వరలో భవనాన్ని ప్రారంభిస్తామని పశువైద్యాధికారిణి సులోచన, పీఆర్ ఏఈ జయచంద్రారెడ్డి తెలిపారు.

చిత్తూరు

విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం

చిత్తూరు కల్చరల్, జనవరి 6: నగర లక్ష్మీనగర్‌కాలనీలోని ఎంపీపీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శారద దంత వైద్యశాల, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో డాక్టర్ సునీల్ సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంత సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు హరిత, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చిట్టిబాబు, కార్యదర్శి మధు, కోశాధికారి సుదర్శన్, ప్రతినిధి మల్లి పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

పార్టీలకతీతంగా అర్హులను ఆదుకుంటున్నాం

ఎమ్మెల్యే సత్యప్రభ

చిత్తూరు/చిత్తూరు కల్చరల్, జనవరి 6: పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల లబ్ధితో అర్హులను ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, మేయర్ కఠారి హేమలత అన్నారు. శనివారం నగర పరిధిలోని శంకరయ్యగుంట, బాలాజీనగర్, శరవణపురంలో జన్మభూమి-మా ఊరు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణాలు, గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. నగరంలో ఇళ్ళులేని వారు ఉండకూడదన్న లక్ష్యంగా చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే చిత్తూరులో 1700 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నట్లు గుర్తుచేశారు. కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, మురుగుకాలువల నిర్మాణం చేపట్టామన్నారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకొని నగరాన్ని వందశాతం ఓడీఎఫ్‌గా మార్చాలన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు రావడానికి ప్రజలు సహకరించాలన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధి ఏమేరకు అర్హులకు చేకూరుతోందో క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికే జన్మభూమి సభలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చెత్త, చెదారం కాలువల్లో పడేయరాదని కోరారు. అర్హులకు రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని 27వ డివిజన్ సభలో మాజీ కౌన్సిలర్ ఏకాంబరం ధర్నా చేశారు. పదుల సంఖ్యలో అర్హులున్నా నలుగురికే మంజూరు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ వైవీరాజేశ్వరి, మున్సిపల్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు కఠారి ప్రవీణ్, టౌన్‌బ్యాంక్ చైర్మన్ షణ్ముగం, టీడీపీ నగరాధ్యక్షుడు మాపాక్షి మోహన్, కార్పొరేటర్లు వసంత్‌కుమార్, కృపానందం, ప్రమీల, శివకుమార్, మీనాక్షి, ఇందు, తదితర నాయకులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. రూరల్ మండలంలోని పెరుమాళ్ళకండిగ, గువ్వకల్లులో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందిస్తామని చెప్పారు. ఎంపీపీ సునీత మాట్లాడుతూ ప్రజల వద్దకే అధికారులొచ్చి సమస్యలు పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి జన్మభూమి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో కోదండరామిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసX , తహసీల్దార్ చంద్రశేఖర్, ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి, సర్పంచX తులసీపతి నాయక్, నాయకులు జయచంద్ర నాయుడు పాల్గొన్నారు.





బాలాజీనగర్ కాలనీ సభలో సబ్సిడీ రుణపత్రాలను అందిస్తున్న సత్యప్రభ, హేమలత - బాలింతలకు సీమంతం

మాతాశిశు మరణాలను తగ్గించండి: పూనం

చిత్తూరు క్రైం, జనవరి 6: మాతాశిశు మరణాలను తగ్గించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య ఆదేశించారు. శనివారం ఆమె విజయవాడ నుంచి ఏపీవీవీపీ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రసవం కోసం ప్రభుత్వాస్పత్రులకు వచ్చే గర్భవతులకు వైద్యాధికారులు న్యాయం చేయాలని సూచించారు. సకాలంలో వైద్య సేవలందక హైరిస్క్ గర్భవతులు మృతి చెందుతున్నారని అన్నారు. తల్లీబిడ్డలను సంరక్షణే ధ్యేయంగా వైద్యాధికారులు పని చేయాలన్నారు. అవసరమైతే గైనకాలజిస్ట్‌ల సూచనల మేరకు కేసులను పెద్దాస్పత్రులకు తరలించాల్సి ఉందన్నారు. ప్రసవం అయ్యేంత వరకు ఏఎన్ఎం లేదా స్టాఫ్‌నర్సు కేసులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎక్కడైనా మాతాశిశు మరణాలు జరిగితే అందరూ బాధ్యత వహించాల్సి వుంటుందని హెచ్చరించారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, 108, 104 సేవలు సద్వినియోగం చేసుకోవడంపై అవగాహన పెంచాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మెడికల్ సూపరింటెండెంట్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డీసీహెచ్ఎస్ సరళ తదితరులు

మండలస్థాయి చెస్ పోటీల ప్రారంభం



చెస్ పోటీలను ప్రారంభిస్తున్న శివకుమార్ తదితరులు

చిత్తూరు(క్రీడలు), జనవరి 6: స్థానిక ఎన్జీవోహోంలో శనివారం మండలస్థాయి చెస్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ... చెస్ పోటీలతో విద్యార్థుల్లో ఆలోచన, వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే శక్తి పెరుగుతుందని చెప్పారు. బృందావన్ పాఠశాల కరస్పాండెంట్ శైలజాకుమారి మాట్లాడుతూ మేథాశక్తి పెంపొందించే గొప్ప గేమ్ చెస్ అన్నారు. కార్యక్రమంలో నగర చెస్ అకాడమీ అధ్యక్షుడు ప్రసాద్, దుర్గమ్మ ఆలయ చైర్మన్ వీకేవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుదుకాణం నిర్వహిస్తున్న ఇద్దరి మహిళల అరెస్టు

చిత్తూరు సెంట్రల్, జనవరి 6: రూరల్ స్టేషన్ పరిధిలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళలను ఎక్సైజ్ సిబ్బంది అరెస్టు చేశారు. ఎక్సైజ్ సీఐ బషీర్‌అహ్మద్ శనివారం సిబ్బందితో కలసి యాదమరి మండలంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా జోడిచింతల క్రాస్ వద్ద ఓ మహిళను అరెస్టు చేసి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దాసరాపల్లెలో బెల్టుదుకాణం నిర్వహిస్తున్న మహిళను అరెస్టు చేశారు. ఆమె వద్ద ఉన్న ఏడు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

జాతీయ నెట్‌బాల్ పోటీలకు పోలవరం విద్యార్థి

పూతలపట్టు, జనవరి 5: జాతీయ నెట్‌బాల్ పోటీలకు మండలంలోని పోలవరం ఉన్నత పాఠశాల 9వతరగతి విద్యార్థి ఎం.తారకరత్న ఎంపికైనట్లు హెచ్ఎం సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 2న విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ చూపినట్లు చెప్పారు. దీంతో 13న హైదరాబాద్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో తారకరత్న పాల్గొంటారని వివరించారు. కాగా, శనివారం రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన సుధాకర్‌రెడ్డిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

తాజా సమాచారం

వచ్చే నెల 17 నుంచి సీపీఐ మహాసభలు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నేత హరినాథరెడ్డి

చిత్తూరు సిటీ, జనవరి 6: వచ్చేనెల 17వతేది నుంచి నిర్వహించే సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరినాథరెడ్డి చెప్పారు. శనివారం నగర ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ మహాసభల్లో జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చించి తీర్మానాలు చేస్తామని చెప్పారు. కాగా, అక్షరాంధ్రప్రదేశ్ సాధనకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహకరించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తూ పరోక్షంగా ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీ జాడ లేదన్నారు. జిల్లా నుంచి ఇసుక అక్రమ రవాణా జోరందుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారని వాపోయారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామానాయుడు, నాగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

కందస్వామి మృతి టీడీపీకి తీరనిలోటు

చిత్తూరు కల్చరల్, జనవరి 6: సీనియర్ టీడీపీ నేత శ్రీరామనేని కందస్వామి నాయుడు శనివారం మృతిచెందారు. చిత్తూరు రూరల్ మండలం 33-వెంకటాపురానికి చెందిన ఆయన ఏళ్లుగా పార్టీకి సేవలందించారు. కందస్వామి మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే సత్యప్రభ, జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి చంద్రప్రకాష్ దంపతులు పేర్కొన్నారు. అనంతరం కందస్వామి మృతదేహాన్ని ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోహన్‌రాజ్, శశికర్‌బాబు, కుమార్, చల్లా, జనార్దన, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

నిరాడంబరంగా మేయర్ జన్మదిన వేడుకలు

చిత్తూరు, జనవరి 6: నగరపాలక సంస్థ మేయర్ కఠారి హేమలత శనివారం తన జన్మదిన వేడుకలను నిరాడంబరంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చారు. అక్కడ భర్త కఠారి ప్రవీణ్, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది సమక్షంలో నిరాడంబరంగా ఆమె కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, కమిషనర్ బాలసుబ్రమణ్యం తదితరులు మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



కేక్‌ను కట్ చేస్తున్న మేయర్ కఠారి హేమలత దంపతులు

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.08 కోట్లు

తిరుమల, జనవరి 6: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.2.08 కోట్ల ఆదాయం లభించింది. శుక్రవారం వచ్చిన కానుకలను శనివారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరినట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, తిరుమలలోని దాతల విభాగంలో పలువురు అన్నప్రసాదానికి రూ.18 లక్షలు, గోసంరక్షణకు రూ.11 లక్షలు, విద్యాదానానికి రూ.10 లక్షలు అందజేశారు.

చిత్తూరు, మదనపల్లెల్లో టమోటా ప్రాసెసింగ్ యూనిట్లు

» ముందుకొచ్చిన జపాన్ కంపెనీ కగోమి
» దిగుబడుల కొనుగోలుకు ఉద్యాన శాఖ ఒప్పందం



కగోమి కంపెనీ ప్రతినిధితో ఒప్పందపత్రాలను మార్చుకుంటున్న కమిషనర్ చిరంజీవి

చిత్తూరు(వ్యవసాయం), జనవరి 6: చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో టమోట ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి పేర్కొన్నారు. శనివారం నగరంలోని ప్రైవేటు హోటల్‌లో టమోట రైతుల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జపాన్‌కు చెందిన కగోమి సంస్థ సహకారంతో చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో టమోట ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల్లో విదేశీ సంస్థ సూచించిన రకాలను సాగు చేసేందుకు సుముఖంగా వున్న రైతులను ఎంపిక చేస్తామన్నారు. ఇందుకు గాను టమోట నారు పంపిణీ, సాగు విధానాలకు కంపెనీ ప్రతినిధులు సహకరిస్తారని వివరించారు. దిగుబడులను కూడా కగోమి కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం గిట్టుబాటు ధరలేక నష్టాలకు గురవుతున్న టమోట రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా వుంటుందన్నారు. రాయలసీమ జిల్లాల రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న రకాలనే సాగు చేయాలని సూచించారు. బాగా ధరలున్న సమయంలో అధికశాతం టమోటాను సాగు చేయడంతో ధరల్లో తేడాలు ఉంటున్నాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ప్రాసెసింగ్ యూనిట్ల ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. కగోమీ ఇండియా ఇన్‌చార్జి సుగోహాగో కజికవా మాట్లాడుతూ... తమ కంపెనీకి 45 దేశాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లున్నాయని చెప్పారు. జపాన్‌లో టమోట లేని వంట వుండదని, అయితే సాస్ తయారీ ప్రధాన పరిశ్రమగా ఉందన్నారు. తాము పండించే రకాల్లో పంట మొత్తం ఒకే కోతకే నూర్పిడి అవడం రైతుకు ఉపయోగకరమని వివరించారు. ఏపీ ఎంఐపీ పీడీ విద్యాశంకర్ మాట్లాడుతూ టమోట సాగులో డ్రిప్ అమర్చుకోవడం ద్వారా మొక్కకు అవసరమైన నీరు, ఎరువులను అందించవచ్చన్నారు. ఉద్యానశాఖ ఏడీ సుబహాని మాట్లాడుతూ యూఎస్-1054, కేటీబీ-18 టమోట రకాలను ప్రయోగాత్మకంగా రామసముద్రం మండలం మినికిలో సాగు చేసేందుకు ఇద్దరు రైతులను ఎంపిక చేశామని పేర్కొన్నారు. అనంతరం ఉద్యానశాఖ కమిషనర్ టమోట యూనిట్ల ఏర్పాటు, దిగుబడుల కొనుగోలుకు సంబంధించి కగోమి కంపెనీ ప్రతినిధులతో ఒప్పందపత్రాలను మార్చుకున్నారు. సమావేశంలో జపాన్ కంపెనీ ప్రతినిధులు సంజయ్‌కుమార్, గిరీష్‌కుమార్, రైతు సంఘం నాయకులు బాలకృష్ణారెడ్డి, జయచంద్ర చౌదరి, అధికారులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే కేసులు

డ్రిప్ యూనిట్ల మంజూరులో అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి హెచ్చరించారు. శనివారం స్థానిక ఏపీఎంఐపీ కార్యాలయంలో ఆయన పీడీ, ఏపీడీలు, కో-ఆర్డినేటర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రిప్ మంజూరయిన 20-25 రోజుల్లోగా యూనిట్ల ఏర్పాటు పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతలో రాజీ పడరాదని, మార్చి 31కల్లా లక్ష్యాలను సాధించాలన్నారు. సమీక్షలో ఏపీఎంఐపీ పీడీ విద్యాశంకర్, ఏపీడీ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంతిపూలకు కష్టకాలం

పుంగనూరు రూరల్, జనవరి6: బంతిపూల ధరలు పతనమవ్వడంతో నిరాశ పడ్డ రైతులు పుంగనూరు మండలం ఈడిగపల్లె వద్ద శనివారం రోడ్డు పక్కన పడేయడంతో ఆ పూలను తీసుకెళ్లేందుకు గ్రామస్తులు పోటీ పడ్డారు. పది రోజుల క్రితం కిలో ధర రూ.15 నుంచి రూ.25 వుండగా గురువారం ఒక్కసారిగా కిలో రూ.4 నుంచి రూ.5కు పడిపోయాయి. అయితే బంతిపూలు తోటలోనే ఉంటే పువ్వులు దెబ్బతింటాయని, కోతకు వచ్చిన పువ్వులు తొలగించకపోతే మిగిలిన పూలు దెబ్బతింటాయనే పూలు కోసి రోడ్డుపై పడేయాల్సివస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డుపై పడేసిన బంతిపూలను తీసుకెళుతున్న జనం

జాబ్ గ్యారంటీ ఇస్తారా?

▸▸ జగన్‌కు ఫార్మసీ విద్యార్థిని ప్రశ్న

కల్లూరు, జనవరి 6: "మీరు కేజీ నుంచి పీజీ దాకా ఉచితంగా చదివిస్తామని చెబుతు న్నారు. చదివిస్తే జాబ్ గ్యారంటీనా" అంటూ కల్లూరుకు చెందిన డి.ఫార్మసీ విద్యార్థిని నజ్మా వైసీపీ అధ్యక్షుడు జగన్‌ను ప్రశ్నించింది. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శనివారం పులిచెర్ల మండలం కల్లూరులో జరిగిన మైనారిటీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జగన్ పేద విద్యార్థులందరినీ ఉచితంగా చదివిస్తామని చెప్పారు. ఈ సమయంలో వేదికపైకి వచ్చిన నజ్మా తొలుత "నేను డి.ఫార్మసీ చదివాను. ఈ కోర్సుకు ఎక్కడా జాబ్ రాలేదు. మీరేమో ఎంత వరకైనా ఉచితంగా చదివిస్తామని చెబుతున్నారు. చదివిన తర్వాత జాబ్ గ్యారెంటీగా ఇస్తారా సార్" అంటూ ప్రశ్నించడంతో జగన్ ఆలోచనలో పడ్డారు. క్షణం తర్వాత తేరుకున్న జగన్ "తల్లీ.. చదివిస్తాం... జాబ్ గ్యారెంటీ ఎవరూ ఇవ్వరు. అలా ఎవరైనా జాబ్ గ్యారెంటీ ఇస్తామని చెప్పే నాయకుల్ని నమ్మొద్దు. జాబ్ కావాలంటే ప్రత్యేక హోదా రావాలి. దాని కోసం మీరు ప్రార్థనలు చేయండి" అంటూ సూచించారు.ఇదే సమావేశంలో జగన్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 45 ఏళ్లకే రూ.2 వేల పింఛను మంజూరు చేస్తామని, ఇంట్లో ఎంత మంది అర్హులున్నా అందరికీ పింఛన్లు ఇప్పించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా చంద్రబాబు నిరుద్యోగుల్ని మోసం చేస్తున్నారన్నారు.జన్మభూమి కమిటీ సభ్యుల అనుమతి లేదనే నెపంతో తనకు మంజూరైన సబ్సిడీ రుణాన్ని అడ్డుకున్నారని మదనపల్లెకు చెందిన రషీదా బేగం జగన్ దృష్టికి తీసుకురాగా "అమ్మా, ఇది చంద్రబాబు ప్రభుత్వం ఇలాగే ఉంటుంది. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇలాంటివి లేకుండా అర్హులైన వారందరికీ రుణవసతి కల్పిస్తాం" అని చెప్పారు.గ్రామగ్రామానా సచివాలయాలను ఏర్పాటు చేసి, ఆ పంచాయతీకి చెందిన 10 మందిని అందులో ఉద్యోగులుగా నియమించి పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని తెలిపారు. ఎంపీలు మిథున్‌రెడ్డి, వరప్రసాద్, విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, అంజాద్ బాషా, తిప్పారెడ్డి, వైసీపీ మైనారిటీ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా, ఎంపీపీ మురళీధర్, జడ్పీటీసీ అశోక్, కో-ఆప్షన్ హబీబ్, బాబు, వైసీపీ నాయకులు పోకల అశోక్‌కుమార్, ఎన్.ఎస్.రెడ్డిప్రకాష్, మండల అధ్యక్షుడు మురళీమోహన్ రెడ్డి, సర్పంచులు రవీంద్రనాథరెడ్డి, కలాం, నాయకులు సాబ్‌జాన్, నజీర్‌సాహెబ్, మునీర్ ఖాన్, షౌకత్‌అలీ, సలీం, షమీమ్ అస్లాం తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు శనివారం ఉదయం శ్రీనివాసపురంలో పాదయాత్రను ప్రారంభించిన జగన్ మతుకువారిపల్లె, పాతపేట, కల్లూరుల్లో వైసీపీ జెండాను ఆవిష్కరించారు. చల్లావారిపల్లెలో వైఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీనివాసపురంలో పాడి రైతులు, చిటారెడ్డిపేట వద్ద బీడీ కార్మికులను పలకరించిన జగన్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పదిపుట్లబైలులో రాత్రి బస చేశారు.


ఫార్మసీ విద్యార్థిని నజ్మాతో మాట్లాడుతున్న జగన్

నేటి పాదయాత్ర ఇలా...

దామలచెరువు, జనవరి 6:జగన్ పాదయాత్ర ఆదివారం ఉదయం 8.30గంటలకు చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పదిపుట్లబైలునుంచి ప్రారంభమవుతుంది. గుండ్లగుట్టపల్లె, దామలచెరువు, కొట్టాల క్రాస్, గుండ్లపల్లె, సవటపల్లె,పొలకల సంత గేటు, పాటూరు మీదుగా మొరవ పాటూరుదాకా సాగనుంది.ఉదయం 10గంటలకు దామలచెరువులోని విజయా హైస్కూల్లో రచ్చబండ నిర్వహిస్తారు.ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటారు.

అడిగిన డబ్బివ్వనందుకే అమ్మను చంపేశాడు!

▸▸ తల్లిని హతమార్చిన కేసులో సుబ్రమణ్యానికి 15 రోజుల జ్యుడిషియల్ కస్టడి

వి.కోట, జనవరి6: కొంగాటం పంచాయతీ శివనికుప్పం కాలనీలో కన్నతల్లిని హతమార్చిన కొడుకు సుబ్రమణ్యం (28)ని అరెస్ట్ చేసినట్లు పలమనేరు డీఎస్పీ చౌడేశ్వరి తెలిపారు. వివరాలిలా... తాగుడుకు బానిసై ఇంట్లో వారందరినీ బెదిరిస్తూ జులాయిగా తిరిగే రామకృష్ణప్ప కుమారుడు సుబ్రమణ్యం ప్రవర్తన సక్రమంగా లేకపోవడంతో తల్లిదండ్రులతో పాటు భార్య, ఇతర కుటుంబ సభ్యులు అతడిని దూరంగా ఉంచారు. నెల రోజుల క్రితం రామకృష్ణప్ప తనకున్న ఎకరం పొలాన్ని అన్న వెంకటప్ప దగ్గర తాకట్టుపెట్టి రూ.50 వేలు తీసుకున్నాడు. అందులో రూ. 40వేలు చిన్న కొడుకు సురేష్‌కు ఆటో కొనుగోలు చేసేందుకు ఇచ్చారు. మిగిలిన సొమ్మును తన భార్య బాలెమ్మ వద్ద ఉంచాడు. ఈ క్రమంలో తల్లి దగ్గర డబ్బున్న విషయం తెలుసుకున్న సుబ్రమణ్యం ఈ నెల 1న రాత్రి తల్లితో డబ్బు కోసం గొడవ పడ్డాడు. ఆమె నగదు ఇవ్వకపోవడంతో దుప్పటితో హత్య చేసి పరారైనట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. రామకృష్ణప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. సుబ్రమణ్యం ప్రభుత్వ కళాశాల వద్ద ఉండగా కుప్పం సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ రవిప్రకాష్‌రెడ్డి సిబ్బందితో వెళ్లి అరెస్ట్ చేశారు. పోలీసులు అతడిని రిమాండు నిమిత్తం పలమనేరు కోర్టులో హాజరు పరచగా నిందితుడికి మేజిస్ట్రేట్ 15 రోజు జ్యుడిషియల్ కస్టడీ విధించగా, నిందితుడిని మదనపల్లె జైలుకు తరలించారు.


తల్లికి హతమార్చిన నిందితుడిని అరెస్టు చూపుతున్న డీఎస్పీ చౌడేశ్వరి

ఫార్మాడీ పట్టభద్రుల దీక్ష విరమణ


దీక్ష విరమింపజేస్తున్న బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి

▸▸ అఖిలపక్షం మద్దతుతో స్పందించిన మంత్రి కామినేని

▸▸ క్లినికల్ ఫార్మసిస్ట్‌లుగా గుర్తిస్తామని హామీ

తిరుపతి (వైద్యం), జనవరి 6: తమ న్యాయమైన డిమాండ్ల కోసం పది రోజులుగా రిలే దీక్ష చేస్తున్న ఫార్మాడీ పట్టభద్రులు శనివారం ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమయ్యారు. వీరికి కాంగ్రెస్, వామపక్షాలు, బీజేపీలతోపాటు పలు విద్యార్థి, ప్రజా సంఘాలు కూడా మద్దతు పలికాయి. కాంగ్రెస్, వామపక్షాల నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. ఈ క్రమంలో బీజేపీ నాయకుడు భానుప్రకాష్‌రెడ్డి ఫార్మాడీ పట్టభద్రుల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్‌తో ఫోన్లో మాట్లాడారు. సమస్యను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. క్లినికల్ ఫార్మసిస్టులుగా గుర్తిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఈనెల 22వ తేదీన చర్చించి తుదినిర్ణయం తీసుకుంటామని చెప్పారు. దీంతో ఫార్మాడీ పట్టభద్రులు దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్.శ్రీదేవి, ఫార్మాడీ అసోసియేషన్ నాయకులు గీతాంజలి, శ్రావణి, హేమంత్, దినేష్, సాయి, భానుప్రసాద్, హరికృష్ణ, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

వరసిద్ధుడి సేవలో హైకోర్టు న్యాయమూర్తి


వినాయస్వామి సేవలో పాల్గొన్న న్యాయమూర్తి శంకర్

ఐరాల(కాణిపాకం): ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి శంకర నారాయణ శనివారం వరసిద్ధుడి దర్శనార్థం కాణిపాకం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ మూషిక మండపంలో న్యాయమూర్తిని వేదపండితులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.

ఎకో టూరిజ ప్రాంతంగా ననియాల

▸▸ 2.5 కిలోమీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధి

▸▸ రూ.2 కోట్ల నిధుల ఖర్చు: డీఎఫ్‌వో

▸▸ 9న సీఎంతో లాంఛనంగా ప్రారంభం

చిత్తూరు సెంట్రల్, జనవరి 6: కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా కోట్ల రూపాయల నిధులనూ విడుదల చేస్తోంది. ఈ నేపథ్యంలో తన వంతు భాగస్వామ్యం అందించేందుకు అటవీ శాఖ యంత్రాంగం ముందుకు వచ్చి రామకుప్పం మండలం ననియాలను ఎకో టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టింది. ఈనెల 9న జిల్లా పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించేందుకు అటవీ శాఖాధికారులు చర్యలు చేపట్టారు. తమిళనాడు, కర్నాటక సరిహద్దు ప్రాంతంగా ఉన్న ననియాలకు పర్యాటకుల సందడి అధికంగా ఉంటోంది. దీంతో ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం కింద అభివృద్ధి చేసేందుకు సంకల్పించారు. దాదాపు రెండున్నర కిలోమీటర్ల పరిధిలో రూ.2 కోట్ల నిధులతో పలురకాల సౌకర్యాల కల్పనకు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు పర్యాటకుల బస కోసం కలపతో రూపొందించిన ఎనిమిది ప్రకృతి కుటీరాలకు నిర్మించనున్నారు. దీంతోపాటు విశ్రాంతి కుటీరం, చిన్నపిల్లలకు ఆహ్లాదాన్ని కల్గించేలా పార్కు, పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేసే విజ్ఞానకేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రధానంగా సాయంత్రం వేళ పర్యాటకులకు ఆనందాన్ని పంచే ఓపెన్ థియేటర్‌నూ నిర్మించనున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో రెండు ఏనుగులకు పునరావాసం కల్పించగా, మరో రెండింటిని తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. జింకలు, పక్షుల కుటీరాలు, ప్రకృతివనాలు, రంగురంగుల తోటలు, వాకింగ్‌ట్రాక్, ఆట స్థలం తదితర వాటిని తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు.

ఏకో టూరిజంగా అభివృద్ధి

ననియాల ప్రాంతాన్ని ఎకో టూరిజంగా అభివృద్ధి చేసేందుకు రూ.2 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఈనెల 9న సీఎం చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. రానున్న రోజుల్లో మరింత మంది పర్యాటకులు ఇక్కడికి వచ్చేలా తీరిదిద్దుతున్నాం.

- చక్రపాణి, డీఎఫ్ఓ, పశ్చిమ విభాగం



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒకదాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకొని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి





ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.

పజిల్ పూరించండి

	9		
7	2		
5	7	6	
4	6	?	8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot



l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)
జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు


దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం



నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?



జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



ఊపిరుండే దాకా కష్టపడతా!

» వందేళ్ల ఒంటరి తిమ్మయ్య జీవనపోరాటం

సదుం,జనవరి 6: వందేళ్ల వయస్సుపైబడి.. జవసత్వాలుడిగి.. అయినవారికి, కన్నబిడ్డలకు కానివాడై.. ఎవరిపై ఆధారపడకుండా ఓ వృద్ధుడు సాగిస్తున్న జీవనపోరాటమిది. సదుం మండలం నడిగడ్డ గ్రామనివాసి నీరుగట్టు తిమ్మయ్య ఏడాది వయస్సులోనే తండ్రిని, పదేళ్ల ప్రాయంలో కన్నతల్లిని కోల్పోయాడు. చిన్నమ్మ, చిన్నాన్న సంరక్షణలో పెరిగాడు. తాతముత్తాతల కాలం నుంచి వంశపారంపర్యంగా స్థానిక నాగలచెరువు నీరుగట్టు పనిపై జీవనం సాగించేవాడు. 20 ఏళ్ల వయస్సులోనే అక్క కూతురు సిద్ధమ్మను పెళ్లి చేసుకుని ఇద్దరు బిడ్డలకు తండ్రయ్యాడు. పిల్లలను పెంచి పెద్దచేసి పెళ్లిళ్లు చేసి తన బాధ్యతను నెరవేర్చుకున్నాడు. రెక్కలొచ్చిన బిడ్డలు తమ దారి తాము చూసుకున్నారు. నాలుగేళ్ల క్రితం గుండెజబ్బుతో సిద్ధమ్మ చనిపోయి తిమ్మయ్యను ఒంటరిని చేసింది. జీవితం అంటేనే కష్టపడడం అనుకున్న తిమ్మయ్య మరొకరికి భారం కావడం ఇష్టంలేక గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పాలసేకరణ గదిలో తలదాచుకుంటున్నాడు. ప్రభుత్వం నుంచి రూ.1000 వృద్ధాప్య పింఛను అందుతోంది. సరుకులు తెచ్చుకుని తానే వంట చేసుకుంటాడు. గ్రామస్తులు ఎవరో ఒకరు తినడానికి ఏమైనా ఇస్తుంటారు. ఖాళీ సమయంలో వేపచెట్ల కింద రాలిన కాయలను సేకరించి వాటిని ఎండబెట్టి శుభ్రపరిచి అమ్మగా వచ్చిన సొమ్ముతో మందులు ఇతర అవసరాలు తీర్చుకుంటాడు.

పిలుపు రాలేదు సామీ !

నా జీవితం మొత్తం కట్టాలే సామీ. నాకు బుద్దెరిగిన్నాట్నుంచి ఇబ్బుడికీ కట్టాలే పడతావుండా. ఎర్రగంజి కరువును కళ్లారా జూసినా. ఇబ్బిటికీ జీర్ణశక్తి బాగుంది. చెవుడు, చెత్తువారంలేదు. బిడ్డలు పిలిసినా వాల్లదగ్గిరికిబోను.నడుం నిలబల్లేదు సామి. ఇబ్బుడుగూడా కూలికి బోదామా అనిపిస్తుంది.పాపం ముసిలోడని ఊర్లోవాళ్లు అన్నం పెడతావుండారు. బతికింది సాలు ఇంక ఆ దేవుడు ఎప్పుడు పిలుస్తాడో ఏమో.

- తిమ్మయ్య



తిమ్మయ్య తలదాచుకుంటున్న పాల సేకరణ గది



వేపగింజలను శుభ్రం చేస్తున్న తిమ్మయ్య

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్ సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్ డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్ ర్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్ (1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాన్‌త్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్ లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పుధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్ డ్యూయీ, అగస్టన్
3) యశ్ పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to _______?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
   For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.

ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.

అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.

ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్

కాల వ్యవధి: మూడు సంవత్సరాలు

ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.

విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.

అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.

చివరి తేదీ: 2018 జనవరి 25

చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.

ఇమెయిల్: fellowship.ncri@gmail.com

వెబ్‌సైట్: http://www.ncri.in/

పలమనేరు



పాఠశాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ కృష్ణమ్మ

ఆనంద లహరి పాఠశాలలు ప్రారంభం

గంగవరం జనవరి 6: మండలంలోని బొమ్మనపల్లె, పొన్నమాకులపల్లె గ్రామాల్లో శనివారం ఆనంద లహరి పాఠశాలలను ఎంపీపీ కృష్ణమ్మ, సర్పంచ్ ప్రారంభించారు. ప్రభుత్వం చిన్నపిల్లలు ఆడుతూ, పాడుతూ చదువుకునేందుకు ఒకటి నుంచి రెండు తరగతుల వరకు ఆనంద లహరి పాఠశాలలను ప్రారంభించింది. మండలానికి రెండు పాఠశాలలు మొదటి విడతగా మంజూరైంది. కార్యక్రమంలో ఎంఈవో శాంతకుమారి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వార్తలు

సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ

పలమనేరు జనవరి 6: పట్టణంలోని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి, రసజ్ఞుల సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 13వ తేదీ ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తులసినాథం నాయుడు, శ్రీపురం సీతారామయ్య తెలిపారు. 13వ తేదీ బాలికోన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి ముగ్గుల పోటీలు నిర్వహించి పది మంది విజేతలకు బహుమతులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. పాల్గొనదలచిన వారు 95534 29770 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ముగ్గులు వేసేందుకు కావాల్సిన రంగులు తామే అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

పంపిణీకి కుట్టు మిషన్లు సిద్ధం



మున్సిపల్ కార్యాలయంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న కుట్టు మిషన్లు

పలమనేరు జనవరి 6: మున్సిపాలిటీలో మెప్మా ద్వారా శిక్షణ పొందిన మహిళలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సుమారు 150 కుట్టు మిషన్లను మంజూరు చేసింది. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ద్వారా మహిళలకు టైలరింగ్‌లో రెండు విడతలుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమం తరువాత వీటిని పంపిణీ చేయనున్నట్లు తెలుస్తోంది. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా ప్రభుత్వం టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వడంతో పాటు టైలరింగ్ మిషన్లను కూడా సమకూరుస్తోంది.

జన్మభూమి సభల్లో వైద్య శిబిరాలు



మెడికల్ క్యాంపును తనిఖీ చేస్తున్న నోడల్ ఆఫీసర్ కేశవరామిరెడ్డి

గంగవరం జనవరి 6 : మండలంలోని చౌడిరెడ్డిపల్లె గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును రాష్ట్ర నోడల్ ఆఫీసర్ కేశవరామిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో వైద్య పరీక్షలు చేసుకొనే వారికి డాక్టర్లు అన్ని విధాలా సహకరించి మందులు పంపిణీ చేయాలన్నారు. గర్భిణులకు పౌష్టికాహారంలో అందేలా డాక్టర్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, వైద్య బృందం పాల్గొన్నారు.

సినిమా గైడ్

పద్మశ్రీ ఎ/సి :ఎంసీఏ
వి.వి.మహల్ : ఒక్క క్షణం
మంజునాథ : 2 కంట్రీస్
రంగమహల్ : హలో

రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం



జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ సుచిత్ర

బంగారుపాళ్యం జనవరి 6: రాష్ట్ర విభజనానంతరం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎంపీపీ సుచిత్ర పేర్కొన్నారు. మండలంలోని కొదలమడుగు, కీరమంద, టేకుమంద, మొగిలి పంచాయతీల్లో శనివారం జన్మభూమి - మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే ప్రజా ప్రతినిధులు, అధికారులు జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వస్తున్నారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జడ్పీటీసీ కళావతి మాట్లాడుతూ గ్రామాల్లో పేదరికాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు అందించారు. టేకుమంద అంగన్ వాడీ కేంద్రానికి ఎల్‌ఈడీ టీవీని అందిస్తామని మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఎగ్గిడి భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి నవీన్ కుమార్, ఎంపీడీవో దయానందం, తహసీల్దార్ మురళి, సర్పంచ్‌లు నిర్మల, లక్ష్మీదేవి, నాగమ్మ, పార్వతమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జయచంద్రనాయుడు, సింగిల్‌విండో ఛైర్మన్ హేమచంద్రనాయుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు సురేంద్రబాబు, నాయకులు థామస్, మహేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్, కార్యదర్శి జనార్ధన్ గౌడ్, టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఎగ్గిడి భాస్కర్, అన్నరాజన్, బాబు, మంజునాథ్, రాధాకృష్ణమనాయుడుతో పాటు పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం

బైరెడ్డిపల్లె జనవరి 6: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి కార్యక్రమం నిలుస్తోందని బైరెడ్డిపల్లె జడ్పీటీసీ రాధమ్మ పేర్కొన్నారు. మండలంలోని ఆలపల్లె, దాసార్లపల్లెలో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు కిషోర్‌గౌడు, సర్పంచ్ లు సుబ్రహ్మణ్యం రెడ్డి, నాగరాజు, ఎంపీడీవో రాజగోపాల్ రావు, డీటీ కుమారస్వామి, ఎస్ఐ ఉమామహేశ్వరరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ



చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న డాక్టర్ కదిరప్ప

మండలంలోని పెద్దవల్లారుగుంట, లక్కనపల్లెల్లో శనివారం చంద్రన్న సంక్రాంతి కానుకలను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కదిరప్ప పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు వెంకటమరణ, టీడీపీ నాయకులు రఘుచంద్రగుప్త, జయప్రకాష్, జలంధర్, శ్రీరాములు శెట్టి, మాజీ సర్పంచు పార్థసారథి, నారాయణ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

గంగవరం జనవరి 6: రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని జడ్పీటీసీ సోమశేఖర్ పేర్కొన్నారు. శనివారం చౌడిరెడ్డిపల్లె, దండపల్లె గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఎంపీపీ కృష్ణమ్మ, తహసీల్దార్ జయచంద్ర, ఎంపీడీవో విద్యారమ, టీడీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యను అందించాలి

బైరెడ్డిపల్లె జనవరి 6: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ తీసుకోవాలని సర్వశిక్షాఅభియాన్ ఏఎంవో మోహన్ సూచించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన సీఆర్‌సీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. సీఆర్‌సీ సమావేశాలకు ఉపాధ్యాయులు హాజరుకావాలని, గైర్హాజరైన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అసిస్టెంట్ ఏఎంవో లోకనాథం, ఉర్దూ ఏఎస్‌ఏఎంవో మహ్మద్‌ఖాన్ , మాజీ జీసీడీవో విజయకుమారి, సీఆర్‌సీ హెచ్ ఎం లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

అంగన్ వాడీకి టీవీ వితరణ



టీవీని అందిస్తున్న తులసిరామకృష్ణారెడ్డి

బంగారుపాళ్యం జనవరి 6: మండలంలోని మొగిలి వెంకటగిరి అంగన్ వాడీ కేంద్రానికి సర్పంచ్ తులసిరామకృష్ణారెడ్డి శనివారం ఎల్‌ఈడీ టీవీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ సతీమణి శిల్ప మహాసముద్రం అంగన్ వాడీని దత్తత తీసుకొని ఆ కేంద్రానికి అవసరమైన వసతులు సమకూరుస్తుండడంతో తాను ఆమెను స్ఫూర్తిగా తీసుకొని తనవంతు సాయంగా అంగన్ వాడీ కేంద్రానికి టీవీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి నోడల్ అధికారిణి జయశ్రీ, పంచాయతీ కార్యదర్శి కవిత, అంగన్ వాడీ కార్యకర్త మురళీకృష్ణమ్మ గ్రామస్థులు పాల్గొన్నారు.

కొత్త కార్డులకూ చంద్రన్న సంక్రాంతి కానుక



జన్మభూమి సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

పలమనేరు జనవరి 6: ప్రభుత్వం పంపిణీ చేసిన కొత్త రేషన్ కార్డులకు కూడా చంద్రన్న సంక్రాంతి కానుక అందజేస్తున్నట్లు పలమనేరు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలోని సౌత్ స్కూల్ ఆవరణలో 5, 6, 7 వార్డులకు సంబంధించి జన్మభూమి - మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ కొత్తగా జారీ చేసిన రేషన్ కార్డుదారులకు బియ్యం, చక్కెర మినహా మిగిలిన సంక్రాంతి చంద్రన్న కానుకలను చౌకదుకాణాల్లో తీసుకోవచ్చని ఫిబ్రవరి నుంచి ఈ కార్డులకు బియ్యం సరఫరా చేస్తారన్నారు. ఇక కార్డు విభజన కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఇకపై మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే వారికి కొత్త కార్డు మంజూరవుతుందని, ఈ నెల 25వ తేదీ తరువాత మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ అబ్బూరి తాతయ్యనాయుడు, పలమనేరు మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ చాంద్ బాషా, వార్డు కౌన్సిలర్లు కిరణ్, బలరాం కుట్టి, మురళీకృష్ణ, మదన్ మోహన్ , టీడీపీ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి



రైతు రథం ట్రాక్టర్‌ను పంపిణీ చేస్తున్న నోడల్ ఆఫీసర్ కేశవరామిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు

పెద్దపంజాణి జనవరి 6: మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా నోడల్ అధికారి కేశవరామిరెడ్డి సూచించారు. శనివారం పెద్దపంజాణి మండలంలోని ముత్తుకూరు, లింగాపురం పంచాయతీల్లో జరిగిన జన్మభూమి సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ముత్తుకూరు గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం రైతులకు సబ్సిడీతో రైతురథం ట్రాక్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరత్నం, తహసీల్దార్ సురేంద్ర, ట్రాన్స్‌కో ఏఈ ఉమాపతి, నాయకులు సుధాకర్‌రెడ్డి, రోజాకృష్ణారెడ్డి, శ్రీరాములు, నాగరాజ, భానుప్రతాప్ రెడ్డి, మురహరిరెడ్డి, కృష్ణారెడ్డి, చలపతి, గంగప్ప, వెంకటప్ప, సుబ్రహ్మణ్యం, బట్టందొడ్డి రెడ్డెప్ప, రామచంద్రయ్య, ప్రభాకర, మణి, రఘు, మంజు, శంకర్‌రెడ్డి, నటరాజ గౌడు, వెంకటరమణ, విశ్వనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రాణాలకు ఎన్టీఆర్ వైద్య సేవ భరోసా



ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా గుండె శస్త్రచికిత్స చేసుకున్న తరువాత ఆరోగ్యంగా ఉన్నానని చెబుతున్న ఏసుపాదం

పలమనేరు రూరల్ జనవరి 6: నిరుపేద ప్రజల ప్రాణాలకు ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని మండల వైద్యాధికారి మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెంగరగుంట గ్రామంలో జన్మభూమి - మాఊరు గ్రామసభ కార్యక్రమం సర్పంచు కుప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్రామాలకు వచ్చి నిరుపేద ప్రజలకు 104 ద్వారా వైద్య సేవలు అందించి నెల రోజులకు సరిపడే మందులు కూడా ఉచితంగా సరఫరా చేస్తున్నదన్నారు. వ్యవసాయ శాఖ, హౌసింగ్, హార్టికల్చర్, వెలుగు, తదితర శాఖలతో పాటు పలు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులు, పథకాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ నాగేశ్వరరావు, ఎంపీపీ గీత, జడ్పీటీసీ శమంతకమణి, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి ఛైర్మన్ బాలాజీ నాయుడు, వైస్ ఎంపీపీ చెంగల్రాయప్ప, ఎంపీటీసీ సుగుణమ్మ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో హర్షన్ , ఏఈలు వేణుగోపాల్, స్వామిదాస్‌లతో పాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేలా అభివృద్ధి సంక్షేమ పథకాలు

రామకుప్పం, జనవరి 6: రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేలా సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని సీఎం పీఏ మనోహర్, టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, జడ్పీటీసీ మునస్వామి తెలిపారు. శనివారం విజలాపురం, కెంచనబల్లలో జరిగిన జన్మభూమి సభల్లో వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా, పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రత్యేకాధికారి సిద్ధయ్య, తహసీల్దార్ ఖాదర్‌షరీఫ్, ఎంపీడీవో శివప్రసాద్, సర్పంచ్‌లు మురళీకృష్ణారెడ్డి, మునిరత్నమ్మ, ఎంపీటీసీ వేణుగోపాల్, నేతలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

శాంతిపురం, జనవరి 6: ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సీడీసీఎంఎస్ చైర్మన్ శ్యామరాజ్, జిల్లా జన్మభూమి ప్రత్యేకాధికారి ఐఏఎస్ హర్షవర్ధన్ అన్నారు. శనివారం మండలంలో 121-పెద్దూరు అనికెర, రెగడదిన్నేపల్లె గ్రామ పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. 121-పెద్దూరులో 4వ తరగతి చదువుతున్న శశాంక్ ప్రభుత్వ పథకాలపై ప్రసంగించగా, ఆ చిన్నారిని ఎమ్మెల్సీ అభినందించి సన్మానించారు. చంద్రగిరి క్రాస్‌లో రూ. 13 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. జెబీ.కొత్తూరు మీదుగా కేజీఎఫ్-శాంతిపురం బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరగా వెంటనే బస్సు సౌకర్యం ఏర్పాటు చేసేందుకు చొరవ చూపారు. అలాగే 121-పెద్దూరు వద్ద



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు

వైష్ణవి పుడ్ పార్కింగ్ కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం తగిన విధంగా ఇవ్వాలని ఐఏఎస్ అధికారి హర్షవర్ధన్‌కు వినతి చేశారు. దీనిపై స్పందించిన ఆయన అమరావతిలోని ఉన్నతాధికారులతో చర్చించి రైతులకు న్యాయం చేస్తానని హామీచ్చారు. అనంతరం హర్షవర్ధన్ మాట్లాడుతూ బీసీల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏన్నో పథకాలు అందిస్తున్నారన్నారు. గొర్రెల యూనిట్లు కురబ కులస్తులకు కాకుండా అన్ని వర్గాలకు అందించేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుష్ప, జడ్పీటీసీ శకుంతల, సర్పంచ్ బేత్రాయప్ప, అజ్జిబీరప్ప, శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మణి, తెలుగు యువత అధ్యక్షులు కేశవులు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ నాగరాజు, రెస్కో డైరెక్టర్లు ఆర్ జయరాంరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు గోవిందరాజులు, నాగభూషణం, రామకృష్ణప్ప, ఆసుపత్రి వైస్ చైర్మన్ ఊయ్యాల జయరాంరెడ్డి, మాజీ రెస్కో డైరెక్టర్ విజయ్‌కుమార్, మండల టీడీపీ మహిళాధ్యాక్షురాలు సుగుణమ్మ, టీడీపీ నేతలు రమేష్, లోకేశ్, కృష్ణారెడ్డి, మునిరత్నం, గోపాల్‌రెడ్డి, అధికారులు ఎస్వో దుర్గాప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి రుణం తీర్చుకోండి

కుప్పం: ఎవరు ఎంత దూరం వెళ్లినా, ఎంత ఉన్నతమైన ఉద్యోగాలో ఉన్నా, ఎంత సంపాదించినా తన జన్మభూమి రుణం తీర్చుకోవడానికి ఏదో ఓ కార్యక్రమం చేయాలని కుప్పం ఇంజినీరింగు కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్ అన్నారు. కుప్పం ఇంజనీరింగు కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సునీల్ రాజ్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఉత్తమమైన నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యనందించడంవల్ల పూర్వ విద్యార్థులందరూ సాఫ్ట్‌వేర్ రంగంలో రాణిస్తున్నారని, దేశ విధేశాల్లో ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. వారందరూ తమ తల్లిదండ్రులతోపాటు పుట్టిన ఊరి రుణం తీర్చుకోవడానికి ఏదో ఒకటి చేయాలని పిలుపునిచ్చారు. కేఈసీలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము



కేఈసీలో విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న సునీల్‌రాజ్

ఇక్కడ నేర్చుకున్న విద్య కారణంగా పూర్తిగా స్థిరపడ్డామన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతిప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేఈసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు, అధ్యాపక బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో పంటల నష్టం

గుడుపల్లె, జనవరి 6: మండల పరిధిలోని కోడిగానిపల్లె బూరుగూరుపల్లెలో ఏనుగులు పొలాల్లో దాడి చేయడంతో పలు పంటలు ధ్వంసమైయ్యాయి. శుక్రవారం అర్ధరాత్రి అటవీ ప్రాంతం నుండి కోడిగానిపల్లె బూరుగూరుపల్లెలో రైతులు పండించిన టమోట, క్యాబేజీ, అరటి, రాగి, చామంతి, బంతి తోటల్లో ఏనుగుల గుంపు ప్రవేశించి తొక్కి నాశనం చేశాయని రైతులు లబోదిబోమంటున్నారు. కొన్ని రోజులుగా ఏనుగుల గుంపు దాడులు చేస్తున్న అధికారులు స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు. వారు తక్షణం స్పందించి తమకు నష్టపరిహారం అందే విధంగా చూడాలని వారు కోరుతున్నారు.



ఏనుగుల దాడిలో ధ్వంసమైన అరటి

ధనుర్మాసంలో భజనలు మన సంస్కృతి

రాష్ట్ర బీసీ సంక్షేమ కమిషనర్ హర్షవర్ధన్

కుప్పం రూరల్, జనవరి 6: ధనుర్మాసంలో తెల్లవారుజామున ఆలయాల్లో భజనలు చేయడం మన సంస్కృతి సంప్రదాయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ కమిషనర్ హర్షవర్ధన్ అన్నారు. కంగుందిలో శ్రీరామాలయలో శనివారం ధనూర్మాస భజనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సాంప్రదాయాలను గుర్తుపెట్టుకుని తెల్లవారుజామున 5 గంటలకు లేచి గ్రామ గ్రామాన భజనలు చేస్తూ వెళ్ళడం ఎంతో అహ్లాదాకరమైన సంతోషాన్ని పొందవచ్చున్నారు. అనంతరం రెస్కో చైర్మన్ పీఎస్ మునిరత్నం కమిషనర్ హర్షవర్ధన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ పెద్ద శ్యామన్న, గోపినాథ్, రాజశేఖర్, షణ్ముగం, రవిచంద్రబాబు, మంజూనాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌ను సత్కరిస్తున్న శ్యామన్న

అణగారిన వర్గాలకు అండగా బాస్

రామకుప్పం, జనవరి 6: రాష్ట్రంలో అణగారిన వర్గాలకు భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) అండగా నిలుస్తోందని జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ పేర్కొన్నారు. శనివారం రామకుప్పంలో అంబేడ్కర్ రథయాత్ర సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాస్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న మదనపల్లెలో బాస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మాజీ ఎంపీ తిరుమాలవన్, గద్దర్, కమ్యూనిస్టు నేతలు రామకృష్ణ, మదూ తదితర ప్రముఖులు పాల్గొంటారన్నారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు హాజరు కావాలన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

వి.కోట, జనవరి6: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎంపీపీ సులోచన అన్నారు. మండల పరిధిలోని ముదరందొడ్డి, యాలకల్లు పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. దళితులకు స్మశానాలు లేక ఇబ్బందిపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ దళిత సంఘాలు గ్రామసభను అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని నియంత్రించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఇప్పటి వరకూ రూ. 4 కోట్లతో గ్రామాల్లో సీసీ రోడ్డు, చేపటామని, తాజాగా రూ. 3కోట్ల నిధులు మంజూరైనట్లు వివరించారు. వృదాజలాలు తమిళనాడుకు వెళ్లకుండా గంగమ్మ ఏరుపై గిడిగీ ప్రాజెక్టును ప్రతిపాదించామన్నారు. ముదరందొడ్డిలో 506, యాలకల్లులో 231 అర్జీలు అందజేశారు. అనంతరం చంద్రన్న కానుకలు, కొత్తగా మంజూరైన ఫించన్లు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మెన్ రామచంద్రనాయుడు, జడ్పీటీసీ నాగవేణి, సర్పంచులు బాబురావ్, రామలింగమ్మ, రాంబాబు, ఎంపీటీసీలు సుబ్రమణ్యంశెట్టి, సుజాత, చిన్నక్క, చంద్రకళ, సింగిల్‌విండో ఛైర్మెన్ చక్రపాణి, రెస్కో డైరెక్టర్ గంట్లప్ప, చంద్రారెడ్డి, మండల జన్మభూమి కమిటీ సభ్యులు రంగనాథ్, సోము, విశ్వనాథ్, ఓబుల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎంపీడీవో బాలాజీ, తహసిల్దార్ సుబ్రమణ్యం, ఎంఈవో చంద్రశేఖర్, వైద్యాధికారి మురళీకృష్ణా, ఏఈలు రెడ్డెప్ప, రవి, గ్రామకార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ముదరందొడ్డి గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎంపీపీ సులోచన

వార్తలు

జాతీయ స్థాయి ప్రదర్శనకు చిన్నగొల్లపల్లె ఉపాధ్యాయుడు



అవార్డుతో గుణశేఖర్

గుడుపల్లె, జనవరి 6: ఈ నెల 4వ తేదీ నెల్లూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చిన్నగొల్లపల్లె ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గుణశేఖర్ ప్రయోగ అంశం దక్షిణ భారత వైజ్ఞానిక సదస్సుకు ఎంపికైంది. ఈ నెల 7 నుంచి 11 వరకు హైదరాబాదులో జరిగే దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం పట్ల గుణ శేఖర్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

బెల్టు షాపు నిర్వాహకుల అరెస్టు

కుప్పం: శాంతిపురం మండలంలో ఎక్సైజ్ పోలీసులు శనివారం జరిపిన దాడుల్లో అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని ముగ్గురు బెల్టుషాపు నిర్వాహకులను అరెస్టు చేశారు. శాంతిపురం మండలంలోని గట్టూరు గ్రామానికి చెందిన రామచంద్ర, మునివెంకటమ్మ, పోడూరు గ్రామానికి చెందిన వనితల వద్ద మొత్తం 37 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వారి ముగ్గురిని అరెస్టు చేసి రిమాండు నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్‌నాయుడు, ఎస్ఐలు వీరాస్వామి, సూర్యప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేడు తిరుపతిలో 'ఇండిగో' విమాన సర్వీసులు ప్రారంభం

తిరుపతి (యశోదనగర్), జనవరి 6: ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థకు చెందిన నూతన సర్వీసును కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి అశోక్‌గజపతిరాజు ఆదివారం ప్రారంభించనున్నారు. ఉదయం 8.30-9 గంటల మధ్య రేణిగుంట విమానాశ్రయంలో ఈ సర్వీసును ప్రారంభిస్తారు. తిరుపతి-హైదరాబాద్, బెంగళూరు మధ్య ఈ విమానం నడుస్తుంది. అనంతరం కేంద్ర మంత్రి, ఇండిగో అధ్యక్షుడు, హోల్‌టైమ్ డైరెక్టర్ ఆదిత్య ఘోష్ మీడియాతో సమావేశమవుతారని అధికార వర్గాలు తెలిపాయి.

నేడు సైనిక స్కూల్ ప్రవేశ పరీక్ష

కలికిరి, జనవరి 6: అఖిల భారత సైనిక పాఠశాలల ప్రవేశ పరీక్ష ఆదివారం జరగనుందని కలికిరి సైనిక పాఠశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ సైమన్ జేవియర్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో సైనిక పాఠశాలల్లో ఆరు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశం కోసం ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. కలికిరి సైనిక పాఠశాల సహా కడప, కర్నూలు, తిరుపతి, ఒంగోలు, నెల్లూరులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. హాజరయ్యే విద్యార్థులందరూ హాల్ టికెట్టుతో పాటు నీలం లేదా నలుపు రంగు బాల్‌పాయింట్ పెన్నులు, ఏదైనా గుర్తింపు కార్డు మాత్రమే తీసుకురావాలని, పరీక్ష సమయానికి అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఓఎంఆర్ పత్రాల్లోని సూచనల కు అనుగుణంగా విద్యార్థులు తమ రోల్ నంబరు రాయడంతో పాటు సమాధానాలు గుర్తించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

అప్నా జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ బలరామరాజు

తిరుపతి (వైద్యం), జనవరి 6: ఏపీ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్‌హోమ్స్ అసోసియేషన్ (అప్నా) జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ బలరామరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం డాక్టర్ అప్పారావు ఐఎంఏ భవన్‌లో జరిగే సమావేశంలో జిల్లా అప్నా నూతన కార్యవర్గాన్ని ప్రకటించనున్నారు. వైద్యుల సమస్యలపై సమావేశంలో చర్చిస్తారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.30,530
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,825
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.42.10


మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	420.00
గరిష్ఠం	490.00
సగటు	454.00

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	4.00
గరిష్ఠం	6.40
రెండో రకం	
కనిష్ఠం	1.60
గరిష్ఠం	3.20



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	398.00
చెన్నై	405.00

ఐదువేల అడుగులు దాటితే గ్రీన్‌ఫీ

▸▸ రాయల్టీ చెల్లించాకే భారీ భవన నిర్మాణాలకు అనుమతులు ▸▸ ఈనెల నుంచే మున్సిపాలిటీల్లో అమలు



వెంకటకృష్ణ

చిత్తూరు సెంట్రల్, జనవరి 6: భారీ భవన నిర్మాణాలు చేపడుతున్నారా! మట్టి, ఇటుకలకు గ్రీన్‌ఫీ(రాయల్టీ) ఎప్పుడైనా చెల్లించవచ్చని అనుకుంటున్నారా.. అయితే ఇకపై భవన యజమానులు ఉదాసీనంగా ఉంటే కుదరదు. సొమ్ము చెల్లించాకే నిర్మాణాలకు అనుమతులొస్తాయని గుర్తించాలి. నూతన విధానాన్ని ఈ నెల నుంచే మున్సిపాలిటీల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులనూ ఇచ్చింది. భవనాలకు వినియోగించే ఖనిజ సంపద దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యతను జిల్లా మైన్స్ అండ్ జియాలజీ శాఖకు అప్పగించింది. ఈ సందర్భంగా శనివారం నగర మైన్స్ కార్యాలయంలో ఏడీ వెంకటకృష్ణ మాట్లాడుతూ... ఐదువేల అడుగులు దాటి చేపట్టే భవన నిర్మాణాలకు ఉపయోగించే కట్టురాయి, కంకర, మట్టి, ఇటుకకు ముందుగా రాయల్టీ చెల్లిస్తేనే అనుమతులు లభిస్తాయని చెప్పారు. దీనికి సంబంధించి ప్రభుత్వం జీవో నెం.112ను విడుదల చేసినట్లు గుర్తుచేశారు. జిల్లాలో చిత్తూరు, తిరుపతి కార్పొరేషన్లతో పాటు మదనపల్లె, శ్రీకాళహస్తి, నగరి, పుత్తూరు, పుంగనూరు, పలమనేరు మున్సిపాలిటీల్లో పెద్దసంఖ్యలో భారీ భవన నిర్మాణాలు జరుగుతున్నట్లు గుర్తుచేశారు. ఐదువేల చదరపు అడుగులు పైబడి నిర్మించే పాఠశాలల భవనాలు, ఆస్పత్రులు, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలు, ఎస్టేట్లకు జీవో వర్తిస్తుందన్నారు. ఈ మేరకు చదరపు అడుగుకు రూ.3 వంతున మున్సిపల్ రాయల్టీ చెల్లించాల్సి ఉందన్నారు. భవన నిర్మాణాలకు అనుమతులిచ్చే ముందుగా టౌన్‌ప్లానింగ్ విభాగం ఈ నిబంధనలు తప్పక పాటించాల్సి ఉందన్నారు. వీటిని ఉల్లంఘించి తనిఖీల్లో పట్టుబడితే ఆయా భవన యజమానులు పెద్దమొత్తంలో జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు ఎల్‌ఎల్‌ఎల్ ప్రోగ్రాం

▸▸ పది కేజీబీవీలు, ఉన్నత పాఠశాలల్లో అమలు

కలకడ, జనవరి 6: విద్యార్థుల్లో వివిధ నైపుణ్యాలు పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ లాజికల్, లాంగ్వేజ్ అండ్ లైఫ్ స్కిల్స్(ఎల్‌ఎల్‌ఎల్) ప్రోగ్రాంను ప్రవేశపెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 130 ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ(కేజీబీవీ)ల్లో రెండో దశలో అమలు కానుంది. చిత్తూరు జిల్లాలో ఎంపిక చేసిన 10 కేజీబీవీలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఈనెల 23వ తేదీ నుంచి ఎల్‌ఎల్‌ఎల్ కార్యక్రమం ప్రారంభం కానుంది. వీటిలో పుంగనూరు, రామసముద్రం మండలం దిన్నెపల్లె, బైరెడ్డిపల్లె, గంగవరం, కురబలకోట కేజీబీవీలు, రేణిగుంట మండలం కరకంబాడి, ఆరమల్లవరం, గుత్తివారిపల్లె, రామసముద్రం, చెంబకూరు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఎల్‌ఎల్ ద్వారా ఆరు నుంచి తొమ్మిది తరగతుల విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ రూపకల్పన చేసిన అంశాలపై తర్ఫీదు ఇస్తారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రాథమిక సంఖ్యా నైపుణ్యాలు, చదివే సామర్థ్యాలు, తార్కిక, చేతివృత్తికి సంబంధించిన నైపుణ్యాలు పెంపొందించి, పిల్లలు విద్యతో పాటు వివిధ అంశాల్లో రాణించే విధంగా శిక్షణ ఇస్తారు. ఎంపిక చేసిన విద్యాసంస్థల హెచ్‌ఎంలు, గణిత ఉపాధ్యాయులు, పీఈటీలకు కృష్ణాజిల్లా కేతనకొండలోని శ్రీస్వామి నారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూలులో ఒక రోజు వర్క్‌షాపు నిర్వహించి అమలుపై శిక్షణ ఇచ్చారు. రోజూ రెండు పీరియడ్లు, 40 పని దినాల్లో కార్యక్రమం అమలు చేస్తారు. కాగా మొదటి విడతగా పైలెట్ ప్రాజెక్టుగా కృష్ణాజిల్లాలోని 13 పాఠశాలల్లో పాఠశాల విద్యాశాఖ ద్వారా ఎల్‌ఎల్‌ఎల్‌ను అమలు చేశారు.

16న శ్రీకాళహస్తీశ్వరుడి గిరి ప్రదక్షిణ

శ్రీకాళహస్తి, జనవరి 6: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడి గిరిప్రదక్షిణ ఈనెల 16న నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో భ్రమరాంబ తెలిపారు. జనవరి మాసంలో ఆలయంలో నిర్వహించనున్న ముఖ్య ఉత్సవాలపై ఆమె శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. 15వ తేదీ సోమవారం శూలం పల్లకి (ప్రదోషమూర్తుల గిరి ప్రదక్షిణ), 16 స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణ, అదే రోజు రాత్రి వైష్ణవ కోనేరులో ప్రసన్న వరదరాజస్వామి తెప్పోత్సవం, 17న తై అమావాస్య సందర్భంగా భరద్వాజతీర్థంలో ఉత్సవం, 24న రథసప్తమి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లు సూర్యప్రభ వాహనంపై ఊరేగింపు, 27న భీష్మఏకాదశిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను విజ్ఞానగిరి వరకు ఊరేగింపు. 31న వ్యాస పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లు, విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వర స్వామి, శూలం పల్లకిలకు స్వర్ణముఖి నదిలో పుష్కర స్నానాలు. అదే రోజు మధ్యాహ్నం పంచమూర్తుల ఉత్సవం, సాయంత్రం చంద్రగ్రహణం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ మూల విరాట్‌కు విశేష అభిషేకం ఉంటుంది. ఇక ఫిబ్రవరి 1వ తేదీన స్వామి, అమవార్లు, తొండమాను చక్రవర్తి దోపు ఉత్సవం నిర్వహించనున్నారు. కాగా, దేవస్థానం తరపున జనవరి 15, 16, 17వ తేదీల్లో అభిషేకాలు నిర్వహించనున్నారు. ఆ రోజుల్లో జరిగే అభిషేకాలకు భక్తులకు అనుమతి ఉండదని ఈవో పేర్కొన్నారు.

11న తిరుపతిలో జాబ్‌మేళా

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 6: తిరుపతి న్యూబాలాజీ కాలనీలోని ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 11వతేది జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఆర్.లోకనాథం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మేళాలో అపోలో సంస్థలో ఫార్మసిస్టు ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. ఇంటర్, డిగ్రీ, బీఫార్మసీ, ఫార్మా-డి, ఎంఫార్మ్ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. ఎంపికయ్యే వారికి నెలకు రూ.9 వేల నుంచి రూ.10,500 జీతం, ప్రోత్సాహకాలిచ్చి జిల్లాలో పనిచేసే అవకాశం కల్పిస్తామన్నారు. ఇతర వివరాలకు అభ్యర్థులు నెం.9505601887, 9676165850లను సంప్రదించాలన్నారు.

కుప్పం నియోజకవర్గ రోడ్లకు మహర్దశ

▸▸ రూ.76 కోట్ల బీటీ రోడ్ల పనులకు సీఎం శంకుస్థాపన ▸▸ నియోజవర్గంలో 50.25 కిలోమీటర్ల బీటీ రోడ్లు

చిత్తూరు సెంట్రల్, జనవరి 6: కుప్పం నియోజకవర్గ పరిధిలోని రోడ్లకు మహర్దశ కలగనుంది. ఈ మేరకు ఆరు ప్రధాన మార్గాలను రూ.76.40 కోట్లతో తారు రోడ్లుగా మార్చేందుకు ఆర్‌అండ్‌బీ యంత్రాంగం సిద్ధమైంది. ఈనెల9న కుప్పం పర్యటనలో రోడ్డు పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. దీంతో తమిళనాడు, కర్నాటక సరిహద్దుగా ఉన్న కుప్పానికి ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే ప్ర జలకు ఇక ప్రయాణం సాఫీగా జరగనుంది. ఈ మేరకు కుప్పం నియోజకవర్గంలోని అడవిబూదుగూరు నుంచి తమిళనాడు సరిహద్దు వరకు రూ.9 కోట్లతో 7 కి.మీ. తారురోడ్డు నిర్మించనున్నారు. కుప్పం నుంచి రామకుప్పం మీదుగా వీర్నమలను కలుపుతూ బల్లురోడ్డు వరకు 7 కి.మీ., ఇక పొగురుపల్లె నుంచి కుప్పిగానిపల్లె రోడ్డు వరకు 3.4 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ.11.6 కోట్లు ఖర్చు చేయనున్నారు. బాగులనత్తం రోడ్డు నుంచి వి.కోట వరకు 7 కిలోమీటర్లు, గుడుపల్లె నుంచి పెద్దగొల్లపల్లె మీదుగా బిసానత్తం వరకు 2.2 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.14.2 కోట్లు వ్యయం చేయనున్నారు.

బిసానత్తం నుంచి మల్లప్పకొండ వరకు రూ.30 కోట్లతో 16.65 కి.మీ. రోడ్డు వేయనున్నారు. కుప్పం నుంచి పెద్దపర్తికుంట వరకు రూ.4.6 కోట్లతో 2 కి.మీ. తారు రోడ్డు నిర్మాణం జరగనుంది. కుప్పం నుంచి కర్నాటక సరిహద్దు వరకు 5 కిలోమీటర్ల రోడ్డుకు రూ.7 కోట్లు ఖర్చు చేయనున్నారు.

ఆధునిక పరిశోధనలవైపు అడుగులేస్తాం

ఐఎస్ఏఎంపీ సదస్సులో ఐసర్ డైరెక్టర్ కేఎన్ గణేష్



సదస్సుకు హాజరైన ప్రతినిధులతో ఐసర్, ఐఐటీ డైరెక్టర్లు

తిరుపతి రూరల్, జనవరి 6: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)తో కలిసి ఆధునిక పరిశోధనలవైపు అడుగులేస్తామని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ గణేష్ పేర్కొన్నారు. తిరుపతి కరకంబాడి రోడ్డులో ఉన్న ఐసర్ వేదికగా శనివారం ఇండియన్ సొసైటీ ఆఫ్ అటామిక్ అండ్ మాలిక్యులర్ ఫిజిక్స్ (ఐఎస్ఏఎంపీ) ఆధ్వర్యంలో ఏడో టోపికల్ అటామిక్ అండ్ మాలిక్యులర్ ఫిజిక్స్ మూడ్రోజుల సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సదస్సును ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణతో కలిసి గణేష్ ప్రారంభించి, ప్రసంగించారు. పుణె ఐసర్ డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవంతో తిరుపతి ఐసర్‌ను దేశంలో ఉత్తమ స్థానానికి తీసుకెళతానన్నారు. ఐసర్, ఐఐటీ విద్యాసంస్థలు ఒకేచోట ఉండటం కలిసొచ్చే అంశమన్నారు. విద్యాసంస్థల్లోని వనరులను పరస్పరం పంచుకుంటూ పరిశోధనలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఏపీలో తిరుపతికి ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిద్దాలన్న సీఎం చంద్రబాబు లక్ష్యం నెరవేర్చే దిశగా ప్రయత్నిస్తున్నామన్నారు.విజన్ సాధించడానికి ఇలాంటి సదస్సులు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. యూజీ విద్య నుంచి విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానంపై మంచి పరిజ్ఞానంతో పాటు పరిశోధనా దృక్పథం పెంపొందేలా ఐసర్ కరిక్యులం రూపొందించామన్నారు. గత ఏడాది తిరుపతిలో జరిగిన ఇస్కా సదస్సుకు వచ్చిన నోబెల్ గ్రహీతలు ఐసర్‌ను సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులతో భేటీ అయ్యారని గుర్తుచేశారు. ఐఐటీ డైరెక్టర్ మాట్లాడుతూ తిరుపతిలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన ఐఐటీ, ఐసర్ విద్యాసంస్థలను రానున్న రోజుల్లో ఏర్పేడు వద్ద నిర్మిస్తున్న శాశ్వత క్యాంపస్‌లోకి తరలిస్తామన్నారు. 1981లో ఏర్పాటైన ఐఎస్ఏఎంపీ దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 21 రాష్ట్రాల్లో సదస్సులు నిర్వహించిందన్నారు. ఏడో టోపికల్ మాలిక్యులర్ ఫిజిక్స్ సదస్సు తిరుపతిలో నిర్వహించడం గొప్ప పరిణామమన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో ఐఐటీ, ఐసర్ విద్యాసంస్థలు ఉన్నతంగా ఉన్నాయన్నారు. భవిష్యత్తులో తిరుపతి ఐఐటీ,ఐసర్‌లను కూడా ఆస్థాయికి తీసుకెళ్ల డానికి కృషి చేస్తామన్నారు. అంతకుముందు ఐఐటీ, ఐసర్ ప్రొఫెసర్ పీసీ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ మూడ్రోజుల మాలిక్యులర్ ఫిజిక్స్ సదస్సులో 50 సెషన్స్ ఉంటాయన్నారు. 65 పోస్టర్లు ఆవిష్కరిస్తారన్నారు. కాగా, ఉదయం జరిగిన సెషన్‌లో ఆస్ట్రేలియా నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనటోలి కీఫెట్స్.. 'అటామిక్ అండ్ మాలిక్యులర్ ఫొటో అయనైజేషన్ రసాయనిక చర్యలపై' పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ముంబైకి చెందిన టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ప్రొఫెసర్ ఈ.కృష్ణకుమార్.. 'ఎలక్ట్రాన్ మాలిక్యులర్ రొజెనెన్స్‌పై' పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సదస్సుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 100 మంది ప్రతినిధులు, ఇతర దేశాల నుంచి 25 మంది ప్రతినిధులు హాజరయ్యారని ఐసర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ చమన్‌మెహ్తా తెలిపారు. ఆదివారం కూడా సదస్సు కొనసాగుతుందన్నారు.

త్యాగయ్యకు సుస్వర ఆరాధన

విద్వాంసుల ఘన నీరాజనం





ఎస్వీ నాదస్వర పాఠశాల అధ్యాపకుల కచేరి - ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకుల వాయిద్య గోష్ఠి

తిరుపతి (సాంస్కృతికం), జనవరి 6 : సద్గురు త్యాగరాజస్వామికి సంగీత విద్వాంసులు, విద్యార్థులు సుస్వర ఆరాధన చేశారు. పుష్యబహుళ పంచమి సందర్భంగా త్యాగయ్య 171వ ఆరాధనోత్సవం తిరుపతి మహతి మందిరంలో శనివారం వైభవంగా జరిగింది. టీటీడీ సౌజన్యంతో ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వర పాఠశాల లు సంయుక్తంగా త్యాగరాజస్వామికి ఘన నీరాజనం సమర్పించాయి.ఉదయం ఏడు గంటలకు సంగీత కళాశాలలో త్యాగయ్య విగ్రహానికి పంచామృతాభిషేకంతో జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి.అనంతరం సంగీత కళాశాల నుంచి మహతి మందిరం వరకు ఉంచవృత్తి సేవ నిర్వహించారు. ఈ సేవలో త్యాగయ్య వేషధారణలో అధ్యాపకుడు రవిసుబ్రహ్మణ్యం, ఆయన వెంట సంగీత అధ్యాపకులు, విద్వాంసులు, విద్యార్థులు త్యాగయ్య కృతులు గానం చేస్తూ విగ్రహాన్ని ఊరేగించారు.మహతి మందిరంలో సీతాలక్ష్మణ, హనుమ సమేత రామచంద్రమూర్తి ఉత్సవర్లకు అర్చన చేశారు. నాదస్వర పాఠశాల అధ్యాపకులు, విద్యార్థుల మంగళధ్వనితో సంగీతారాధన ప్రారంభమైంది. సంగీత కళాశాల అధ్యాపకులు, విద్వాంసులు ఉత్సవ సంప్రదాయ కీర్తనలను ఆలపించారు. ముగ్గురు వయోలిన్‌పై, ఇద్దరు మృదంగంపై ఒకరు ఘటంపై, ఇద్దరు శ్రుతితో సహకరించారు. సాయంత్రం 108 మంది కలిసి త్యాగరాజస్వామి ఉత్సవ సంప్రదాయ కీర్తనలను గానం చేశారు. వీణ, వేణువు, వయోలిన్, మృదంగం, ఘటం విద్వాంసులతో ఈ సమ్మేళనం జరిగింది. త్యాగయ్య పంచరత్న సేవ హృద్యంగా సాగింది.జగదానందకారక(నాట)తో ప్రారంభమైన ఈ సేవలో, గౌళలో 'దుడుకుగల'.., ఆరభిలో 'సాధించినే..', వరాళిలో.. 'కనకన రుచిరా..', శ్రీరాగంలో 'ఎందరో మహానుభావులు..' కృతులతో రక్తి కట్టించారు. కళాశాల హరికథా విభాగాధిపతి ఎంవీ సింహాచలశాస్త్రి గానం చేసిన 'త్యాగరాజ యోగ వైభవం' కథాగానంతో ఉత్సవం ముగిసింది. వయోలిన్‌పై జయరామ్, మృదంగంపై రఘురామ్ సహకరించారు. టీటీడీ ఆల్ ప్రాజెక్ట్స్ ప్రత్యేకాధికారి ముక్తేశ్వరరావు, విద్యాశాఖాధికారి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లలో తనిఖీలు



తిరుపతి (అటవీశాఖ)జనవరి6 : టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం శ్రీనివాసం ఎదురుగాగల హోటల్స్‌పై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. హోటల్ రిజిష్టర్‌లో ఉన్న పేర్లను పరిశీలించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. వారిగుర్తింపు కార్డులను ధృవీకరించుకున్నారు. అనుమానంగా వ్యక్తులు వచ్చినట్లైతే టాస్క్‌ఫోర్స్ పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని హోటల్ సిబ్బందికి చెప్పారు. తనిఖీలలో సీఐ మధుబాబు, ఎస్ఐ అశోక్‌కుమార్, హెచ్‌సీ నాగేంద్ర పాల్గొన్నారు.

తుడా మాస్టర్ ప్లాన్ ముసాయిదా ప్రచురణ



తుడా కార్యాలయంలో మాస్టర్‌ప్లాన్ ముసాయిదాను పరిశీలిస్తున్న ప్రజలు

తిరుపతి నగరం, జనవరి 6: మాస్టర్ ప్లాన్ 2018-35 ముసాయిదాను శనివారం ఉదయం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ప్రచురించింది. తిరుపతి, తిరుమల, శ్రీకాళహస్తి జోనల్ అభివృద్ధి ప్రణాళికలకు ఉద్దేశించిన బేసిక్ మ్యాప్‌లను కార్యాలయ ఆవరణలో బహిరంగంగా ప్రదర్శించింది. మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్‌ను శుక్రవారం సాయంత్రం తుడా యంత్రాంగం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ముసాయిదా ప్రణాళికలపై అభ్యంతరాలు, సలహాలు, సూచనలేమైనా ఉంటే.. వచ్చేనెల ఐదో తేదీలోపు రాతపూర్వకంగా తెలియజేయాల్సిందిగా తుడా ఉపాధ్యక్షుడు హరికిరణ్ పేర్కొన్నారు. ఇందుకోసం తుడా, తిరుపతి నగర పాలక సంస్థ, శ్రీకాళహస్తి, పుత్తూరు మున్సిపాల్టీ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశామన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తుడా.ఇన్ వెబ్‌సైట్‌లోనూ వివరాలను పెట్టినట్టు వివరించారు. కాగా, తుడా కార్యాలయంలోని మ్యాప్‌లను ప్రజలు పరిశీలించారు. అలాగే తుడా పరిధిలోని తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రామచంద్రాపురం, వడమాలపేట, నగరి, పుత్తూరు, రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి ప్రాంతాలవారూ ముసాయిదా ప్రణాళికను పరిశీలించడానికి ప్రత్యేక ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది.

సంక్షిప్తం

శ్రీవారి సేవలో..



తిరుమల, జనవరి 6: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం ఆధ్యాత్మిక ప్రవచనవేత్త ప్రేమపాండురంగ దర్శించుకున్నారు. ఈమెకు వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి లడ్డూప్రసాదాలు అందజేశారు.

నిందారోపణలు సహజం

- త్వరగా విముక్తిపొందటం అదృష్టంగా భావించాలి
- టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం



తిరుమల, జనవరి 6: నిందారోపణలు సహజమని, వీటినుంచి త్వరగా విముక్తి పొందటం అదృష్టంగా భావించాలని టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఎమ్మార్ వ్యవహారంలో సీబీఐ కేసును హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో కాలినడక తిరుమల వచ్చిన ఆయన శనివారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తనపై పడిన నిందను తొలగించి స్వామి రక్షించాడన్నారు. ఆ సమయంలో టీటీడీ ఉద్యోగులందరూ ధైర్యాన్ని ఇవ్వడమే కాకుండా కంటికి రెప్పలా ఉన్నారంటూ కృతజ్ఞతలు తెలిపారు. మానవ తప్పిదాల వల్లే ప్రకృతి వైపరీత్యాలు జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రకృతిని గౌరవించాలంటే మనిషి తనలోని అత్యాశలను దూరం చేసుకోవాలని సూచించారు. స్వామికి కొన్నేళ్లు ఈవోగా సేవచేసే భాగ్యం లభించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.

రేపటినుంచి శ్రీవారి మెట్లోత్సవం

తిరుపతి (సాంస్కృతికం), జనవరి 6: టీటీడీ సౌజన్యంతో దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యాన సోమవారం నుంచి 10వ తేది వరకు శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం జరగనుంది. తిరుపతిలోని గోవిందరాజస్వామి మూడో సత్రం (రైల్వేస్టేషన్ వెనుక) ప్రాంగణంలో సోమ, మంగళవారాల్లో ఉదయం 5 నుంచి 7 గంటల వరకు భజన మండళ్లచే సామూహిక ధ్యానం, భజనలు జరగనున్నాయి.అనంతరం 8.30 నుంచి 12 గంటల వరకు సంకీర్తనలు, 3 నుంచి 6 గంటలవరకు ధార్మిక సందేశాలు, హరిదాసుల ఉపదేశాలు ఉంటాయి. 8 గంటల వరకు సంగీత విభావరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కాగా, తొలిరోజైన సోమవారం సాయంత్రం 4 గంటలకు గోవిందరాజస్వామి ఆలయం నుంచి మూడో సత్రం వరకు శోభాయాత్ర జరగనుంది. 10వ తేది వేకువన 4.30 గంటలకు అలిపిరి పాదాల మండపం వద్ద అధికార ప్రముఖులు, భజన మండళ్ల సభ్యులు మెట్లకు పూజలు నిర్వహించి నడక మార్గంలో తిరుమల చేరుకుంటారు.


కాంతారావుని సన్మానిస్తున్న మోహన్‌బాబు


విద్యార్థుల నృత్యం


క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మోహన్‌బాబు

క్రీడల్లో అగ్రస్థానాన నిలుద్దాం

- విద్యార్థులకు మోహన్ బాబు పిలుపు
- శ్రీవిద్యానికేతన్‌లో ఘనంగా 25వ క్రీడా దినోత్సవం

చంద్రగిరి, జనవరి 5: 'ప్రపంచ దేశాలు క్రీడల్లో దూసుకెళ్తున్నాయి. మనదేశం మాత్రం క్రీడల్లో వెనుకబడి ఉంది. ఈ క్రమంలో మనమూ క్రీడలపై మక్కువ చూపి అగ్రస్థానంలో నిలుద్దాం' అని శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎం.మోహన్‌బాబు పిలుపునిచ్చారు. చంద్రగిరి మండలం ఎ.రంగంపేటలోని శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థలో శనివారం జరిగిన 25వ క్రీడా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి ముందుంటామన్నారు. క్రీడాభివృద్ధికి ఎంతైనా ఖర్చు చేయడానికి వెనుకాడనని స్పష్టంచేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులను గౌరవించాలన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్‌ఫోర్సు ఐజీ కాంతారావు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహదపడతాయన్నారు. శ్రీవిద్యానికేతన్‌లోని క్రీడా మైదానం, వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జాతీయజెండాను, క్రీడా జెండా ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడలతోపాటు నృత్య ప్రదర్శనలోనూ విద్యార్థులు అలరించారు. క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల ప్రత్యేకాధికారి గోపాలరావు, డైరెక్టర్ డీవీఎస్ భగవానులు, ప్రిన్సిపాల్ కృష్ణమాచారి, సీఏవో సుదర్శన్‌కుమార్, డైరెక్టర్ ఫైనాన్స్ బి.రవిశేఖర్, సీఏవో తులసీనాయుడు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



చిత్తూరు కల్చరల్, జనవరి 6: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం నగర నాగయ్య కళాక్షేత్రంలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు శాస్త్రీయ నృత్య పోటీలు, 6 నుంచి 7 గంట ల వరకు ఫోక్ డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. పోటాపోటీగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కాగా, సాంస్కృతిక ప్రదర్శనలు ఈనెల 11వతేది వరకు నిర్వహిస్తున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు.



తొలగించకముందు తొలగించిన తరువాత

ఛేదనంలోనూ వీడని బంధం

ఛేదనంలోనూ ఈ వేప, రావిచెట్ల బంధం వీడలేదు. కలికిరి మండలం మహల్ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారి పక్కన వేపచెట్టు కాండం, చివరలో రావిమొక్క మొలిచి పెద్దదై పైనుంచి భూమిలోకి వేర్లను చొప్పించింది. వేపచెట్టు కాండం మధ్యలో నుంచి కూడా భూమిలోకి రావిచెట్టు వేర్లు వెళ్లాయి.అయితే ఇటీవల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పెద్దదిగా ఉన్న వేపచెట్టును సగానికి పైగా తొలగించారు. మిగిలిన భాగం వేప, రావిచెట్టుకలిసి ఉండి చూపరులను ఆకర్షిస్తున్నాయి.

\- కలకడ

మదనపల్లె



వైభవంగా అయ్యప్పస్వామి పూజలు

వాల్మీకిపురం, జనవరి 6: కోనేటివీధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం హోమాలు, విశేషాలంకరణలో పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో స్వామివారిని అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. సాయంత్రం అంబలం పూజ నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

సంక్షిప్తం

పరిశ్రమల స్థాపనతోనే నిరుద్యోగ నిర్మూలన



విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న వైస్‌ప్రిన్సిపాల్ హంపమ్మ

కురబలకోట, జనవరి 6: పరిశ్రమల స్థాపనతోనే నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చని జిల్లా పరిశ్రమల శాఖాధికారి శంకర్ పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటర్‌ప్రినిన్షియల్ అవేర్‌నెస్ క్యాంప్ అనే అంశంపై విద్యార్థులకు మూడు రోజుల పాటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాణించాలన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలను స్థాపించాలన్నారు. అలాగే పరిశ్రమల స్థాపనకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ రుణాలను అందిస్తున్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని పరిశ్రమలు స్థాపించాలన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం



విరాళాలు అందజేస్తున్న దృశ్యం

బి.కొత్తకోట, జనవరి 6: బీరంగి గ్రామానికి చెందిన బాషా కుమారుడు వాజిల్(4) మూడు రోజుల క్రితం సాంబారు పాత్రలో పడి తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారిని బెంగళూరు ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబానికి ఆటోవర్కర్స్ యూనియన్ కార్మికులు రూ.15వేలు, మరో యువకుడు సల్మాన్ రూ.,5వేలు మొత్తం రూ.20వేలు నగదును బాధిత కుటుంబానికి అందజేశారు.

మాజీ సమితి సభ్యుడు వెంకటరమణ మృతి

వాల్మీకిపురం, జనవరి 6: స్థానిక కొత్తకోట వీధికి చెందిన మాజీ సమితి సభ్యుడు రాగ్యారి వెంకటరమణ(93) శుక్రవారం మృతి చెందాడు. గతకొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతున్న ఆయన మృతి చెందగా నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం సభ్యుడు తదితరులు సంతాపం తెలిపారు.



బి.కొత్తకోట మండలంలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న మండల స్పెషలాఫీసర్ రమేష్‌రెడ్డి



పెద్దతిప్పసముద్రం మండలం సదుం జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్



పాతమంచూరు జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

టీడీపీ పాలనలోనే అన్నివర్గాల కలల సాకారం

ఎమ్మెల్యే శంకర్

పెద్దతిప్పసముద్రం/వాల్మీకిపురం/ములకలచెరువు/పెద్దమండ్యం/గుర్రంకొండ /బి.కొత్తకోట/కురబలకోట, జనవరి 6: టీడీపీ పాలనలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలు, ప్రాంతాల కలలు సాకారమవుతాయని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. శనివారం టి.సదుంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దుల్హన్, సీఎంఆర్ఎఫ్, ఎన్టీఆర్ వైద్య సేవ, రెయిన్‌గన్‌లు, రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, విలేజ్ మాల్స్, పండుగ కానుకలు లాంటి పథకాలతో పాటు నదుల అనుసంధానంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయబోతున్నారన్నారు. నియోజకవర్గంలో 64చెరువులకు హంద్రీ-నీవా నీరు రాబోతోందని నియోజకవర్గ ప్రజలందరూ సీఎం చంద్రబాబుకు రుణపడి ఉండాలన్నారు. కేంద్ర మాజీ మంత్రి సాయి ప్రతాప్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం ముఖ్యమంత్రి పిలుపు మేరకు ప్రతి కుటుంబం స్పందించాలన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అన్న ప్రాసన, సీమంతం చేశారు. చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి, ప్రత్యేకాహ్వానితులు సిద్ధార్థ, జడ్పీటీసీ ఈశ్వర్, సర్పంచి లక్ష్మీ, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనాథరెడ్డి, సీడీపీవో సుజాత, స్పెషలాఫీసర్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం మండలం పాతమంచూరు గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సభలో పాల్గొన్న పీలేరు టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వృద్ధుల నుంచి బాలల వరకూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. కష్టకాలంలో నిరుపేదల కోసం సీఎం చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారని, పండుగ పర్వదినాల్లో పేదవాడి కోరిక తీరుస్తూ ఎన్నో కానుకలు అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో టీడీపీతో అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. అనంతరం ఆయన కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, సంక్రాంతి చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉదయం మండలంలోని మూరేవాండ్లపల్లెలో గ్రామసభ నిర్వహించి పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, మండల ప్రత్యేకాధికారి గన్నేనాయక్, తహసీల్దార్ ప్రమీల, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపీపీ వల్లిగట్ల వెంకటరమణ, సూపరింటెండెంట్ షబ్బీర్‌అహ్మద్, ఏవో మురళీ, డాక్టర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువు మండలం పెద్దపాళ్యంలో శనివారం జన్మభూమి-మా ఊరు గ్రామ సభ జరిగింది. సభలో జడ్పీటీసీ కువైట్ శంకర్, ఎంపీపీ అగ్రహారం ఆశాబీలు జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ అబ్దుల్‌కలాం, సర్పంచి ఊరగాయల ప్రమీల, ఎంపీటీసీ సునిత, నాయకులు రామచంద్ర, రామచంద్ర, గణేష్, నాగేంద్ర, ఎంపీడీవో రాజగోపాల్, తహసీల్దార్ అమరేంద్రబాబు, ఏపీఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం మండలం కలిచెర్ల గ్రామసభలో జన్మభూమి సభ జరిగింది. మండలంలోని కలిచెర్లలో సర్పంచి వెంకటశివయ్య, ఎన్నోపల్లె సర్పంచి నజీర్‌అహ్మద్‌ల అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. కలిచెర్ల గ్రామసభలో రైతులు ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదని ఫిర్యాదు చేశారు. ఎన్నోపల్లెలో తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరారు. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ లక్ష్మీపతి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్, మహేశ్వరిబాయి, ఎంపీడీఓ శ్రీధర్‌రావు, ఏవో సుమతి, మండల టీడీపీ అధ్యక్షుడు సిద్ధవరం ప్రసాద్, టీడీపీ ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండ మండలంలోని సంగసముద్రం, కండ్రిగ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా తహసీల్దార్ రవిచంద్రన్ మాట్లాడుతూ అర్హత గల ప్రతిఒక్కరూ పింఛన్లు, రేషన్‌కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ దివాకర్‌రెడ్డి, సర్పంచులు సుంకర లక్ష్మీదేవి, జరీనాబీ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, నాయకులు సుంకర శేఖర్, సాకే చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట మండలంలోని కోటావూరు, బండారువారిపల్లె, గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. సభలో రాష్ట్ర జన్మభూమి పరిశీలకులు ఖన్నారావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. పక్కా గృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు జయచంద్రారెడ్డి, స్పెషలాఫీసర్ రమేష్‌రెడ్డి, నాగరాజుల టీడీపీ రాష్ట్రకార్యదర్శి పర్వీన్‌తాజ్, మండల కన్వీనర్ నారాయణస్వామిరెడ్డి, ఎంఈవో రెడ్డిశేఖర్, ఎంఆర్‌వో బలరాముడు, ఎస్ఐ మల్లికార్జున, ఉపాధి ఏపీవో సుగుణ, ఏవో ప్రేమలత, వెలుగు ఏపీఎం హరినాథ, డాక్టర్ గంగాదేవి, ట్రాన్స్‌కో ఏఈ హరికుమార్, సూపరింటెండెంట్ థామస్‌రాజ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కురబలకోట మండలంలోని పిచ్చలవాండ్లపల్లె పంచాయతీలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భూమిరెడ్డి, జడ్పీటీసీ ధనలక్ష్మీ, వైస్‌ఎంపీపీ రజియాసుల్తాన, సింగిల్‌విండో చైర్మన్ బీవీ రెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు సురేంద్రయాదవ్, తహసీల్దార్ మంజులాదేవి, ఆర్ఐ గోపేష్కర్‌రెడ్డి, ఎంపీడీవో కృష్ణమ్మ, ఈవోఆర్డీ దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్నేహం కోసం..

- నేతకార్మికుడికి చెడిపోయిన రెండు కిడ్నీలు
- శస్త్రచికిత్స డబ్బు కోసం జోలెపట్టి విరాళాలు సేకరిస్తున్న మిత్రులు



కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహేశ్వర రెడ్డి

మదనపల్లె టౌన్, జనవరి 5: మగ్గం ఆడితే కాని డొక్కాడని చేనేత కార్మికుడికి రెండు కిడ్నీలు చెడిపోయాయి.. శస్త్రచికిత్సకు రూ.5లక్షల అవసరం.. దీంతో స్నేహితులు జోలె పట్టి భిక్షాటన చేసి విరాళాలు సేకరిస్తున్నారు. పట్టణంలోని చౌడేశ్వరి సర్కిల్‌కు చెందిన మహేశ్వర రెడ్డి మగ్గాల్లో కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆరునెలలుగా కిడ్నీల వ్యాధితో మహేశ్వరరెడ్డి అవస్థలు పడుతున్నాడు. ఇతడిని పరీక్షించిన వైద్యులు కిడ్నీ మార్పిడి తప్పకుండా చేయాలని అందుకు రూ.5లక్షల దాకా ఖర్చు అవుతుందని చెప్పారు. దీంతో రెక్కాడితే కాని డొక్కాడని మహేశ్వరరెడ్డి కష్టాలు తెలుసుకున్న స్నేహితులు ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకున్నారు. తమ ఆర్థికపరిస్థితి అంతంత మాత్రమే కావడంతో నీరుగట్టువారిపల్లెలో వైసీపీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, చికెన్ మల్లికార్జున, చంద్రశేఖర్, రవీంద్రరాయల్, ఉపేంద్ర, శివప్రసాద్‌రెడ్డి, మంజునాథ తదితరులు సహాయం చేయాలని ఇంటింటా తిరుగుతూ జోలెపట్టి విరాళాలు సేకరిస్తున్నారు.



విరాళాల కోసం తిరుగుతున్న మిత్రులు

అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం



బి.కొత్తకోట, జనవరి 6: మందకృష్ణమాదిగ అరెస్టుకు తెలంగాణ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్రబాబు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జ్యోతిబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో భవానీవెంకటేష్, చౌడప్ప, వెంకటప్ప, భాను, శీన, గంగరాజు, పెద్దోడు, బాబు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి

ఏర్పేడు - బుచ్చినాయుడుకండ్రిగ - వరదయ్యపాళెం - కేవీబీపురం - తొట్టంబేడు

విద్యార్థులు సేవాగుణాన్ని అలవరచుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న వరలక్ష్మి తదితరులు

తొట్టంబేడు, జనవరి 6:విద్యార్థులు సేవాగుణాన్ని అలవాటు చేసుకోవాలని తొట్టంబేడు సర్పంచ్ వరలక్ష్మి తెలిపారు.స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం ఆమె తొట్టంబేడు బాలికల జూనియర్ కళాశాల ఎన్ ఎస్ఎస్ విద్యార్థినులతో మాట్లాడారు. అనంతరం స్వచ్ఛభారత్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.కాగా, రామచంద్రాపురంలోని ప్రాథమిక పాఠశాల వద్ద శ్రీకాళహస్తిలోని విక్రమ్ కళాశాల ఎన్ ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం చేశారు.

సంక్షిప్తం

విద్యార్థులకు రాతపుస్తకాల వితరణ



పుస్తకాలు అందిస్తున్న దుర్గాప్రసాద్

తొట్టంబేడు, జనవరి 6: విరూపాక్షిపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం పిళ్లారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాతపుస్తకాలు, పలకలు వితరణగా అందించారు. కార్యక్రమంలో పిళ్ళారి ఫౌండేషన్ అధినేత దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు సంక్రాంతి సంబరాలు

ఏర్పేడు, జనవరి 6: మండలంలోని పాపానాయుడుపేట పొదుపు సంఘాల కార్యాలయంలో ఆదివారం ఉదయం నుంచి సంక్రాంతి సంబరాలను నిర్వహించనున్నట్లు రాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటరత్నం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పల్లెపాటలతో పాటు గొబ్బిళ్లు, గంగిరెద్దులు, కోలాటాలు తదితర సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రాస్ మహిళా సంఘ సభ్యులందరూ ఈ వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

ముక్కంటి సేవలో సినీ గాయకుడు కృష్ణ చైతన్య



శ్రీకాళహస్తి, జనవరి 6: శ్రీకాళహస్తీశ్వరుడిని శనివారం ప్రముఖ సినీ గాయకుడు కృష్ణచైతన్య దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతరావు

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 6: మహిళా సాధికారతతో సమాజాభివృద్ధి సాధ్యమని ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ హనుమంతరావు అన్నారు. పట్టణంలోని సంస్థ కార్యాలయంలో శనివారం బ్రాహ్మణ మహిళా సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన 15 బ్రాహ్మణ మహిళా సంఘాలకు రుణాలు అందజేశారు.

జగన్ పాదయాత్ర బూటకం : ఎమ్మెల్యే ఆదిత్య



గాజులపెళ్లూరు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిత్య

బుచ్చినాయుడుకండ్రిగ, జనవరి 6: నాలుగు రోజులు పాదయాత్ర చేసి... మూడు రోజులపాటు ఏసీ గదుల్లో ఉంటూ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలు చేయడంపై ఎమ్మెల్యే తలారి ఆదిత్య ఎద్దేవా చేశారు.మండలంలోని గాజులపెళ్లూరులో శనివారం జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలు చేయడం సీఎం చంద్రబాబును చూసి నేర్చుకోవాలన్నారు. గతంలో చంద్రబాబు 2,800 కిలోమీటర్లు నిరంతరంగా పాదయాత్ర చేసి ప్రజలు, రైతుల కష్టాలు చూసి ప్రస్తుతం వారికి అండగా నిలిచారని చెప్పారు. కాగా, వైసీపీ నేత జగన్ బూటకపు పాదయాత్రలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్న సరుకులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతం ఎమ్మెల్యే బీఎన్ కండ్రిగ మార్కెట్‌యార్డ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ రామాంజుల నాయుడుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి చంద్రశేఖర్‌వర్మ, ఉపాధ్యక్షుడు పురంధర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కాగా, కనమంబేడు, నీర్పాకోటలో జరిగిన గ్రామసభల్లో రాష్ట్ర మేదర కార్పొరేషన్ చైర్మన్ సుందరయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కన్నయ్య నాయుడు, తొట్టంబేడు మార్కెట్ కమిటీ చైర్మన్ రామాంజుల నాయుడు, టీడీపీ నేత సుధాకర నాయుడు, సర్పంచులు రమణయ్య, పద్మావతి, సుమతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'పరిహారం ఇవ్వకుంటే సీఎం సమావేశాన్ని అడ్డుకుంటాం'

వరదయ్యపాళెం, జనవరి 6: వరదయ్యపాళెం మండలంలోని చిన్నపాండూరు రెవెన్యూ పరిధిలో అపోలో పరిశ్రమకు భూములిచ్చిన నిర్వాసిత రైతులకు పరిహారం చెల్లించకుంటే 9వ తేదీన నిర్వహించనున్న సీఎం సమావేశాన్ని అడ్డుకుంటామని సత్యవేడు నియోజకవర్గ సీపీఎం కార్యదర్శి దాసరి జనార్ధన్ పేర్కొన్నారు. చిన్నపాండూరు రెవెన్యూలోని సర్వే నెంబర్ 44లో ప్రభుత్వం సేకరించిన 374 ఎకరాల్లో ఇప్పటి వరకు మొదటి, రెండో విడతులగా 270 ఎకరాలకు గాను 145 మంది లబ్ధిదారులకు అధికారులు భూ పరిహారం అందించారు. మిగిలిన వారికి పరిహారం ఇవ్వకుండానే అపోలో పరిశ్రమ నిర్మాణాలకు ఏర్పాట్లు చేయడం సబబు కాదని జనార్ధన్ అన్నారు. ఆమేరకు చిన్నపాండూరు పరిధిలో జరగనున్న సీఎం సమావేశ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తిరుపతి సబ్ కలెక్టర్ నిశాంత్‌కుమార్‌తో సీపీఎం నాయకులు శనివారం చర్చించారు. నిర్వాసిన రైతులకు తక్షణం పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.దీనిపై సబ్ కలెక్టర్ స్పందిస్తూ లబ్ధిదారుల వివరాలు తప్పులతడకగా ఉన్నందునే భూపరిహారం చెల్లింపును నిలిపివేశామన్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, అసలైన లబ్ధిదారులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ సీఎం సమావేశ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయన వెంట తహసీల్దారు నాగయ్య, పుత్తూరు డీఎస్పీ భవానీ శ్రీహర్ష, సీఐ నరసింహులు, ఆర్ అండ్ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సబ్‌కలెక్టర్‌తో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : టీడీపీ





సమావేశంలో మాట్లాడుతున్న రాధాపతినాయుడు - మావిళ్లపాడు సభలో పాల్గొన్న అధికారులు

ఏర్పేడు, జనవరి 6: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని మాజీ సీడీసీ చైర్మన్ ఏనుగుల రాధాపతి నాయుడు అన్నారు. శనివారం మండలంలోని ఎండీపుత్తూరు, మునగలపాళెం, చెల్లూరు, గుండ్లకండ్రిగ గ్రామాల్లో తహసీల్దారు శేషగిరిరావు, ఎంపీడీవో చిన్న రెడ్డెప్ప ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు.కార్యక్రమంలో రాధాపతినాయుడు తెల్లరేషన్ కార్డు దారులకు చంద్రన్న సంక్రాంతి సరుకులను, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఎండీ పుత్తూరు సభలో స్థానికులు మాట్లాడుతూ అధికారులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని ఆరోపించారు. మునగలపాళెంలో గత యేడాది ఏప్రిల్ 21న ఏర్పేడు రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఎడమకాలు పోగొట్టుకున్న దామోదరం తనకు ప్రభుత్వం పూర్తి పరిహారం ఇప్పించాలని కోరాడు. గృహ నిర్మాణ శాఖ ఏఈ వర్మ, ఏపీఎం గంగయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు పొన్నారావు, ఏవో సుహర్‌లత, నాయకులు బాలాజీ నాయుడు, గురవారెడ్డి, పిచ్చయ్య, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం, జనవరి 6: ఎంపీపీ జీవమ్మ ఆధ్వర్యంలో మండలంలోని అంబూరు, మావిళ్లపాడు, కళత్తూరు గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. సభలో గతంలో ఇచ్చిన వినతులనే ఇప్పటికీ పరిష్కరించలేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబూరులో సమావేశానికి ప్రజలు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ప్రత్యేకాధికారి శ్రీరామచంద్రమూర్తి, టీడీపీ నాయకులు పవన్‌కుమార్, చలపతి నాయుడు, శ్రీనివాసుల నాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్

కేవీబీపురం, జనవరి 6: మీ సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్ సభకు హాజరైన ప్రజలకు తెలిపారు. శనివారం మండలంలోని పెరిందేశం, ఆదవరం, కళత్తూరు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెరిందేశంలో అర్హులైన వారికి కార్పొరేషన్ రుణాలు ఇవ్వలేదని స్థానికులు వాగ్వాదానికి దిగారు. దీంతో కొంత గందరగోళం నెలకొంది. ఎస్ఐ పరశురాముడు జోక్యంతో వివాదం సద్దుమణిగింది. ఆదవరం, కళత్తూరులో రేషన్ కార్డులు,సీసీరోడ్లు, పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని ప్రజలు ప్రజా ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు. మొత్తం మీద శనివారం గ్రామ సభల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులకు కాస్త చేదు అనుభవం ఎదురైంది. కార్యక్రమాల్లో ఎంపీడీవో సీతారామయ్య, తహసీల్దారు ప్రకాష్‌బాబు, పలుశాఖల అధికారులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మునస్వామి యాదవ్, వైస్ ఎంపీపీ కిరణ్‌యాదవ్, జడ్పీటీసీ వాణి,టీడీపీ నాయకులు డీవీ కృష్ణయ్య, మణి సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం జరగనివ్వం



సమావేశంలో మాట్లాడుతున్న గురవయ్య నాయుడు

తొట్టంబేడు, జనవరి 6: తాటిపర్తి పంచాయతీలోని రైతులకు అన్యాయం జరగనివ్వబోమని శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ గురవయ్య నాయుడు అన్నారు. శనివారం ఆయన మండలంలోని బసవయ్యపాళెం,తాటిపర్తి, పెద్దకన్నలి పంచాయతీల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. తాటిపర్తి సభలో రైతులు మాట్లాడుతూ కజారియా కర్మాగారానికి ప్రభుత్వం తీసుకున్న తమ భూములకు ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని వాపోయారు. సమస్య తప్పక పరిష్కరిస్తామని గురవయ్య నాయుడు బాధిత రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. పెద్దకన్నలి గ్రామసభలో గ్రామకంఠం, ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంపీపీ పోలమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు మురళీ నాయుడు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే పురోగతి సాధ్యం

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 6: నైపుణ్యంతోనే పురోగతి సాధ్యమని స్కిల్ డెవలప్‌మెంట్ కో-ఆర్డినేటర్ స్వరూప అన్నారు. పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఉద్యోగ మేళా నిర్వహించారు. మేళాలో ప్రతిభ చూపిన వారిని గ్రీన్ టెక్ పరిశ్రమలో ఉద్యోగాలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ శ్రీరాములు,ప్లేస్‌మెంట్ అధికారులు రేవతి, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి లోకనాథం, గ్రీన్ టెక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

శ్రీకాళహస్తి అర్బన్ , జనవరి 6: క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు. శనివారం వారు పట్టణ శివారులోని చెన్నై రోడ్డులో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వ్యాయామం ఆవశ్యకతను వివరించారు.



ర్యాలీలో పాల్గొన్న శ్రీచైతన్య అధ్యాపకులు, విద్యార్థులు

రోగులకు నాణ్యమైన ఆహారాన్ని వడ్డించాలి

మదనపల్లె రూరల్, జనవరి 6: ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు నాణ్యమైన ఆహారాన్ని వడ్డించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పోతుల విజయ్‌కుమార్ సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆహారాన్ని శనివారం ఆయన పరిశీలించి రుచి చూశారు. పాచిపోయిన కూరలు, సద్దెన్నం పెట్టకూడదన్నారు. రోజువారీ ఆహారాన్ని అదే మొత్తంలో, అన్నిరకాల ఐటమ్స్‌తో పంపిణీ చేయాలన్నారు.





మదనపల్లెలో జరిగిన జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దొరబాబు



మదనపల్లె పట్టణంలో మంజూరు పత్రాలను అందజేస్తున్న టీడీపీ నేత బొమ్మనచెరువు శ్రీరాములు తదితరులు



నిమ్మనపల్లె మండలంలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు రమేష్, నరేష్‌కుమార్ రెడ్డి

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

▸▸ఎమ్మెల్సీ దొరబాబు

మదనపల్లె రూరల్/నిమ్మనపల్లె జనవరి 6: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ దొరబాబు పేర్కొన్నారు. ఐదోవిడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 19, 20, 21వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్లు మంజూరు చేయిస్తున్నామన్నారు. లేనివారి నుంచి అర్జీలు స్వీకరించి వెంటనే మంజూరు చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. ప్రజలంతా టీడీపీని ఆదరించి మరోమారు గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, మార్పూరి సుధాకర్‌నాయుడు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాటకొండ గుర్రప్ప నాయుడు, టౌన్ బ్యాంకు ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, సాకే కృష్ణమూర్తి, ఎస్.ఏ. రియాజ్, దేవళంవీధి బావాజీ, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ భవానీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

▸▸అదేవిధంగా మదనపల్లె మండలంలో వలసపల్లె, అంకిశెట్టి పల్లె పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఉదయం వలసపల్లెలో జరిగిన సభలో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపించారు. పలుమార్లు అర్జీలు ఇచ్చినా..ఇంత వరకు అర్హులెవరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు మంజూరు కాలేదని నిలదీశారు. పథకాలకు అర్హులైన వారు మళ్లీ అధికారులకు అర్జీలు అందజేశారు. కాగా అధికారులు కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు, గ్రూపులకు వడ్డీలేని రుణాలు, ఉపకార వేతనాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. మధ్యాహ్నం అంకిశెట్టి పల్లెలో జరిగిన గ్రామసభలో ప్రభుత్వ పథకాల మంజూరులో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని జనాలు వాపోయారు.పలువురు సమస్యలపై అర్జీలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గంగారపు రామ్‌దాస్‌చౌదరి, బొమ్మనచెరువు శ్రీరాములు, బోడిపాటి శ్రీనివాస్, గంగారపు గౌతమ్, సర్పంచులు తిరుమలప్ప, శరత్ రెడ్డి, ఎంపీటీసీ రవి చంద్ర, మండలపార్టీ అధ్యక్షుడు వై.దొరస్వామినాయుడు, జంగాల శివరామ్, శేఖర్, తహసీల్దార్ రంగస్వామి, ఎంపీడీవో లక్ష్మీపతి, సీడీపీవో యల్లమ్మ, ఎంఈవో ప్రభాకర్‌రెడ్డి, ఏపీఎం సుబ్రహ్మణ్యం, డాక్టర్ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

▸▸ నిమ్మనపల్లె మండలంలో కొండయ్యగారిపల్లె, బండ్లపై గ్రామ పంచాయతీల్లో సర్పంచులు రేష్మాబీ, పద్మావతమ్మల అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. లబ్ధిదారులకు ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి రేషన్ కార్డులుపింఛన్లు అందజేశారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని టీడీపీ నేతలు ప్రకటిచారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుజాత, ఎంపీడీవో గంగయ్య, ఇన్‌ఛార్జి తహసీల్దార్ లలితమ్మ, నాయకులు మల్లికార్జున, మహ్మద్‌రఫీ, ఆర్‌జే వెంకటేష్, యూత్ అధ్యక్షులు విజయ్‌కుమార్, శ్రీనివాసులు, చెంగ్రాయుడు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఖాతాదారులే దేవుళ్లు



సీనియర్ ఖాతాదారుడికి సన్మానం

మదనపల్లె టౌన్, జనవరి 6: ఖాతాదారులే స్టేట్‌బ్యాంకు ఇండియాకు దేవుళ్లు అని ఎస్బీఐ చీఫ్ మేనేజర్ రామచంద్రమూర్తి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్బీఐ మెయిన్ బ్రాంచి 60వ వార్షికోత్సవం సందర్భంగా సీనియర్ ఖాతాదారులను, రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ 1958లో ప్రారంభమైన మదనపల్లె మెయిన్‌బ్రాంచి 60 ఏళ్లలో లక్షలాది మంది ఖాతాదారులకు సేవలందిస్తోందన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ రమేష్‌బాబు, ఎస్బీఐ స్టాఫ్ అసోసియేషన్ చిత్తూరు డివిజన్ కార్యదర్శి విరూపాక్షరాజు, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి మంగపతి, భాస్కర్, బాలాజి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

12న రెడ్ల సంఘం ఆధ్వర్యంలో

ముగ్గుల పోటీలు

మదనపల్లె క్రైం, జనవరి 6: మదనపల్లె రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదిన ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ ప్రధాన కార్యదర్శి కంభం నాగభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. బెంగళూరురోడ్డులోని రెడ్డి సంఘం కార్యాలయ ఆవరణలో ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు బహుమతులు అందజేస్తామ న్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని కోరారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



ఎమ్మార్పీఎస్ నేతల బైకు ర్యాలీ

మదనపల్లె టౌన్, జనవరి 6: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్ర బాబు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో భారతి మాదిగ సంస్మరణ సభలో పాల్గొన్న నరేంద్రను తెలంగాణ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 20 రోజుల జైలు అనంతరం నరేంద్ర శనివారం బెయిల్‌పై విడుదలయ్యారు. స్థానిక అమ్మచెరువుమిట్ట వద్ద నరేంద్రకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. బైక్‌ర్యాలీగా ఊరేగింపు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. నరేంద్ర మాట్లాడుతూ కేసీఆర్ పాలనకు అంతిమ ఘడియలు దాపురించాయని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు వెంకటస్వామి, సుధాకర్, వాసు, మనోహర్, ప్రసాద్, రాజా, వడ్డెర సంఘం నాయకులు రెడ్డిశేఖర్, ఎస్టీ నాయకులు వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న టీడీపీ నేతలు

మదనపల్లె రూరల్, జనవరి 6: వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు శనివారం టీడీపీ మీడియా రాష్ట్ర అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు, సీనియర్ నాయకులు గంగారపు రామ్‌దాస్‌చౌదరిలు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 54మంది రోగులకు సీఎం సహాయనిధి నుంచి మొత్తం రూ.18లక్షలు రుణం మంజూరు చేశారన్నారు. సీఎం పేదలపక్షపాత న్నారు. ఈ కార్యక్రమంలో ప లువురు టీడీపీ నా య కులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	:	మరణశాసనం
ఎంఎస్ఆర్	:	సారథి
సిద్ధార్థ	:	హల్లో
మినీసిద్ధార్థ	:	అడ్వెంచర్
శ్రీకృష్ణ	:	2 కంట్రీస్
సాయిచిత్ర	:	ఒక్క క్షణం
రవి	:	ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
సునిల్	:	జ్యూమాంజీ వెల్‌కమ్ టు జంగిల్

చదువుల పుట్టినిల్లు మదనపల్లె

▸▸ ఉపరాష్ట్రపతి కుమార్తె దీపావెంకట్

మదనపల్లె టౌన్, జనవరి 6: ఉన్నత చదువులకు మదనపల్లె పుట్టినిల్లని ఉపరాష్ట్రపతి వెంకటయ్యానాయుడు కుమార్తె దీపా వెంకట్ పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ ఆదర్శ గురుకుల (జీఎంఆర్) పాలిటెక్నిక్‌లో జరిగిన కార్యక్రమంలో దీపా వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్ అండ్ గేమ్స్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన జీఎంఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులను ఆమె అభినందించారు. ప్రశాంత వాతావరణంలో వుండే మదనపల్లె పరిసర ప్రాంతాలకు చదువులకు నీడగా ఉంటోందన్నారు. రిషివ్యాలి, బీటీ కళాశాల, జీఎంఆర్ పాలిటెక్నిక్, జవహర్ నవోదయ విద్యాలయ తదితర విద్యా సంస్థలు సేవలందిస్తున్నాయన్నారు. ఆమెను బీజేపీ నేత చల్లపల్లె నరసింహారెడ్డి, జీఎంఆర్ ప్రిన్సిపాల్ ఆంజినేయులు, వశిష్టస్కూల్ యజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీడీ నాగస్వరూప్, లైబ్రేరియన్ జనార్ధన్‌రెడ్డి, సూపరింటెండెంట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



జీఎంఆర్ విద్యార్థులను అభినందిస్తున్న ఉపరాష్ట్రపతి కుమార్తె దీపావెంకట్

'జన్మభూమి'లో వచ్చే ప్రతి సమస్య పరిష్కరిస్తాం

శ్రీకాళహస్తి రూరల్, జనవరి 6: జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రతి సమస్య పరిష్కరిస్తామని టీడీపీ మండల అధ్యక్షుడు కామేష్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని ముచ్చివోలు, ఎర్రగుడిపాడు, ఉడమలపాడు, మంగళపురి గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ చెంగయ్య, వైస్ ఎంపీపీ దొరైరాజ్‌రెడ్డి, తహసీల్దారు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో మహ్మద్‌రఫీ, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలకు నిరసనల సెగ

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 6: శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో శనివారం పలు వార్డుల్లో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో పలువురు నిరసనలు వ్యక్తం చేశారు. బాబుఅగ్రహారం పాఠశాలలో జరిగిన 17వ వార్డు సభలో వైసీపీ ఫ్లోర్‌లీడర్ మిద్దెల హరి పార్టీ కార్యకర్తలతో కలిసి వివిధ సమస్యలపై అధికారులను నిలదీశారు. ముఖ్యంగా ఉప ప్రణాళికలో ఎస్టీ నిధుల వివరాలపై పట్టుబట్టారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ వార్డుల్లో ఎన్టీఆర్ సుజల స్రవంతిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 14వ ఆర్థిక సంఘం నిధులు ఏమాయ్యాయో తెలపాలన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ వైసీపీ కావడంతో ఆయన లేకుండానే అభివృద్ధి పనులు ఎందుకు ప్రారంభించారని ప్రశ్నించారు.దీనిపై ఇన్ ఛార్జి చైర్మన్ పార్థసారథి మాట్లాడుతూ పట్టణంలో పది వార్డులు ఎస్సీ, ఎస్టీలు ఉంటే కేవలం ఒకటి రెండు వార్డుల వద్ద ఉపప్రణాళిక నిధులపై రాద్ధాంతం చేయడం సమంజసం కాదన్నారు.అభివృద్ధి కాంట్రాక్టు పనుల్లో భాగస్వాములుగా ఉండి కూడా ఇలా నిందలు వేయడం వైసీపీ నేతలకు తగదన్నారు. రాజీవ్‌నగర్‌లో 7వేల ఇళ్ల పట్టాలు మంజూరు చేసుకుని,ప్రజలకు కేవలం 2 వేలు మాత్రమే అందజేశారన్నారు. మిగిలిన 5వేల పట్టాలను అమ్ముకున్నారని పార్థసారథి విమర్శించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కాగా, కైలాసగిరికాలనీలో జరిగిన 21వ వార్డు సభలో కూడా స్థానికులు జన్మభూమి వల్ల తమ ప్రాంతానికి ఎలాంటి ప్రయోజనం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు పరిధిలో రోడ్లు, కల్వర్టులు, తాగునీరు సమస్య తీవ్రంగా ఉందన్నారు. వచ్చే జన్మభూమిలోగా సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు వేగవంతంగా పరిష్కరిస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు.

కాగా, ఎన్టీఆర్ నగర్ వద్ద జరిగిన 20వ వార్డు సభలో కూడా గతంలో ఇచ్చిన అర్జీలు పరిష్కారం కాలేదని స్థానికులు అధికారులకు మొరపెట్టుకున్నారు.



సభలో పార్థసారథి, హరి వాగ్వాదం

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

శ్రీకాళహస్తి, జనవరి 6: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక మహిళా డిగ్రీ కళాశాల ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ శ్రీరాములు తెలిపారు. శనివారం ఆయన విద్యార్థులతో కలిసి పట్టణంలో జన్మభూమి - మా ఊరులో భాగంగా గ్రామాలు,సౌకర్యాలు అన్న అంశంపై ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అభివృద్ధి జరిగితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలో జన్మభూమిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు గ్రామీణ మౌలిక సదుపాయాలు అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ పీవోలు నాగయ్య, బాబూరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులు తదితరులు

నేడు 3కే రన్

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 6: శ్రీకాళహస్తి పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం నుంచి 'అందరికీ ఇళ్లు' పథకంకింద గృహ నిర్మాణాలు చేపడుతున్న శివనాథపురం వరకు ఆదివారం ఉదయం 6.30 గంటలకు 3కే రన్ నిర్వహించనున్నట్లు కమిషనరు రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పట్టణ ప్రజలందరూ ఈ రన్ లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

చంద్రన్న కానుకల పంపిణీ

శ్రీకాళహస్తి, జనవరి 6: పట్టణంలోని 28వ వార్డులో టీడీపీ నాయకులు శనివారం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు టీడీపీ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌గౌడ్, మల్లికార్జున్ గౌడ్, ఆర్ముగం,గోపాల్‌యాదవ్, మురళి, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

కొండమిట్టలో చోరీ

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 6: శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్ట ప్రాంతంలో శనివారం వేకువజామున చోరీ జరిగింది. శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ సత్యనారాయణ కథనం మేరకు...కొండమిట్టకు చెందిన దాదా సాహెబ్ కువైట్‌లో పనిచేస్తూ ఇటీవలే ఇంటికి వచ్చాడు. అదేవిధంగా ఆయన కుమారుడు కూడా కువైట్ నుంచి వచ్చాడు. శనివారం రాత్రి వారు కొండమిట్టలోని ఇంటికి తాళాలు వేసి సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లారు. ఉదయం ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్టు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగలు రూ.3 వేల నగదు, 40 గ్రాముల బంగారు, రెండు పాస్ పోర్టులు చోరీ చేసినట్టు బాధితులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'నవరత్నాలు' పోస్టర్ల ఆవిష్కరణ

శ్రీకాళహస్తి రూరల్, జనవరి 6: వైసీపీ మానిఫెస్టో నవరత్నాలకు సంబంధించిన పోస్టర్లను పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి శనివారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి త్వరలో శ్రీకాళహస్తికి రానున్న నేపథ్యంలో పోస్టర్ల విడుదల చేస్తున్నామన్నారు.

ప్రజల సంతృప్తే లక్ష్యం : టీడీపీ



సమావేశంలో మాట్లాడుతున్న సిపాయి సుబ్రహ్మణ్యం

శ్రీకాళహస్తి అర్బన్ , జనవరి 6: ప్రజా సంతృప్తే లక్ష్యంగా టీడీపీ పనిచేస్తోందని పలువురు టీడీపీ నేతలు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం 17వ వార్డు సభ శనివారం బాబుఅగ్రహారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ సభలో కౌన్సిలర్ రంగయ్య స్థానిక సమస్యలను ప్రస్తావించారు. అనంతరం శ్రీకాళహస్తి పురపాలక సంఘం ఇన్ ఛార్జి చైర్మన్ పార్థసారథి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం 18వ వార్డు సభ స్థానిక వైష్ణవ కోనేరు సమీపంలో నిర్వహించారు. సభకు ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. కాగా, 21వ వార్డు సభ కైలాసగిరికాలనీలో, చివరగా 20వ వార్డు సభ ఎన్టీఆర్ నగర్‌లో జరిగింది.ఈ కార్యక్రమాల్లో పురపాలక సంఘ కమిషనరు రమేష్‌బాబు, శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్ , శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ గురవయ్య నాయుడు, కౌన్సిలర్లు నివేదిత, విజయలక్ష్మి, నాగేశ్వరరావు, సుప్రజ, గురునాగరాజు, దుర్గాప్రసాద్, టీడీపీ నాయకులు పి.రామచంద్ర, సి.ఉష, పీఎం చంద్ర, సంపత్ , రేణుకమ్మ, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 6: టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని శ్రీకాళహస్తి పురపాలక సంఘ ఇన్ ఛార్జి చైర్మన్ పార్థసారథి అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని 1వ వార్డు కాగితాల హరిజనవాడలో డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. ఎస్సీ ఉపప్రణాళిక నిధులతో ఈ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. టీడీపీ నాయకులు పులి రామచంద్ర, శ్రీనివాసులు రెడ్డి, పురపాలక సంఘ అధికారి ఏకనాథ్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పార్థసారథి

పాడి రైతులకు సంక్రాంతి కానుక

శ్రీకాళహస్తి అర్బన్ , జనవరి 6: పాడి రైతులకు సంక్రాంతి కానుకగా భారీ నగదు పంపిణీ చేయనున్నట్లు శ్రీకాళహస్తి పాల సరఫరా సంఘం అధ్యక్షుడు మునిరాజా నాయుడు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని కో-ఆపరేటివ్ పాలసరఫరా సంఘం కార్యాలయంలో రైతులు, పాలసరఫరా సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల దాణా ధరలు పెరిగినందున రైతులకు అండగా ఉండాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో గత ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు పాడి రైతులు సరఫరా చేసిన 25,18,466.30 లీటర్లకు ఒక్కొక్క లీటరుకు అదనంగా రూ.1.50 చొప్పున రూ. 37,77,699.45 సంక్రాంతి కానుకగా పంపిణీ చేస్తామన్నారు. తమ సంఘం చరిత్రలో ఇంత భారీ మొత్తం పంపిణీ చేయడం ఇదే మొదటి సారన్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, గురుస్వామి, సుబ్రహ్మణ్యం, మహాలక్ష్మి, శోభ, పార్థసారథిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

తాగుబోతుల అడ్డాగా బీవీపురం పంచాయతీ భవనం : గ్రామస్తుల ఆగ్రహం



పంచాయతీ ఆవరణలో పేరుకుపోయిన మద్యం సీసాలు, వ్యర్థాలు

శ్రీకాళహస్తి రూరల్, జనవరి 6: మండలంలోని బీవీపురం పంచాయతీ భవన ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోంది. పంచాయతీ భవనం ప్రాంగణం అంతా మద్యం సీసాలు,ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి పోయింది.గత ఏడాదిలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించినపుడు ఈ భవన ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం ఏడాదికాలంగా అధికారులు ఎవరూ ఇటువైపు రాలేదు. అయితే ఈ నెల 7న ఈ పంచాయతీ భవనంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరగనుంది. దీంతో మద్యం సీసాలు తొలగించి శుభ్రం చేసేందుకు గ్రామ తలారి కూలీలతో కలిసి పంచాయతీ భవన ప్రాంగణం వద్దకు రాగా,వారిని గ్రామస్థులు అడ్డుకున్నారు. ఏడాది కాలంగా పంచాయతీ భవన ప్రాంగణాన్ని పట్టించుకోకుండా వదిలేయడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని మండిపడ్డారు. ఆదివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి వచ్చే అధికారులు అందరూ పంచాయతీ భవన ప్రాంగణ దుస్థితిని చూసైనా సమస్య పరిష్కరిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్థానికులంతా కలిసి పంచాయతీ భవనం ప్రహరీ గేట్లకు తాళం వేశారు. ఇదేనా స్వచ్ఛ భారత్ అంటూ బోర్డు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆదివారం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సిఉంది.

పీలేరు

పీలేరు - కలికిరి - కలకడ - కేవీపల్లె
పులిచెర్ల - చిన్నగొట్టిగల్లు - ఎర్రావారిపాళెం

ప్రభుత్వ పాఠశాలలు బహుళ ప్రమాణాల నిలయాలు

పీలేరు, జనవరి 6: ప్రభుత్వ పాఠశాలలు బహుళ ప్రమాణాల నిలయాలని ఎంఈవో రెడ్డిబాషా అన్నారు. శనివారం పీలేరు మెయిన్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చిరంజీవి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. హెచ్ఎం చెంగల్రాయుడు మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రవేశపెట్టడం జరిగిందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. సమావేశంలో పాఠశాల స్థలదాత జొన్నగడ్ల నటరాజ, ఎస్ఎంసీ కమిటీ ఉపాధ్యక్షుడు రెడ్డిరామాచారి, సభ్యులు సులోచన, స్వరూప, సీఆర్పీ మురళీధర్‌రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

నెల్లుట్లవారిపల్లె పాఠశాలలో ఆనంద లహరి

భాకరాపేట, జనవరి 6: ఆనంద లహరి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రత్యేక విద్యను అందించడం జరుగుతుందని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండలం నెల్లుట్లవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో ఆనంద లహరిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బోధనా పరిశీలనతో పాటు ట్యాబ్‌ల ద్వారా రిషివ్యాలీ విధానంలో బోధన జరుగుతుందన్నారు. దీంతో కృత్యాధార బోధనతో పాటు సాంకేతికను విద్యార్థులకు పరిచయమవుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటరత్నం, సర్పంచు రెడ్డెమ్మ, ఉపాధ్యాయులు రాజమ్మ, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

భాకరాపేట, జనవరి 6: ప్రజలు చట్టాలపై అవగాహనప కలిగి ఉండాలని పీలేరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మి అన్నారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండలం దేవకొండలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ తగాదాలు, ప్రామిసరీ నోట్లు వంటివి లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలన్నారు. పేదలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఐ గోపి, కోదండరామ్, రవికుమార్, కోమల, సర్పంచు ఈశ్వరయ్య, కార్యదర్శి ఉమారాణి, ఎంపీటీసీ దేవి తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

కలికిరి, జనవరి 6: కలికిరి పట్టణంలోని కొత్తపేట వీధిలో జూదమాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు కలికిరి ఎస్ఐ పురుషోత్తం రెడ్డి తెలిపారు. ఏఎన్ఆర్ కాలనీకి చెందిన ఖాదర్‌వల్లీ, రెడ్డెప్పరెడ్డి, తిరుపతికి చెందిన రవితేజ, కొత్తపేటకు చెందిన ఫయాజుల్లా, ఇనయతుల్లా, టీబీ రోడ్డు షేక్ సద్దాం కొత్తపేట వీధిలో శనివారం తెల్లవారుజామున పేకాట ఆడుతుండగా అరెస్టు చేసి వారి నుంచి రూ.19,280 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల స్వచ్ఛభారత్

కలికిరి, జనవరి 6: కలికిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్‌వలంటీర్లు శనివారం పొట్టేకులవారి పల్లెలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. రామాలయం, అంగన్‌వాడీ కేంద్రం, రక్షిత నీటి సరఫరా ప్రాంతాలను శుభ్రపరిచారు. కో ఆర్డినేటర్ సుధాకర్, ప్రిన్సిపాల్ రెడ్డెప్ప పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు





పీలేరు మండలం తలపులలో ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు - పులిచెర్ల మండలం దేవళంపేట గ్రామసభలో మాట్లాడుతున్న రామనాథంనాయుడు - కలకడ మండలం దిగువపాళెంలో మాట్లాడుతున్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు/కల్లూరు/భాకరాపేట/కలికిరి/కలకడ, జనవరి 6: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాల ప్రదాత అని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటపల్లె బాబురెడ్డి అన్నారు. శనివారం పీలేరు మండలం తలపులలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఉపకార వేతనాలు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా నగదును పంపిణీ చేశారు. గ్రామసభలో సర్పంచు రజియాబేగం, జడ్పీటీసీ మల్లెల రెడ్డిబాషా, టీడీపీ మండల అధ్యక్షుడు కేశవర్ధన్, ఎంపీటీసీ విజయకుమారి, ఎంపీడీవో వసుంధర, తహసీల్దార్ మునిప్రకాశం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, ఏపీఎం తిరుమల మధుసూదన్, ఏవో కరుణాకర్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, మస్తాన్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. ⏩ పులిచెర్ల మండలం దేవళంపేట, కమ్మపల్లె, రెడ్డివారిపల్లె పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. టీడీపీ నాయకుడు రామనాథంనాయుడు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రత్యేకాధికారి రాజశేఖర్, తహసీల్దార్ లక్ష్మీనరసయ్య, ఎంపీడీవో సౌభాగ్యం, ఎంఈవో సిద్దరామయ్య, అధికారులు హరిప్రసాద్, శాంతి, దీపక్, ప్రసాద్, ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణస్వామినాయుడు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు వెంకటరమణ, నాయకులు ధనుంజయ నాయుడు, మురళినాయుడు, గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు. ⏩ చిన్నగొట్టిగల్లు మండలం నెల్లుట్లవారిపల్లెలో సర్పంచు రెడ్డెమ్మ, టి.చట్టేవారిపాళెంలో సర్పంచు ఉష అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. జడ్పీటీసీ శోభామోహన్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ మునిలక్ష్మి, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ప్రత్యేకాధికారి జ్యోతిరాములు, ఏవో సంజీవరెడ్డి, ఎంపీటీసీ స్వరూప, కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌అహ్మద్, ఎంఈవో సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు. ⏩ కలికిరి మండలం పల్లవోలు పంచాయతీలో సర్పంచు షాబుద్దీన్ అధ్యక్షతన గ్రామసభకు వహించారు. ఎంపీపీ నాగభూషణరెడ్డి, జడ్పీటీసీ మాలతి, ఎంపీటీసీ రెడ్డెప్ప, ఎంపీడీవో ఇందిరమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ తదిత రులు పాల్గొన్నారు. సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, స్కాలర్ షిప్పులు పంపిణీ చేశారు. ⏩ కలకడ మండలం ఎనుగొండపాళెం పంచాయతీ దిగువపాళెంలో సర్పంచు నాగమల్లమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ పరిధిలో ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు వితరణగా అందజేసిన ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లను నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అందజేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి గోపిచంద్, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, సమన్వయకర్త మల్లారపు రవిప్రకాష్ నాయుడు, ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతినాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర నాయుడు, సీనియర్ నాయకుడు కృపాకరరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల వెంకటరమణనాయుడు, ప్రత్యేక ఆహ్వానితుడు కాంతారావు, ప్రత్యేకాధికారి సుభాషిణి, ఎంపీడీవో ధనలక్ష్మి, డీటీ నిర్మల, నాయకులు శేఖర్‌నాయుడు, కుమార్ నాయుడు, కేశవులు నాయుడు, బసినాయుడు, జ్ఞానశేఖర్, వెంకటమల్లప్పనాయుడు పాల్గొన్నారు.

దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థుల ఎంపిక




సైన్సుఫేర్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

భాకరాపేట/పీలేరు, జనవరి 6: దక్షిణభారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు చిన్నగొట్టిగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం నాగరత్నమ్మ తెలిపారు. పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థినులు ఎం.సాత్విక, జి.నాగసుధ నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో వాతావరణంలో 'కార్బన్ డైఆక్సైడ్‌ను జీరో శాతానికి తీసుకురావచ్చు' అనే ప్రయోగాన్ని ప్రదర్శించారని, దీన్ని జనవరి 7వ తేదీ హైదరాబాద్‌లో జరిగే దక్షిణభారత స్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. సైన్స్ గైడ్ కిరణ్మయిని, విద్యార్థులను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ⏩ పీలేరు జడ్పీ మెయిన్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వడ్లమూడి భవ్యశ్రీ దక్షిణభారత స్థాయి సైన్సుఫేర్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం రామచంద్ర తెలిపారు. సైన్సుఫేర్‌కు ఎంపికైన విద్యార్థినికి హెచ్ఎం రామచంద్ర, ఉపాధ్యాయులు దేవేంద్రరెడ్డి, కళ్యాణి, ప్యారూఖాన్, సరోజ, రమేష్ అభినందించి నగదు బహుమతులు వితరణగా అందజేశారు.

పలకరింపులు.. పతాకావిష్కరణలు!



బీడీకార్మికులతో మాట్లాడుతున్న జగన్

కల్లూరు, జనవరి 6: పులిచెర్ల మండలంలో శనివారం జరిగిన వైఎస్ జగన్ ప్రజా సంకల్పయాత్ర పలకరింపులు.. జెండా ఆవిష్కరణలతో సాగింది. ఉదయం సదుం మండలం శ్రీనివాసపురంలో పాదయాత్ర ప్రారంభించిన జగన్ మతుకువారిపల్లె, పాతపేట, కల్లూరులో వైసీపీ జెండాను ఆవిష్కరించారు. చల్లావారిపల్లెలో వైసీపీ నాయకుడు సదాశివరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీనివాసపురంలో పాడి రైతులు, చిట్టారెడ్డిపేట వద్ద బీడీ కార్మికులను పలుకరించి వారి సమస్యలను అడిగి తెలుసున్నారు. పాలకు గిట్టుబాటు ధర కల్పించి రూ.4సబ్సిడీ అందజేస్తామని, బీడీ కార్మికులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దారి పొడవున జగన్‌కు ఘన స్వాగతం లభించింది. కార్యక్రమంలో సర్పంచులు వెంకటరమణ, ఉషారాణి, ఎర్రమ్మ, ఎంపీటీసీ సభ్యుడు నటరాజ, బీసీ నాయకులు వెంకటరమణ, నాయకులు గిరిధర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శివ, రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గులు, పతంగుల పోటీలు



పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

పీలేరు/కలకడ, జనవరి 6: పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో ఎంపికైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు. ⏩ కలకడ ఆదర్శ పాఠశాలలో శనివారం జన్మభూమి -మాఊరు సంబరాల్లో భాగంగా ప్రిన్సిపాల్ బాలాజీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనంలో ముస్కాన్ జహాన్, నవిత, రామాంజులు, ముగ్గుల పోటీల్లో హదియాబీ, దివ్యశ్రీ, రెడ్డిసుదీప్తి, గాలిపటాల పోటీల్లో రామాంజులు, ఈశ్వరనాయుడు, గ్రీటింగ్‌కార్డు తయారీలో హదియాబీ, సాయినగర్, వ్యాసరచన పోటీల్లో సతీష్, చేతన్‌సాగర్‌లు ప్రతిభ కనబరచగా వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు కవిత, వెంకటసుబ్బయ్య, పోలేశ్వరరావు, ఉషారాణి, లావణ్య, పద్మావతి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.



సీజ్ చేసిన లారీలు

నాలుగు కంకర లారీలు సీజ్

సత్యవేడు, జనవరి 6: బిల్లులు సక్రమంగా లేకుండా అధిక లోడుతో తిరుగుతున్న నాలుగు కంకర లారీలను పుత్తూరు ఎంవీఐ దామోదరనాయుడు సీజ్ చేశారు. శనివారం పట్టణంలో ఆయన తనిఖీలు నిర్వహిస్తుండగా క్రషర్ నుంచి నాలుగు కంకర లారీలు అధిక లోడ్లతో అక్రమంగా తిరుగుతున్నాయని గుర్తించి లారీలను స్వాధీనం చేసుకున్నారు. వాటికి 50వేల రూపాయలకుపైగా జరిమానా విధించారు. స్వాధీనం చేసుకున్న లారీలను ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఉంచినట్టు ఆయన తెలిపారు.

పేదల సంక్షేమానికే పెద్దపీట : ముద్దుకృష్ణమ

నగరి, జనవరి 6: అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు తెలిపారు. శనివారం నగరి మున్సిపాలిటీ 12వ వార్డు ఏకాంబరకుప్పంలో జరిగిన జన్మభూమిలో ఆయన పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా, రైతులకు రుణ మాఫీ, ఎన్టీఆర్ గృహాలు తదితరాల అమలు జరుగుతున్నాయని వీటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పాకారాజ, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మైఖేల్‌రాజ్, వార్డు కౌన్సిలర్ జ్యోతి, జన్మభూమి కమిటీ సభ్యులు భాస్కర్, గుణశేఖర్, లత, రమేష్, పొన్నుస్వామి, బాబురెడ్డి, బాబు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



ఏకాంబరకుప్పం జన్మభూమిలో చిన్నారులతో ముద్దుకృష్ణమ

ప్రజల వద్దకు పాలన

పుత్తూరు: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం కోస మే జన్మభూమి అని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు తెలిపారు. శనివారం పుత్తూరు మున్సిపాలిటీ 12,13 వార్డుల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఏ సీఎం చేపట్టని విధంగా మన రాష్ట్రంలో చంద్రబాబు వినూత్న రీతిలో జన్మభూమి కార్యక్రమం చేపట్టి ప్రజల వద్దకే అధికార యంత్రాంగాన్ని పంపించి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యుగంధర్, వైస్‌చైర్మన్ రత్నంభాస్కర్, జేబీ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, జ్యోతి, రవీంద్ర, జడ్పీటీసీ జయప్రకాష్, కో-ఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, హరి, కౌన్సిలర్లు ప్రసాద్‌నాయుడు, పుష్పలత, పట్టణ పార్టీ అధ్యక్షుడు గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టు శివ, టీడీపీ నేతలు మాధవనాయుడు, కమిషనర్ శ్రీహరిబాబు, తహసీల్దార్ వెంకటేశ్వరులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి - జేడీ

శ్రీరంగరాజపురం, జనవరి 6: పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని పశుసంవర్ధక శాఖ జేడీ వెంకట్రావు అన్నారు. శనివారం ఎస్‌ఆర్‌పురం మండలం చిల్లమాకులపల్లి గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే జేడీ వెంకట్రావు పశువులకు పిడుదుల నివారణ మందులు ఆయన పిచికారి చేశారు. ఎంపీడీవో ఉమావాణి, పశు వైద్యాధికారి అనిజ, సర్పంచ్ నారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మండల స్థాయి కబడ్డీ పోటీలు

నగరి, జనవరి 6: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం నగరి పీసీఎన్ హైస్కూలులో కబడ్డీ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఎంపీడీవో సుశీలాదేవి, ఎంఈవో శ్రీదేవి, హెచ్ఎం ముత్యాలయ్య, మణి, కేశవులు, వేలు, ప్రకాష్, మణి, రాజేశ్వరి, స్వప్న, చంద్రమ్మ పాల్గొన్నారు.

జన్మభూమి - మా ఊరుకు విశేష స్పందన

విజయపురం, జనవరి 6: మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి- మా ఊరు గ్రామసభలకు విశేష స్పందన లభిస్తోంది. శనివారం మండలంలోని కళియంబాకం, బూచివానత్తంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజేశ్వరమ్మ మాట్లాడుతూ గ్రామసభను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళియంబాకంలో చెరువుకు వస్తున్న వరవ కాలువను పూడ్చి ఆక్రమణకు గురిచేశారని దీనివలన వర్షపు నీరు పంటపొలాలపై పోతున్నదని రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానం ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బూచివానత్తంలో వల్లకాటికి దారిలేక ఇబ్బంది పడుతున్నామని అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని కోరారు. నాలుగు సంవత్సరాల పాటు రేషన్‌కార్డు కోసం దరకాస్తు చేసుకుంటున్నామని కార్డు వచ్చిన దాఖలు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డు అందేలా చూస్తానని తహసీల్దార్ వెంకటరమణ హామీ ఇచ్చారు. కట్టుకున్న మరుగుదొడ్డికి బిల్లు రాలేదని పిర్యాదు చేశారు. అనంతరం సామూహిక సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు నారపరాజు, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యదర్శి చుక్కా ధనుంజయయాదవ్, ప్రత్యేకాధికారి ధామోదర్‌నాయుడు, ఎంపీడీవో బాలగణేష్, వైద్యాధికారిణి వాసంతి, వ్యవసాయాధికారి పుష్పావతి, పశువైద్యాధికారి జానకి, మండల ఏఈలు చంద్రబాబు(ట్రాన్స్‌కో), గణేష్‌రావ్(హౌసింగ్), అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కళావతి, ఎంపీటీసీ కాంతమ్మ, సర్పంచ్‌లు విశ్వనాథ్, రేవతి, మండల టీడీపీ అధ్యక్షుడు దశరథరాజు, కార్యదర్శి నాగభూషణం యాదవ్, కోఆప్టెడ్ మెంబరు ఏయుమలై, టీడీపీ నాయకులు అరుణాచలంరెడ్డి, గుణశేఖర్ రెడ్డి, రోశినాయుడు, బాబు, గోవర్ధనంనాయుడు, పరంధామనాయుడు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులకు దీటుగా తపాలా సేవలు అందించాలి

పుత్తూరు, జనవరి 6: బ్యాంకులకు దీటుగా ఖాతాదారులకు తపాలాశాఖలో కూడా సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందిస్తున్నట్టు ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం పుత్తూరు పట్టణం ఏఎంసీ కల్యాణ మండపంలో జరిగిన డివిజన్ స్థాయి పోస్టుమాస్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలానుగుణంగా తపాలాశాఖలో కూడా సాంకేతిక పరిజ్ఞానంతో ఖాతాదారులకు సేవలందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే తపాలా కార్యాలయం ఆన్‌లైన్ పద్ధతిని ప్రవేశపెట్టి తద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇకపై గ్రామీణ తపాలా కార్యాలయంలో ఆన్‌లైన్ పద్ధతిని ప్రవేశపెట్టి ఖాతాదారులకు సేవలందించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే బ్రాంచి పోస్టుమాస్టర్లకు కేంద్ర ప్రభుత్వం 7వ వేతన సవరణ చూసేందుకు కమిటీని వేసిందన్నారు. అనంతరం పుత్తూరు డివిజన్ పరిధిలో ఆర్థికంగా బిజినెస్ చేసిన ఉద్యోగులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కర్నూల్ పీఎంజీ శ్రీలత, తిరుపతి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కుమార్, పుత్తూరు బీపీవో మణికంఠన్, పుత్తూరు డివిజన్ పరిధిలోని తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

ముడిపల్లి, మేళపట్టులలో జన్మభూమి

నగరి, జనవరి 6: నగరి మండలంలోని ముడిపల్లి, మేళపట్టులలో శనివారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఎంపీపీ మీర, జడ్పీటీసీ వెంకటరత్నం, తహసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో సుశీలాదేవి, సర్పంచ్‌లు ఆనందమ్మ, మధునాయుడు, హౌసింగ్ డీఈ సాంబశివరావు, వెంకటేష్ పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి సరైన వేదిక జన్మభూమి

సత్యవేడు, జనవరి 6: సమగ్రాభివృద్ధికి సరైన వేదిక జన్మభూమి అని నియోజకవర్గం పార్టు-1 ప్రత్యేకాధికారి విజయకుమార్ పేర్కొన్నారు. శనివారం జన్మభూమి కార్యక్రమాలు జడేరి, అల్లప్పగుంట, ఏఎంపురం గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి సమగ్రాభివృద్ధి సాధించేందుకే జన్మభూమిని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అల్లప్పగుంట, జడేరి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులు, కార్మికుల అవస్థలు తీర్చాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ సుందరరామిరెడ్డి, ఎంపీపీ మస్తాన్, మండల ప్రత్యేకాధికారి విజయభాస్కర్, ఎంపీడీవో జ్ఞానేశ్వర్, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ మలేష్‌యాదవ్, సర్పంచ్‌లు సుగుణ, గోవిందమ్మ, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

నేడు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నారాయణవనం, జనవరి 6: నగరి ప్రాజెక్టు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నేడు నిర్వహించనున్నట్టు నగరి ప్రాజెక్టు ఐసీడీఎస్ అధికారి శారద తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే మహిళలు 18 సంవత్సరాల వయసు నుంచి 35 లోపు ఉండాలన్నారు. ఇందులో సాంకేతిక నైపుణ్యతతో కూడిన ముగ్గులు మాత్రమే వేయాలని, రంగులు, ముగ్గుపిండి వారే తెచ్చుకోవాలన్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ఫొటో తెచ్చుకోవాలన్నారు. ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందిస్తారన్నారు. ఉదయం 7 గంటల నుంచి 10 వరకు జరుగుతుందన్నారు.

పేదలకు వరం చంద్రన్న సంక్రాంతి కానుక

పుత్తూరు, జనవరి 6: ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో పండుగలు జరుపుకోవాలని ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తుందని మున్సిపల్ చైర్మన్ యుగంధర్ తెలిపారు. శనివారం 21వ వార్డు బెస్తవీధిలో లబ్ధిదారులకు ఆయన చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రత్నంభాస్కర్, కౌన్సిలర్లు వెంకటేష్, కో-ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆనందలహరి ప్రారంభం



రిబ్బన్ కట్ చేసి ఆనందలహరిని ప్రారంభిస్తున్న ఎంపీపీ, మాజీ ఎంపీపీ

నారాయణవనం, జనవరి 6: రిషి వ్యాలీ మల్టీలెవెల్, మల్టీగ్రేడ్ దృక్కోణం తరహా విద్యా విధానమైన ఆనందలహరి కార్యక్రమాన్ని మండలంలోని కళింమిట్ట, తుంబూరు గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భక్తవత్సలం రిబ్బన్ కట్ చేసి, మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటర్ విద్యను అందిస్తే విద్యార్థులు ఎదిగే కొద్ది వారి జ్ఞానం సాంకేతికంగా పెరిగి ఉన్నత ఆలోచనలు వస్తాయన్నారు.

పేదల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం

నిండ్ర, జనవరి 6: పేదల అభ్యున్నతే టీడీపీ ధ్యేయంగా పని చేస్తుందని ఎంపీపీ వసంతమ్మ అన్నారు. శనివారం మండలంలోని అత్తూరు, కేఆర్ పాళెం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు లోకేష్, సంపూర్ణమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం సరైన వేదిక అని ఆమె అన్నారు. సీఎం రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని విభాగాల్లో చేస్తున్న కృషిని వివరించారు.

టీడీపీ నేతకు నివాళి



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ ముద్దు కృష్ణమ నాయుడు

నగరి, జనవరి 6: నగరి మండలం తడుకుపేట మాజీ సర్పంచ్ టీడీపీ నాయకుడు ఎన్. రామచంద్రనాయుడు మృతికి పలువురు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం రాత్రి రామచంద్రనాయుడు గుండెపోటుతో మృతి చెందారు. శనివారం ఆయనకు తడుకుపేట పంచాయతీ ఎస్‌వీపురంలో అంత్యక్రియలు జరిగాయి. ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు, మాజీమంత్రి చెంగారెడ్డి, జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు గంధమనేని రమేష్ చంద్రప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ శాంతి, మాజీ చైర్మన్ కేజే కుమార్, తదితర ప్రముఖులు, పలువురు టీడీపీ, ఇతర పార్టీల నాయకులు, కార్మికులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

సత్యవేడు, జనవరి 6: సివిల్ కోర్టు ఆవరణంలో న్యాయమూర్తి ఆదినారాయణ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిచారు. ఈ సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. డీకేటీ భూముల క్రయ విక్రయాలు జరపడం చట్టపరంగా నేరమన్నారు. మద్యం మత్తులో వాహనం నడిపితే శిక్ష తప్పదన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు వెంకటేశ్వరుల యాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లోకేష్, పార్థిబన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



శ్రీరంగరాజపురం, జనవరి 6: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ విజయకుమార్, జిల్లా టీడీపీ కార్యదర్శి గంధమనేని జయశంకర్‌నాయుడు అన్నారు. శనివారం ఎస్‌ఆర్ పురం మండలం ఉడమలకుర్తి, చిల్లమాకులపల్లి, వెంకటాపురం, పిళ్లారికుప్పం పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. పీవీ పురం గ్రామానికి చెందిన వళ్లెమ్మకు ఇల్లు ఇవ్వాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసనకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి వెంకట్రావు, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరులు టీడీపీ జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి జయశంకర్‌నాయుడు, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు గుండయ్య, సమన్వయ కమిటీ సభ్యుడు సురేష్‌వర్మ, చంద్రారెడ్డి, తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో ఉమావాణి, వైద్యాధికారి హారతి పాల్గొన్నారు.

పుంగనూరు

ప్రభుత్వ భూముల ఆక్రమణపై చర్యలు తీసుకోండి

చౌడేపల్లె, జనవరి 6: ప్రభుత్వ భూముల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు నాయకుడు యమలా సుదర్శనం శనివారం డిప్యూటీ తహసీల్దార్ వెంకటరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆమినిగుంట పంచాయతీ సింగిరిగుంట సమీపంలోని పులికోన వంక వద్ద ఉన్న సుమారు 20 ఎకరాల గుట్టను అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకున్నాడని అన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమణదారుల నుంచి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు మనోహర్, మోహన, శివకుమార్, సుబ్రహ్మణ్యం, అశోక్, హరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి: దొరబాబు





చౌడేపల్లె మండలం దిగువపల్లె పంచాయతీ జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజనరసింహులు - పుంగనూరులో పాల్గొన్న టీడీపీ ఇనX చార్జి వెంకటరమణరాజు, శ్రీనాథరెడ్డి - సోమల మండలం నెల్లిమంద గ్రామసభలో సంక్రాంతి కానుకలను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

చౌడేపల్లె/పుంగనూరు రూరల్/సోమల/సదుం, జనవరి 6: పేదలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ దొరబాబు పిలుపునిచ్చారు. శనివారం చౌడేపల్లె మండలం దిగువపల్లెలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయినుంచి ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు సీఎం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వెంకటరమణరాజు మాట్లాడుతూ ఇంటింటికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు సీఎం ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనాథరెడ్డి, నోడల్ అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో శంకరయ్య, తహసీల్దార్ భాగ్యలత, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ▸▸ పుంగనూరు మండలం చదళ్ల, మంగళం పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో టీడీపీ ఇనX చార్జి వెంకటరమణరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు, తహసీల్దార్ మాధవరాజు, ఆర్ డబ్ల్యూఎస్ డీఈ అబ్దుల్‌ఖాదర్, ఏడీఏ శివకుమార్‌రాజు, సీఐ సాయినాథ్, సర్పంచX చంద్రారెడ్డి, ఎంపీటీసీలు కేశవరెడ్డి, వెంకటస్వామి, టీడీపీ నాయకులు నాగరాజయాదవ్, వెంకటరెడ్డి, రత్నమ్మ, వైసీపీ నాయకులు శంకర్‌రెడ్డి, ఏపీఎం హరికృష్ణారెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పుంగనూరు మున్సిపాలిటీలోని 9, 10, 11 వార్డుల్లో జరిగిన సభల్లో శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు నడవాలంటే చంద్రబాబును ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కమిషనర్ వర్మ మాట్లాడుతూ పట్టణాన్ని స్వచ్ఛ పుంగనూరుగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీకాంతX, ప్రకాశX, మంజుల, టీడీపీ నాయకులు ఖలీల్, సుబ్బరాయప్ప, మదుసూదనX రాయల్, నదీం, చంద్ర, శ్రీనివాసులు, ఆదినారాయణ, రామయ్య, రవూఫ్, నూరుల అహ్మద్, మున్సిపల్ అధికారులు, మహిళాసంఘసభ్యులు పాల్గొన్నారు. ▸▸ సోమల మండలం నెల్లిమంద గ్రామసభలో జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు యధుశేఖర్‌నాయుడు మాట్లాడుతూ అర్హులైన ప్రతినిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి నరసింహాచారి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీపీ కళావతమ్మ, వైస్‌ఎంపీపీ ఉమాపతి, సర్పంచ్‌లు హరిప్రసాద్, శ్రీనివాసులనాయుడు, ఎంపీటీసీలు వల్లిసాహేబ్, రమేశ్, సతీశ్‌నాయుడు, జయచంద్ర, రమేశ్‌నాయడు తదితరులు పాల్గొన్నారు. ▸▸ సదుం మండలం యర్రాతివారిపల్లె గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్ ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేంద్రబాబు, తహసీల్దార్ హనుమానాయక్, అన్ని శాఖల అధికారులు, జన్మభూమి సభ్యులు పాల్గొన్నారు.

దక్షిణ భారత సైనX ్ఫేర్‌కు సోమల విద్యార్థి



మంత్రి నారాయణ నుంచి బహుమతి అందుకుంటున్న విద్యార్థి యోగేశX

సోమల, జనవరి 6: తెలంగాణ రాష్ట్ర సికింద్రాబాద్‌లో ఈనెల 7నుంచి 11వ తేదీ వరకు జరగనున్న దక్షిణభారత స్థాయి సైనXస్ఫేర్‌కు సోమల హైస్కూల్ విద్యార్థి యోగేశX ఎంపికైనట్లు హెచX ఎం డీవీ.రమణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 2 నుంచి 5వరకు నెల్లూరు సెయింట్‌జానXస హైస్కూల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైనXస ఎగ్జిబిషనX లో యోగేశX ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయి సైనXస్ఫేర్‌కు ఎంపికైనట్లు తెలిపారు. యోగేశX ప్రదర్శనకు ఉత్తమ బహుమతి లభించడంతో మున్సిపల్ శాఖమంత్రి నారాయణ అభినందించి విద్యార్థికి బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థి యోగేశX ను, పాఠశాల సైనXస గైడ్ వెంకట్రమణారెడ్డిలను ఉపాధ్యాయులు అభినందించారు.

రసాభాసగా మాలేనత్తం గ్రామసభ

రామసముద్రం, జనవరి 6: మండలంలోని మాలేనత్తం జన్మభూమి గ్రామసభ రసాభాసగా జరిగింది. వైసీపీ నాయకులు, టీడీపీ నాయకుల మధ్య వాగ్వావాదం చోటుచేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. శనివారం అరికెల, మాలేనత్తంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. మాలేనత్తం గ్రామసభలో మదనపల్లె టీడీపీ నాయకుడు బొమ్మనచెరువు శ్రీరాములు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రతిపక్షనేత ప్రస్తావన తెచ్చారు. అందుకు వైసీపీ నాయకులు కొండూరు కృష్ణారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామసభలో రాజకీయాలొద్దు.. ప్రభుత్వ పథకాల గురించి మాట్లాలని సూచించారు. శ్రీరాములు మాట్లాడుతూ ముందు నువ్వు బయటపో.. అని సంభోదించగా ఒక్కసారిగా సభ వేడెక్కింది. మా ఊరి గ్రామసభకు వచ్చి మమ్మల్నే బయటకు పొమ్మంటారా అంటూ వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్రిక్తత నెలకొనడంతో టీడీపీ నాయకులు ఆందోళనకారులకు సర్దిచెప్పేయత్నం చేశారు. ఇంతలో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. తహసీల్దారు, ఎంపీడీవో, టీడీపీ నాయకుల సూచన మేరకు శ్రీరాములు గ్రామసభ నుంచి నిష్క్రమించారు.

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం



బోడిపాటివారిపల్లెలో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల, జనవరి 6: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం బోడిపాటివారిపల్లెలో సర్పంచు రవికుమార్‌నాయుడు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించరు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దద్దాలవారిపల్లె -బోడిపాటివారిపల్లెకు, ఎర్రావారిపాళెం రోడ్డు నుంచి కేఎన్ కురవపల్లెకు తారు రోడ్లు మంజూరయ్యాయన్నారు. డీపీవో ప్రభాకరరావు మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి మండలంలోని అన్ని పంచాయతీల్లో ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రవీంద్రబాబు, తహసీల్దార్ వెంకటకృష్ణుడు, ఎంపీడీవో ఉమాలక్ష్మి, ఇంజనీర్లు జీవీ రమణ, జ్యోతిప్రసాద్, మధుసూదన్, వైద్యాధికారులు తబ్రీజ్‌బాషా, రాజ, లింగేశ్వర్, సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి రోటరీక్లబ్ చేయూత



మాట్లాడుతున్న రోటరీక్లబ్ అధ్యక్షుడు వెంకటనారాయణ

సోమల, జనవరి 6: గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి రోటరీక్లబ్ చేయూతనిస్తోందని సౌత్‌జోన్ అధ్యక్షుడు వెంకటనారాయణ తెలిపారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో రోటరీక్లబ్ ఆర్థిక సాయంతో నిర్మించిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మరుగుదొడ్లు లేని 10 కళాశాలను ఎంపిక చేసి రూ.4.30 లక్షలతో నిర్మాణం చేపట్టామన్నారు. చదువుకునేందుకు ఆర్థిక స్థోమతలేని విద్యార్థులను ఎంపిక చేసి క్లబ్ చేయూతనిస్తుందన్నారు. కార్యక్రమంలో బెంగళూరు రోటరీక్లబ్ కార్యదర్శి రాజేంద్రరాయ్, బాలచంద్ర, డాక్టర్ ప్రభాకర్, రాజారెడ్డి, ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి, అధ్యాపకులు దుర్గారావ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

నేడు చౌడేపల్లెలో కంటి వైద్యశిబిరం

చౌడేపల్లె, జనవరి 6: స్థానిక జడ్పీ హైస్కూల్‌లో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు చౌడేపల్లె పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు గిరినాథ్‌ప్రకాశX తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా బెంగళూరు శంకర్ కంటి ఆస్పత్రి వారి సహకారంతో ప్రతి ఏటా మండల ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

5కె రన్‌ను విజయవంతం చేయండి

పుంగనూరు, జనవరి 6: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం పుంగనూరులో నిర్వహించే 5కె రన్‌ను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 7 గంటలకు స్థానిక ఎన్ఎస్‌పేటలోని బసవరాజ ప్రభుత్వ బాలుర కళాశాల నుంచి 5కె రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మహిళాసంఘసభ్యులు, విద్యార్థులు, మున్సిపల్ అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె, జనవరి 6: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన చౌడేపల్లెలో ఆదివారం ఉదయం 10 గంటలకు 5కే రన్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు ఎంపీడీవో శంకరయ్య శనివారం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని విద్యార్థులు, యువతీ, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'మందకృష్ణమాదిగ అరెస్టు తగదు'

రొంపిచెర్ల, జనవరి 6: ఎస్సీ వర్గీకరణ కోసం శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అరెస్టు పట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఓబులేష్ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల్లోని 59 ఉపకులాలకు సమన్యాయం చేయాలని నిరాహార దీక్ష చేయడం జరిగిందన్నారు. మందకృష్ణమాదిగ దీక్షను భంగం చేస్తూ అరెస్టు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో ఎస్వీ రమణ, శ్రీరాములు, రమణ, సిద్దయ్య, చిట్టిబాబు, రాంబాబు, చిన్న ఓబులేశు, శరత్‌బాబు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	2 కంట్రీస్
తాజ్‌మహల్	ఎంసీఏ
గోకుల్	హలో
ఎంఎస్ఆర్	మెంటల్ మదిలో

సురేష్‌వర్మ సేవలు అభినందనీయం

శ్రీరంగరాజపురం, జనవరి 6: మదర్‌చారిటబుల్ గ్లోబల్ ట్రస్టు అధినేత సురేష్‌వర్మ సేవలు అభినందనీయమని మండల ప్రత్యే కాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఉమావాణి అన్నారు. ఉడమల కుర్తి పంచాయతీలోని పీవీపురం, ఎన్ఎన్ కండ్రిగ, తుంగమిట్ట గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు ట్రస్టు ద్వారా టీవీలు ఉచితంగా అందిస్తామని సురేష్ తెలిపారు. మండల ప్రత్యేకాధి కారి, ఎంపీడీవోలు సురేష్‌వర్మను అభినందించారు.



పేదల ఉద్ధరణకే ఈ ప్రభుత్వం : జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి

వెదురుకుప్పం, జనవరి 6: పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జడ్పీ చైర్‌పర్సన్ ఎస్.గీర్వాణి చెప్పారు. శనివారం వెదురుకుప్పం మండలంలో బొమ్మయ్యపల్లె, తిరుమలయ్యపల్లెల్లో 5వ విడత జన్మభూమి- మా ఊరు గ్రామసభలు సర్పంచులు భారతి, డిల్లెమ్మ అధ్యక్షతన జరిగాయి. బొమ్మయ్యపల్లె, తిరుమలయ్యపల్లె గ్రామసభలకు జడ్పీ చైర్‌పర్సన్ హాజరయ్యారు. బొమ్మయ్యపల్లెలో జరిగిన సభలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు అవసరమైన ఎన్టీఆర్ గృహాలను, రేషన్‌కార్డులు, పింఛన్ల మంజూరుకు కృషి చేస్తానన్నారు. స్కాలర్‌షిప్‌లను, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. బొమ్మయ్యపల్లె, దేవళంపేటల్లో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆమె ప్రారంభించారు. బొమ్మయ్యపల్లెలో పశువైద్య శిబిరం సందర్శించి, పశువులకు డీ వార్మింగ్ మందు వేశారు. దేవళంపేటలో సుజల స్రవంతి వాటర్ ప్లాంట్‌కు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేశారు. వయోజన విద్యా కేంద్రాన్ని దేవళంపేటలో ప్రారంభించారు. అంతకు ముందుగా దేవళంపేటలో రాములవారి ఆలయాన్ని, బొమ్మయ్యపల్లెలో కృష్ణుని ఆలయాన్ని దర్శించి, పూజలు చేయించారు. బొమ్మయ్యపల్లె గ్రామసభలో విపక్షనేత, ఎంపీపీ పురుషోత్తం పాల్గొన్నారు. తిరుమలయ్యపల్లె పంచాయతీలోని నక్కల ఎస్టీ కాలనీ, తిరుమలయ్యపల్లె ఏఏడబ్ల్యు, మోడల్ కాలనీలకు తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్లు మంజూరు చేశారు. తిరుమలయ్యపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి రెండు లక్షల రూపాయలను మంజూరు చేశారు. రెడ్డేపల్లెకి జడ్పీ నిధులతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. జీడీనెల్లూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి హరికృష్ణ, ఎంపీపీ పురుషోత్తం (విపక్షనేత), డీసీసీబీ డైరెక్టర్ ఎస్.నాగరాజారెడ్డి, పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర కమిటీ చైర్మెన్ బి.ఈశ్వరరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎ.భీమశంకరరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎం.రామయ్య, ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశులు, గ్రామకమిటీ అధ్యక్షుడు పి.లోకేశ్వరరెడ్డి, వి.నాగరాజారెడ్డి, పి.సుబ్రహ్మణ్యంరెడ్డి, అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బీమం రవి, ఎంపీడీవో ఎ.రాజశేఖరరెడ్డి, తహసీల్దార్ భారతి, మండల పశువైద్యాధికారి డాక్టర్ హేమకుమార్, ఏపీఎం నరసింహులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



బొమ్మయ్యపల్లె సభలో రుణ ఉపశమన పత్రాన్ని అందిస్తున్న గీర్వాణి

తెలుగుభాషా బోధనలో మెలకువలు పాటించాలి

వడమాలపేట, జనవరి 6: తెలుగుభాషా బోధనలో మెలకువలు పాటించి సులభ రీతిలో అర్థమయ్యేలా బోధించాలని ఎంఈవో పద్మావతి సూచించారు. శనివారం బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాథమికోన్నత స్థాయి తెలుగు సబ్జెక్టు సీఆర్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అనర్గళంగా మాట్లాడడం, రాయడం చేయగలిగేలా తెలుగుభాషా పండితులు కృషి చేయాలన్నారు. పత్తిపుత్తూరు ఉన్నత పాఠశాలలో కూడా సైన్సు సీఆర్పీ సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రయోగాలు చేయడం ప్రాజెక్టు పనులు చేయడం వంటి అంశాల పట్ల ఆసక్తిని కలిగించాలన్నారు. సమావేశంలో సీఆర్పీ చైర్మన్ లక్ష్మీపతినాయుడు, జయమునీంద్రులు, కార్యదర్శులు నాదముని, సుబ్రహ్మణ్యం, హరిశంకర్, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

పుత్తూరు, జనవరి 6: ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పుత్తూరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్ రావు పిలుపునిచ్చారు. శనివారం పుత్తూరు మున్సిపాలిటీ 18వ వార్డు చిన్నరాజుకుప్పం దళితవాడలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. బాలికలకు 18 సంవత్సరాల పైబడి వయసు ఉండాలని, బాలురకు 21 వయసు పైబడి వివాహాలు చేసుకోవాలన్నారు. మహిళలపై వరకట్న వేధింపులు, అత్యాచారాలు, చట్టాల గురించి తెలిపారు. వినియోగదారులు ఏదైనా వస్తువులు కొనుగోలుపై నష్టం వాటిల్లితే వినియోగదారుల ఫోరం ద్వారా పోరాటం చేయవచ్చునని తెలిపారు.

అప్పలాయగుంటలో వైభవంగా వెంకన్న గ్రామోత్సవం

వడమాలపేట, జనవరి 6: అప్పలాయగుంటలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఊంజలసేవ, గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. వేకువ జామున తిరుప్పావై ప్రవచనాలతో స్వామివారిని మేల్కొలిపి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం పద్మావతి ఆండాళ్ సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామివారిని స్వర్ణాభరణాలు, పూలమాలలతో అలంకరించి మేళతాళాలతో మాడవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఊయలలో ఉభయనాంచారులతో ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారిని అలంకరింపచేసి భక్తుల గోవిందనామస్మరణల నడుమ ఊంజల్‌సేవ నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యకుమారాచార్యులు, ఆలయాధికారులు శ్రీనివాసులరాజు, రాజేష్ పాల్గొన్నారు.



గ్రామోత్సవంలో ఊరేగుతున్న ప్రసన్న వేంకటేశ్వరుడు

జన్మభూమి ద్వారా నిరుపేదలకు న్యాయం

ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు

వడమాలపేట, జనవరి 6: జన్మభూమి గ్రామసభల ద్వారా నిరుపేదలందరికీ న్యాయం చేయాలనే ధ్యేయంతో చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు చెప్పారు. శనివారం అప్పలాయగుంట గ్రామసభలో ఆయన మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు టీడీపీ హయాంలోనే జరిగాయన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మందికి పింఛన్లు మంజూరు చేశారని, ఇలాగే రేషన్ కార్డులు 2.50 లక్షల మందికి జన్మభూమి కార్యక్రమంలో అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా 19 లక్షల ఇళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. నగరి నియోజకవర్గానికి 3400 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అదనంగా మరో వెయ్యి ఇళ్లు సీఎం మంజూరు చేయించారని చెప్పారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ఈశ్వరరెడ్డి, ఎంపీడీవో శ్రీలక్ష్మి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ధనంజయులనాయుడు, డీసీసీబీ ఉపాధ్యక్షుడు కరుణాకరచౌదరి, మండల టీడీపీ అధ్యక్షుడు అబ్బరాజు, నాయకులు భాస్కర్‌నాయుడు, సుబ్రహ్మణ్యంరెడ్డి, సుబ్బరామయ్య, రఘు, గంగాధరం, రాజేష్, కుప్పయ్య, నాగభూషణంరాజు, శేషాద్రియాదవ్, వైద్యాధికారి పద్మజ, వెలుగు ఏపీఎం సుబ్బారెడ్డి, తహసీల్దార్ గుర్రప్ప, పశు వైద్యాధికారి విజయమోహన్ పాల్గొన్నారు.



అప్పలాయగుంటలో చంద్రన్న సంక్రాంతి పావలావడ్డీ రుణాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ

పేదల ముంగిటకే జన్మభూమి

పుత్తూరురూరల్, జనవరి 6: తడుకులో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాల్లోని ప్రజల పరిష్కారానికి అధికార యంత్రాంగం మీ వద్దకే వచ్చిందని, ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని అర్హులకు అందేటట్లుగా చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, చంద్రన్న బీమా ప్రజలకు ధీమా అని తెలిపారు. గ్రామంలోని ప్రజలు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, శ్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు. కరెంటు షాక్‌తో మృతిచెందిన వారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని, ఇంట్లో ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ నాయుడు, వెంకటేశులు, ఎంపీడీవో నిర్మలాదేవి, ఎంపీటీసీ ఆదిలక్ష్మి, సర్పంచ్ సుశీలమ్మ, మండల టీడీపీ అధ్యక్షుడు కరుణ పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాదృక్పథం అలవరుచుకోవాలి

శ్రీరంగరాజపురం, జనవరి 6: క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంఈవో అరుణాచలరెడ్డి అన్నారు. శనివారం ఎస్ఆర్ పురం మండల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు బెంగళూరుకు చెందిన అమరనాథ్‌చౌదరి రూ. 80 వేలు విలువ చేసే ఫ్యాన్లు, కుర్చీలు, మైక్‌సెట్, సౌండ్‌సిస్టమ్ ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా అమరనాథ్‌చౌదరి మాట్లాడుతూ గ్రామంలో తాను ప్రభుత్వ పాఠశాలల్లో కష్టపడి చదువుకుని వ్యాపారం రంగంలో స్థిరపడ్డానని, అప్పట్లో నానా ఇబ్బందులు పడ్డానని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకుని సేవాదృక్పథంతో మెలగాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బొజ్జయ్య, ఉపాధ్యాయులు హిమాచలపతి, శివలింగం, నాగవేణి పాల్గొన్నారు.



మైక్‌సెట్‌ను అందిస్తున్న అమరనాథ్‌చౌదరి

సంక్షిప్త సమాచారం

నేడు 5కే రన్

శ్రీరంగరాజపురం, జనవరి 6: ఎస్ఆర్ పురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం 9 గంటలకు 5 కే రన్ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో ఉమావాణి తెలిపారు. ఈ రన్ లో పిల్లలు, పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

విద్యుత్ కార్మికుల నిరసన



కార్వేటినగరం, జనవరి 6: కార్వేటినగరం ఏడీఈ కార్యాలయం ఎదుట విద్యుత్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. శనివారం విద్యుత్ కార్మికులతో కలసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ కార్మికుల సంఘం నాయకుడు లోకేష్ మాట్లాడుతూ.. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు పరచి, విద్యుత్ సంస్థ ద్వారానే కార్మికులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తరువాత ఏడీఈకి వినతి పత్రం అందించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక



సభలో మాట్లాడుతున్న జనార్దనరాజు

కార్వేటినగరం, జనవరి 6: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలు సరైన వేదికని ఎంపీపీ జనార్దనరాజు చెప్పారు. శనివారం మండలంలోని ఆలత్తూరు, ముక్కరవానిపల్లెల్లో సర్పంచ్‌లు సరిత, చిన్నబ్బరెడ్డి అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ప్రతి పేదవాడ్నీ ధనవంతుడిగా చూడాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమపథకాలు అందిస్తున్నట్లు చెప్పారు.

జల్లికట్టు నిర్వహిస్తే చర్యలు



వెదురుకుప్పం, జనవరి 6: జల్లికట్టు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెదురుకుప్పం ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు. శనివారం పచ్చికాపల్లం పంచాయతీ కోణంగిపల్లెలో జల్లికట్టు, జూదం, కోడిపందేలు నిర్వహించరాదని కరపత్రాలు పంపిణీ చేశారు.